

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

గురువారం 1-5-2025 పేజీలు: 16




# చందనోత్సవంలో దారుణం

## గోడ కూలి ఏడుగురు మృతి



- ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మరణం
- అధికారుల నిర్లక్ష్యం
- ఏర్పాట్లు అధ్వానం

(విశాఖపట్నం, రీజనల్ బ్యూరో చీఫ్)

తిరుపతిలో ఘటన మరువక ముందే విశాఖలోని శ్రీ సింహాద్రినాథుని చందనోత్సవంలో మరో అపశృతి చోటు చేసుకుంది సింహాచల క్షేత్రంలో చందనోత్సవం కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. కొండమీద బస్టాండ్ నుంచి కొండమీద వరకు క్యూ లైన్ ఏర్పాటు చేశారు. రాత్రి 11 గంటల నుంచి భక్తులు నరసింహుని నిజరూపం దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం తెల్లవారుజామున రెండు నుంచి మూడు గంటల మధ్య, ఉరుములు, ఈదురు గాలులు, పిడుగులతో కూడిన భారీ వర్షం కురిసింది దీంతో భక్తులు ఆందోళనకు గురయ్యారు. పక్కనే ఉన్న పెద్ద ప్రహరీ గోడ క్యూ లైన్ లో ఉన్న భక్తుల పడింది. ఈ ఘటనలో ఏడుగురు అక్కడికక్కడే మరణించారు. ఎన్.డి.ఆర్.ఎఫ్ బృందాలు వెంటనే రంగంలోకి దిగి క్షతగాత్రులను క్యూలైన్‌ల నుంచి బయటకు తీసుకువచ్చారు అప్పటి ఏడుగురు చనిపోయినట్టు. ఎన్.డి.ఆర్.ఎఫ్ బృందం గుర్తించింది. క్యూలైన్ సమీపంలో ఏర్పాటు చేసిన వైద్య సహాయ బృందాలు దగ్గరికి గాయపడిన వారిని తీసుకు వెళ్లారు.

ఈ ఘటనలో మరణించిన ఏడుగురిని కేజీహెచ్‌కు తరలించారు. ఈ ఘటన జరిగిందన్న సమాచారాన్ని అందుకున్న హోంమంత్రి అనిత, జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు ఘటన స్థలానికి చేరుకున్నారు. ఇది ఇలా ఉండగా సింహాచలం ఘటనపై ప్రధాని మోదీ, తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, పలువురు ప్రజా ప్రతినిధులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరణించిన వారి కుటుంబాలకు 25 లక్షల రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు.

అలాగే మృతుల కుటుంబాలలో ఒక్కొకరు చొప్పున ఎండోమెంట్ డిపార్ట్‌మెంట్‌లో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగం ఇవ్వనున్నట్లు చంద్రబాబు నాయుడు ప్రకటించారు. జిల్లా మంత్రి బాల వీరాంజనేయ స్వామి ఘటన స్థలానికి చేరుకుని ఉదయం నుంచి సహాయక చర్యల్లో నిమగ్నమై ఉన్నారు. సింహాచలం దుర్ఘటనలో మరణించిన వారిని కెజిహెచ్ కు తరలించారు. బుధవారం సాయంత్రం వరకు పోస్టుమార్టం జరగకపోవడంతో మృతుల బంధువులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## సింహాచలం ఘటనలో దంపతుల దుర్మరణం

(మేజర్ న్యూస్, సిటీ ప్రతినిధి)



ఇదిలా ఉండగా సింహాద్రి నాథుని దర్శించుకునేందుకు మధురవాడ చంద్రంపాలెం నుంచి వచ్చిన భార్యాభర్తలు మృత్యువాత పడ్డారు వీరిని పిల్లా ఉమామహే శ్వరరావు (30),భార్య శైలజ (26)గా అధికారులు గుర్తించారు. అదే విధంగా పాత అడవి వరంకు చెందిన ఎడ్ల వెంకట్రావు(45), పతి దుర్గా స్వామి నాయుడు(33), పైల వెంకట రత్నం(50) గుజ్జారి మహాలక్ష్మి(55), కుంపట్ల మణికంఠ(28) అంబాజీపేట కాగా ఉమామహేశ్వర రావు, శైలజ హైదరాబాదులో సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో పనిచేస్తూ వర్క్ ఫ్రమ్ హెూం చేస్తున్నారు. వీరికి మూడు వేల కిందటే వివాహం జరిగింది. అధికారులు అందించిన వివరాల ప్రకారం, ఉమామహేశ్వరరావు, శైలజ ఇద్దరూ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా (తరువాయి 2వ పేజీలో)

## ఆరోపణలు చేయడం చంద్రబాబుకు అలవాటే

### వైయస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్



**శ్రీకాకుళం ఏప్రిల్ 30 మేజర్ న్యూస్:** శ్రీకాకుళం జిల్లాలో ఇటీవల జరిగిన సీఎం చంద్రబాబు నాయుడు పర్యటన పూర్తిగా తప్పుడు ప్రచారాల మీదే ఆధారపడింది. గత ప్రభుత్వం చేసిన అభివృద్ధిని తేలికపాటి మాటలతో తక్కువ చేయాలని చూసిన చంద్రబాబు, నిజాలను పూర్తిగా మర్చిపోయారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలనలో మత్స్యకారుల సంక్షేమం కోసం ఎన్నో అప్రతిహ పథకాలు తీసుకువచ్చిన (తరువాయి 2వ పేజీలో)

### సింహాచలం దుర్ఘటనపై

## ధర్మాన విచారం

**నరసన్నపేట ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ :** విశాఖపట్నం సింహాచలంలో జరిగిన మానవీయ విషాద ఘటనపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. అమాయక ప్రజలు చనిపోవడం, గాయపడిన ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని ఆయన పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ ఘటనపై ప్రభుత్వం పూర్తిస్థాయి దర్యాప్తు జరిపించాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఇలాంటి వరుస దురదృష్ట ఘటనలు చోటు చేసుకోవడం ప్రభుత్వం వైఫల్యానికి నిదర్శనమని అభివర్ణించారు.

## సింహాచలంలో ఏం జరిగిదంటే..

- నాణ్యత లోపమే ఈ ఘోరానికి కారణం
- బయటపడిన అధికారుల, కాంట్రాక్టర్ల వైఫల్యం
- కాంట్రాక్టర్ లైసెన్స్ రద్దు చేయాలని డిమాండ్
- ఈవోని సస్పెండ్ చేయమంటున్న భక్తులు

(విశాఖపట్నం, రీజనల్ బ్యూరో చీఫ్)

సింహాచలంలో బుధవారం తెల్లవారుజామున జరిగిన ఘటనలో గోడ కట్టిన కాంట్రాక్టర్ వైఫల్యాలు బహిర్గతమయ్యాయి. అదే విధంగా గోడ నాణ్యతను పరిశీలించకుండా వదిలేసిన అధికారులను సస్పెండ్ చేయాలంటూ భక్తులు డిమాండ్ చేస్తున్నారు. అసలు కొండపై ఉన్న దుకాణాలను ఎవరు తొలగించమన్నారు? ఎందుకు తొలగించారు అన్న సమాచారం అధికారులు బహిర్గతం చేయలేకపోతున్నారు. సుమారు 10 రోజుల కిందట ఈ గోడను నిర్మించారు నిర్మాణ సమయంలోనే కాంట్రాక్టర్ పూర్తిగా విఫలం చెందాడన్నది స్పష్టం అవుతుంది. బుధవారం తెల్లవారుజామున రెండు గంటల 30 నిమిషాల నుంచి, మూడు గంటల 15 నిమిషాల వరకు క్లౌడ్ ప్యాచ్ అయింది. క్లౌడ్ ప్యాచ్ అంటే తక్కువ సమయంలో ఎక్కువ వర్షం కురవడం అన్నమాట. భారీ వర్షానికి ఎగువ ప్రాంతం నుంచి మీరు పెద్ద ఎత్తున కొత్తగా నిర్మించిన ఈ గోడ దగ్గరకు చేరుకుంది. గోడ నిర్మాణంలో నాణ్యత లేకపోవడంతో కొద్ది నిమిషాల్లోనే ఈ గోడ పక్కనే ఉన్న క్యూ లైన్ మీద పడింది. దాంతో భక్తులు ఉరుకులు పరుగులు పెట్టారు. ఇదే సమయంలో క్యూలైన్లు భక్తుల మీద పడ్డాయి, అదే సమయంలో క్యూ లైన్ కు ఉన్న గ్రిల్స్ లో భక్తులు చిక్కుకున్నారు వారు తేరుకునే లోపల పెద్దగా నీరు వచ్చి క్యూలైన్లు ముంచేసింది. దీంతో ఏడుగురు భక్తులు అక్కడికక్కడే మరణించారు. నిర్మించినప్పుడు కాంట్రాక్టర్ గోడ దగ్గర బీమ్ వేయకపోవడం వల్ల గోడ దగ్గర ఉన్న పిల్లర్స్ క్యూ లైన్ ల మీద పడటంతో పలువురు భక్తులు క్షతగాత్రులయ్యారు మరణించారు.



### మృతి చెందిన కుటుంబీకులను

# పరామర్శించిన మేయర్ పీలా



**విశాఖపట్నం, ఏప్రిల్ 20, మేజర్ న్యూస్:** సింహాచలం చందనోత్సవం లో క్యూ లైన్ లో ఉన్న వారిపై గోడ కూలి మృతి చెందిన 07 మందిని కేజీహెచ్ మార్చురీలో మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ మేయర్ పీలా శ్రీనివాసరావు సిపిఎం ఫోర్ లీడర్ గంగారాం తో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మృతులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ మృతి చెందడానికి గల కారణాలను పోలీసులను అడిగి తెలుసుకున్నారు. ఈ సంఘటనలో మృతి చెందిన వారి కుటుంబీకులను మేయర్ పరామర్శించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంఘటన జరిగిన వెంటనే స్పందించి మంత్రులను, శాసనసభ్యులను, అధికారులను అప్రమతం చేసి సంఘటనా స్థలానికి పంపించారని తెలిపారు. మృతుల వివరాలు తెలుసుకున్నామని, ముఖ్యమంత్రి స్పందించి చనిపోయిన వారి కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం తో పాటు ఎక్స్ గ్రేషియా ప్రకటించారని తెలిపారు. సంఘటనకు సంబంధించి పూర్తి స్థాయిలో దర్యాప్తు జరిపేందుకు కమిటీని ఏర్పాటు చేశారని తెలిపారు. అలాగే క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందన్నారు. శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా దర్శనాలు యధావిధిగా కొనసాగుతున్నాయని మేయర్ తెలిపారు. కొంతమంది నాయకులు కూటమి ప్రభుత్వాపై విమర్శలు చేస్తున్నారని ఇది విమర్శలకు సమయం కాదని అందరూ కలిసి మృతి చెందిన కుటుంబాలకు అండగా ఉండాలన్నారు.

## మహిళలకు కూటమి ప్రభుత్వం అండ: ఎమ్మెల్యే విజయచంద్ర




**పార్వతీపురం, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్ :** మహిళలకు కూటమి ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని, ప్రభుత్వం స్వయం ఉపాధి ద్వారా కల్పిస్తున్న ఇటువంటి శిక్షణలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. బుధవారం పార్వతీపురంలో ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించబోయే ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మహిళలకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఉచిత కుట్టు శిక్షణను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి పొందగలిగితే ఆర్థిక ఇబ్బందులు పడుతున్న తమ కుటుంబాలను చక్క దిద్దుకోవచ్చని అన్నారు. ఆ దిశగా మీకు ఈ కూటమి ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. ఇటువంటి శిక్షణలో రాణించి ఆర్థికంగా బలోపేతమై ఇంటికి మహిళలే మహారాణులు అన్న పేరును మీరంతా తీసుకురావాలన్నారు. మీరు మీ భర్తల ఆదాయంపై ఆధారపడకుండా మీరు కూడా ఒక ఆదాయాన్ని తీసుకొచ్చి భర్త ఆదాయానికి తోడుగా నిలవాలన్న ఉద్దేశంతో ఇటువంటి శిక్షణను మీరంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిక్షణలో ఎంత ప్రావీణ్యత పొందుతే అంతా ఆదాయం పొందవచ్చని అన్నారు. ఒకే డిజైన్ కుట్టడానికి పరిమితం కాకుండా వివిధ రకాల మోడల్స్ దుస్తులు కుట్టగలిగితే చాలా ఎక్కువ ఆదాయం సంపాదించవచ్చని, తద్వారా తమ కుటుంబాలను ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడొచ్చు అన్నారు. మీరంతా ఈ శిక్షణలో రాణించి పలువురు మహిళలకు ఆదర్శం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపినాయకులు గొట్టాపు వెంకట్ నాయుడు, పట్టణ కార్యదర్శి మజ్జి వెంకటేష్, కౌన్సిల్ సభ్యులు బడే గౌరునాయుడు, టి వెంకటరావు, టిడిపి సీనియర్ నాయకులు గుంట్రెడ్డి రవికుమార్, భాను దేవిచంద్రమౌళి, అక్కెన శివ, డాక్టర్ గరిమెళ్ళ భానుప్రసాద్, కోలా మధుసూదన రావు, రౌతు వేణుగోపాల్ నాయుడు, పాలకొండ రాజశేఖర్, సారిక గణేష్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, శిక్షణా కేంద్రం నిర్వాహకులు పాల్గొన్నారు.

# భక్తులు మృతిపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

### మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల పరిహారం, క్షతగాత్రులకు రూ.3 లక్షల సాయం

### ఉన్నతాధికారులు, మంత్రులతో సీఎం టెలికాన్ఫరెన్స్



**అమరావతి, ఏప్రిల్ 20, మేజర్ న్యూస్:** సింహాచలంలో శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రంలో గోడకూలి ఏడుగురు భక్తులు మృతి చెందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బుధవారం స్వామివారి నిజరూపాన్ని దర్శించుకునేందుకు పెద్దఎత్తున భక్తులు తరలిరాగా, అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి క్యూలైన్‌లో గోడ కూలి భక్తులు చనిపోవడం బాధాకరమన్నారు. ఈ ఘటనలో గాయాలైన వారికి అత్యవసర వైద్యసేవలు అందించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఘటన గురించి తెలిసిన వెంటనే సీఎం చంద్రబాబు జిల్లా అధికారులు, మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, డోలా బాల వీరాంజనేయ స్వామి, అనిత, అనగాని సత్యప్రసాద్, ఎంపీ భరత్, సింహాచల దేవాలయ ధర్మకర్త అశోక్ గజపతి రాజుతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి, ఘటన జరిగిన తీరు, క్షతగాత్రులకు అందుతున్న వైద్య సాయం వివరాలు తెలుసుకున్నారు. గోడ కూలిన ఘటనపై ముగ్గురు సభ్యుల కమిటీతో విచారణకు ఆదేశించారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపిన ముఖ్యమంత్రి చంద్రబాబు, చనిపోయిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.25 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. బాధిత కుటుంబ సభ్యులకు దేవాదాయ శాఖ పరిధిలోని ఆలయాల్లో అవుట్ సోర్సింగ్ విధానంలో ఉద్యోగ అవకాశం కల్పించాలన్నారు. అలాగే, గాయపడిన వారికి రూ.3 లక్షల సాయం ఇవ్వాలని నిర్ణయించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి అన్నారు. మరోవైపు, గోడ కూలిన ప్రదేశంలో శిథిలాలను వెంటనే తొలిగించి భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. వేలాదిగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున భక్తులు భయాందోళనలు చెందకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి: ఎమ్మెల్యే విజయచంద్ర



**పార్వతీపురం, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్ :** ప్రజల సంక్షేమమే ధ్యేయంగా, పార్వతీపురం అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని ఎమ్మెల్యే విజయ్ చంద్ర పేర్కొన్నారు. బుధవారం టిడిపి కార్యాలయం ప్రజా వేదికలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో పట్టణం నుంచి ప్రజానికం, పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ సమస్యల అర్జీలను ఎమ్మెల్యే విజయ్ చంద్ర దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల సమస్యలను విన్న ఎమ్మెల్యే సంబంధిత శాఖల అధికారులతో ఫోన్లో మాట్లాడి....సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకున్నారు.

(మొదటి పేజీ తరువాయి)

## సింహాచలం ఘటనలో దంపతుల దుర్మరణం

హైదరాబాద్‌లోని వేర్వేరు సంస్థల్లో పనిచేస్తున్నారు. వీరికి మూడేళ్ల క్రితం వివాహం జరిగింది. స్వామివారి దర్శనం కోసం తెల్లవారుజామున 2 గంటల సమయంలో రూ. 300 ప్రత్యేక దర్శనం క్యూలైన్‌లో వీరు వేచి ఉన్నారు. అదే సమయంలో ఈ దుర్ఘటన జరిగింది. ఉమామహేశ్వరరావు, శైలజ దంపతులు ఎంతో అన్యోన్యంగా ఉండేవారని, అందరితో కలివిడిగా మెలిగేవారని స్థానికులు, బంధువులు చెబుతున్నారు. ఉన్నత చదువులు చదివి, మంచి ఉద్యోగాలు చేస్తూ స్థిరపడుతున్న సమయంలో ఇలా అర్ధాంతరంగా తనువు చాలించడం వారి కుటుంబ సభ్యులను, బంధుమిత్రులను తీవ్ర విషాదంలో ముంచెత్తింది. వారి స్వగ్రామమైన చంద్రంపాలెంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ దురదృష్టకర సంఘటనపై పలువురు విచారం వ్యక్తం చేస్తున్నారు.

## ఆరోపణలు చేయడం చంద్రబాబుకు అలవాటే

వాస్తవాన్ని ఆయన గానీ, ఆయన పార్టీ నాయకులుగానీ గుర్తించలేదు. భావనపాడు పోర్ట్ విషయంలో కూడా చంద్రబాబు చేస్తున్న ప్రచారం అర్థరహితం. పోర్ట్‌కు భూముల సేకరణ, పునరావాస పనులు, మూల సదుపాయాల అభివృద్ధి అన్నీ వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే జరిగాయి. మత్స్యకారులకు డీజిల్ సబ్సిడీ, మత్స్యకార భరోసా, భీమా ఇతర అభివృద్ధి సహా అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చింది జగన్మోహన్ రెడ్డి సారథ్యంలోని ప్రభుత్వమే.గత ప్రభుత్వ పాలనపై విమర్శలు చేయటానికి ముందు, తమ 14 ఏళ్ల పాలనలో ప్రజల కోసం ఏమి చేసారో చంద్రబాబు నాయుడు సమాధానం చెప్పాలి. హామీలతో బురద జల్లడం కాదు, ప్రజలకు అభివృద్ధి కనపడాలి. నోటికి వచ్చినన్ని హామీలు అడ్డగోలుగా ఇచ్చి ఇప్పుడు మాటలు మార్చడం చంద్రబాబుకి వెన్నతో పెట్టిన విద్య. చంద్రబాబు నాయుడు పర్యటన మొత్తం అసత్య ప్రచారాలకు, రాజకీయ నాటకాలకు, సినిమా సెట్టింగుల వేదికగా మారిన తీరు ప్రజలెప్పుడో అర్థం చేసుకున్నారు. ప్రజలు విశ్వసించేది అభివృద్ధి, సంక్షేమాన్ని చూపిన నాయకత్వాన్ని, కానీ బుకాయిలను కాదు! పదవుల్లోకి వెళ్లిన దగ్గరినుంచి మంత్రులుగా ఉన్న కింజరాపు రామ్మోహన్ నాయుడు, అచ్చం నాయుడు జిల్లాకు చిరస్థాయిగా మిగిలిపోయే ఒక్క అభివృద్ధి పథకం తీసుకువచ్చారా? వలసలు నిలిపేలా ఏమైనా చేశార? వారి ప్రభుత్వం కాలంలోనే మూలపేట పోర్ట్ పనులు ప్రారంభించడంలో విఫలమైన వారే ఇప్పుడు భావనపాడు పోర్టు పేరుతో గొప్పలు చెప్పడం విపరీతమైన వైఖరిని సూచిస్తోంది. మేము ఎంతో బాధ్యతగా భోగాపురం ఎయిర్పోర్ట్ను పట్టాల పైకి ఎక్కించి స్పీడ్ పెంచితే.. ఆ స్పీడుని మీరు మీ ఖాతాలో వేసుకోవడానికి చూస్తే ఎలా? కిడ్నీ బాధితులు విస్తారంగా ఉన్న జిల్లాలో పరిశోధన కేంద్రం పెట్టాలనే ఆలోచన మీ ప్రభుత్వానికి రాలేదా? వంశధార ప్రాజెక్టుల గురించి ఒక్క మాటా మాట్లాడే ధైర్యం లేదా? ప్రజలకు ప్రయోజనం కలిగించే అభివృద్ధి విషయాల్లో నోరు మూసుకుని, రాజకీయ విమర్శలకే పరిమితమవ్వడం తగదని ధర్మాన కృష్ణదాస్ అన్నారు.

## కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల సమస్యలు పరిష్కరించాలి



**పార్వతీపురం, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్ :** వైద్య ఆరోగ్యశాఖ ఎన్ హెచ్ ఎం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ద్వారా ప్రజారోగ్య వ్యవస్థలో నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్న మా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల సమస్యలను మీరే పరిష్కరించాలని ఏపీఎంసీఏ నాయకులు పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్రను కోరారు. బుధవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే బోనెల విజయచంద్రను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు మాట్లాడుతూ 2019 నుంచి గ్రామీణ ప్రాంతాల్లో గల ఆరోగ్య ఉప కేంద్రాల్లో బిఎస్సి నర్సింగ్ పట్టభద్రులను కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లుగా నియమించారని, అప్పటినుంచి ఆరోగ్య వ్యవస్థను బలపరుస్తూ ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలను అందిస్తున్నామన్నారు. నేటికి ఆరేళ్లు పూర్తి చేసుకున్నప్పటికీ ఇంతవరకు మాకు ఉద్యోగ భద్రత, ఆర్థిక భద్రత కల్పించలేదన్నారు. గత ఏడు నెలలుగా మాకు జీతభత్యాలు, క్లినిక్ అద్దెలు చెల్లించకపోవడంతో ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మా ఉద్యోగులను ప్రభుత్వం ఆదుకునే విధంగా మీరు కృషి చేయాలని ఎమ్మెల్యేను కోరారు. దీనికి ఎమ్మెల్యే విజయచంద్ర సానుకూలంగా స్పందిస్తూ మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తారని హామీ ఇవ్వడంతో వాళ్లంతా ఆనందం వ్యక్తం చేశారు.




# అదానీ హైడ్రోపవర్ ప్లాంట్ నిర్మాణం మాకొద్దు..!

## - ప్రభుత్వ నోటిఫికేషన్ వెంటనే రద్దు చేయాలి- దేవరాపల్లిలో గిరిజనులు ఆందోళన

దేవరాపల్లి, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్ : చింతలపూడి – మారిక గ్రామాల మధ్యలో అదానీ హైడ్రో పవర్ ప్లాంట్ నిర్మాణం కోసం ఇచ్చిన నోటిఫికేషన్ ను వెంటనే రద్దు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి. వెంకన్న డిమాండ్ చేశారు. మండలంలోని చింతల పూడి పంచాయతీలో బుధవారం పర్యటించిన ఆయన సమ్మెదలో గిరిజనులతో కలిసి ఆందోళన చేశారు. ఈ సందర్భంగా గిరిజనులను ఉద్దేశించి వెంకన్న మాట్లాడారు. పవన్ కల్యాణ్ అడవి బాటపట్టడం అంటే అడవులను తాకట్టు పెట్టడం కాదన్నారు. గిరిజనులు బ్రతుకులు నాశనం చేయడానికి అడవి బాట పట్టి నట్టు గిరిజనులకు అర్థమౌతుందని తెలిపారు. చింతలపూడి పంచాయతీలో శారదా నదిపై ప్రాజెక్టులు నిర్మించి దాని ద్వారా పంపింగ్ చేసి వేపాడ మండలం కరక వలస పంచాయతీ శివారు మారికలో 30 సర్వే నెంబర్ లో 213 ఎకరాలు భూమి తీసుకోని హైడ్రోపవర్ పవర్ ప్లాంట్లు నిర్మాణం చేయాలని నిర్ణయాన్ని గిరిజనులు పూర్తిగా వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. గిరిజనులు అభిప్రాయానికి వ్యతిరేకంగా ప్రభుత్వ ఎటువంటి పనులు చేపట్టాలని చూసిన తీవ్రమైన ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. ఈ ప్రాంతం లోని హైడ్రోపవర్ ప్లాంట్లు పెట్టొద్దని గత కోంత కాలంగా గిరి



జనులు ఆందోళన చేస్తుంటే మరో పక్కన అనుమతులు ఇవ్వడానికి రహస్యం సర్వేలు చేసి, ఇప్పుడు అడ్డగోలుగా అనుమతి ఎలా ఇస్తున్నారని ప్రశ్నించారు..? అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులకు హక్కు పత్రాలు ఇవ్వడం చేత గాని ప్రభుత్వం దట్టమైన అటవీ ప్రాంతాన్ని అదానికి ఎలా కట్టబెడుతున్నారని ప్రశ్నించారు. అదాని కన్ను రైవాడ ప్రాజెక్టుపై పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. అత్యంత కీలకమైన జీవ నదులలో శారదా నది ఒక్కటని తెలిపారు. శారదా నది కీలకమైన జీవనదిగా ఉండటంతోఅదాని కంపెనీ హైడ్రోపవర్ ప్లాంట్లులకు ఎంచుకున్నారని తెలిపారు. దీనికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చకచకా అను మతులు ఇచ్చేస్తున్నాయని తెలిపారు. దీంతో అదాని చేతు ల్లోకి రైవాడ ప్రాజెక్టు పూర్తిగా వెళ్ళి పోతుందని తెలిపారు. దీని వలన ఆయకట్టు రైతులు బుగ్గి పాలు అయ్యి, భూములు బీడు బారి పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాజెక్టు చుట్టు ఉన్న గిరిజనుల బ్రతుకులకు పూర్తిగా నష్టం కలుగుతుందని తెలిపారు. రైవాడ ఆయకట్టు భూములు ఎడారిగా మార బోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే అదాని కంపెనీకి చెందిన ఏజెంట్లు ఈ ప్రాంతాన్ని చుట్టు ముట్టారని తెలిపారు. ఈ ప్రాంతంలోని నివాసం ఉంటూ పవర్ ప్లాంట్ పనులు ప్రారంభించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇప్పటికే గిరిజనులు, ఎక్కడికక్కడ అడ్డుకోని పంపించేస్తున్నారని తెలిపారు. రైవాడ ఆయకట్టు క్రింద ఉన్న గ్రామాల సర్పంచ్ లు, ఎంపిటిసిలు, నీటి సంఘాల ఛైర్మన్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు రాజకీయాలకు అతీతంగా రైతులను చైతన్యం చేసి, ఈ విషయమే జోక్యం చేసుకొని గిరిజనులను, రైతులను పోరాటానికి సిద్ధం చేయాలని కోరారు. గిరిజనులు పట్టువదల కుండా పోరాడు తున్నారని తెలిపారు. దీనికి రైవాడ రైతులు తోడు అయ్యి అడ్డుకోవాలని తెలిపారు. మారిక ఈ ప్రాంతంలో హైడ్రో పవర్ ప్లాంట్ నిర్మాణం జరిగితే, దేవరాపల్లి మండలం లోని చింతల పూడి, కోండగంగుబూడి, కరక వలస, తామారబ్బ, కల్యాణి గుమ్మి, వీలుపర్తి పంచాయతీలో సగం గ్రామాలకు, రైవాడ ప్రాజెక్టుకు గల ఆయకట్టు భూముల రైతులకు తీవ్ర నష్టం జరుగు తుందన్నారు. దీంతో పాటు గిరిజనులు జీవన పరిస్థితి పూర్తి దెబ్బతినడంతో పాటు వన్య ప్రాణులకు, అటవీ ప్రాంతానికి నష్టం కలుగు తుందని తెలిపారు. ఇంత మందికి నష్టం జరుగు తుందని తెలిసి కూడా పాలక వర్గాలు, అదాని కంపెనీకి ప్రాజెక్టులను, అడవులను తాకట్టు పెట్టి పబ్బం గడుపు కోవాలని చూస్తున్నాయని తెలిపారు.అదాని హైడ్రోపవర్ ప్లాంట్ ప్రమాదం తీవ్రంగా ఉం టుందని ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రభుత్వ అధికారులు అనుమతులు ఇవ్వరాదని కోరారు. ప్రభుత్వ అధికారులు ఆనుమతులు ఇవ్వడం వలన ఈ ప్రాంతం లోని గిరిజనులకు, అదాని మనుసులకు ఘర్షణలు జరిగే ప్రమాదం ఉందన్నారు. ఈ ప్రాంతంలోని హైడ్రోపవర్ ప్లాంట్ పనులు జరగాలంటే గిరిజనులు అనుమతి అవసరమన్నారు. ఇప్పటికే మారిక గ్రామానికి చేందిన గిరిజనులు తీవ్రమైన ఆగ్రహం తో వేపాడ తహాశీల్దార్ కార్యాలయం ఎదుట రెండు రోజులు వంటావార్పు కార్యక్రమం చేపట్టి నిరసన తెలిపారని అన్నారు. ఈ ప్రాంతంలో హైడ్రోపవర్ పీసాచట్టం అటవీ హక్కు లు వీటిని దిక్కరించి ప్రభుత్వం, పారెస్టు అధికారులు ఏ విధంగా అనుమతులు ఇస్తారని ప్రశ్నించారు. గిరిజనులు చిన్న పాటి పోడు వ్యవసాయం చేస్తె కేసులు పెట్టె ప్రభుత్వం అడవులు నాశనం చేసే అదాని కంపెనీకి అడవులు తాకట్టు పెడతారా..

## స్మశాన వాటికలో అభివృద్ధి పనులకు భూమిపూజ



దేవరాపల్లి, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్ : మండలంలోని ఏ. కొత్తపల్లి స్మశాన వాటికలో 15వ ఆర్థిక సంఘం నిధులతో శవ దహన వాటిక, ప్రహరీ గోడ నిర్మాణానికి ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి, జడ్పీటీసి కర్రి సత్యం బుధవారం భూమి పూజ చేశారు. గ్రామ సర్పంచ్ చింతల సత్య వెంకటరమణ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్, ఉప సర్పంచ్ పండూరి సరువు నాయుడు, పంచాయతీ వార్డు సభ్యులు , గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు. పనులు శరవేగంగా పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని సర్పంచ్ చింతల సత్య వెంకటరమణ తెలిపారు.

## టిడిపి గ్రామ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు ఎన్నిక



మునగపాక మే 1 మేజర్ న్యూస్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు ఎన్నికలు సజావుగా సాగుతున్నాయి, మునగపాక గ్రామ శాఖ అధ్యక్షునిగా దాడి శివ, కార్యదర్శిగా కాండ్రేగుల భాగ్యరాజు, మూలపేటలో పెంటకోట మహేశ్వరరావు, కొలుసు వెంకట అప్పారావు, తోటాడ పొ లమరశెట్టి మురళీకృష్ణ,అళ్ళ సాంబశివరావు, టి సరస పల్లి బీసెట్టి గణేశ్వరరావు, పంటి బోయిన రమణ, ఉమ్మలాడలో మొల్లేటి నారాయణరావు, ఆదారి నూక నాయుడు లను గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యదర్శులుగా, మిగతా కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో కూటమి అభ్యర్థులు గెలిపే లక్ష్యంగా పనిచేయాలని కమిటీ సభ్యులు ప్రమాణం చేయించారు, నూతన కమిటీలను బీమరశెట్టి శ్రీనివాసరావు, ఆదారి మంజు, దొడ్డి శ్రీనివాసరావు, పెంటకోట విజయ్, మల్ల వరహా నర్సింగరావు, సూరిశెట్టి శివాజీ, మొల్లేటి గణేష్, పల్లి అప్పలరాజు,ఆదారి ఆనందసన్యాసినాయుడు, గోసాల గోవింద, పోలమర శెట్టి మురళి నూకాలయ్య తదితరులు అభినందించారు

## సింహాచలం దుర్ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన స్పీకర్.

### బాధితుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది. స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు.



నర్సీపట్నం ఏప్రిల్ 30 మేజర్ న్యూస్: విశాఖపట్నం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం సింహాచలంలోని 300రూపాయలు క్యూ లైన్ లో జరిగిన దుర్ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన స్పీకర్ చింత కాయల అయ్యన్నపాత్రుడు మంగళవారం కురిసిన భారీ వర్షానికి గోడకూలి 8 మంది భక్తులు ప్రాణాలు కోల్పోవడం మరి కొంతమందికి గాయాలు అవ్వడం అత్యంత దురదృష్టకరం. బాధాకరమైన విషయమనిమృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను అని స్పీకర్ వెల్లడించారు..గాయపడిన వారికీ తక్షణమే మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.బాధితుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది అని. స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు.

## మున్సిపల్ సాధారణ సమావేశంలో నిధులు మంజూరులో వైసీపీ టీడీపీ సభ్యుల మధ్య .వాగ్వివాదం.

**నర్సీపట్నం టౌన్, ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ :**

నర్సీపట్నం పురపాలక సంఘం కార్యాలయంలో చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి అధ్యక్షతన సాధారణ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు . ఈ సమావేశంలో, కాశ్మీర్ రాష్ట్రంలోని పహల్గాంలో ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన 26 మంది పర్యాటకులకు, అలాగే సింహాచలంలో క్యూ లైన్‌లో మరణించిన 8 మంది భక్తులకు సభ్యులు సంతాపం తెలియజేశారు. వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ రెండు నిమిషాల మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. పట్టణంలో లోల్టేజీ, ఫర్ద్ వైరు, వార్డుల్లో అవసరమైన విద్యుత్ స్తంభాలు తదితర సమస్యలను సభ దృష్టికి సభ్యులు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా డిఈఈ కె.వి త్రినాధరావు మాట్లాడుతూ, సోలార్ వినియోగం పై వార్డుల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. సభ్యుల ప్రశ్నలకు సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపిస్తామని పేర్కొన్నారు. 26వ వార్డు కౌన్సిలర్ చింతకాయల పద్మావతి తమ వార్డులోని లో వోల్టేజ్ సమస్యలు, వీధిదీపాల అసౌకర్యంపై పరిష్కారం కోసం డిఈఈ కి విజ్ఞప్తి చేశారు. 28వ వార్డు కౌన్సిలర్ దబ్బీరు శ్రీకాంత్, 9వ వార్డ్ జనసేన కౌన్సిలర్ సౌజన్య, 11వ వార్డ్ కౌన్సిలర్ బేతిరెడ్డి రత్నం, 20వ వార్డ్ కౌన్సిలర్ రామరాజు తమ తమ వార్డుల్లోని విద్యుత్ సమస్యలను. సమావేశంలో ప్రస్తావించారు . కౌన్సిల్ సభ్యులు తెలిపిన సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని డిఈఈ త్రినాధరావు తెలిపారు. నర్సీపట్నంలో ట్రాఫిక్ సమస్య అస్తవ్యస్తంగా ఉందని. రేష్ డ్రైవింగ్, బహిరంగ మద్యపానం, నెంబర్ లేని వాహనాలు. ట్రాఫిక్ సమస్యలు విపరీతంగా ఉన్నాయని.. వ్యాపారస్తులు ఇష్టం వచ్చినట్లు సరుకుల అన్ లోడింగ్ చేస్తున్నారని టైమింగ్స్ లేకుండా ప్రధాన రహదారిపై అన్ లోడింగ్ వలన భారీ ట్రాఫిక్ జామ్ జరుగుతుందని, కృష్ణ బజార్ వద్ద పలావ్ పాయింట్ల వలన ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడుతుందని, నారాయణ స్కూలు వద్ద ట్రాఫిక్కు సమస్య ఎక్కువగా ఉందని, భారీ వాహనాలు సమయపాలన పాటించకుండా ప్రధాన రహదారిపై తిరుగుతూ ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తున్నాయని, పలువురు కౌన్సిలర్లు అడిగిన ప్రశ్నలకు పట్టణ ఎస్సై ఉమామహేశ్వరరావు సమాధానమిస్తూ, అన్ని



ఏరియాలలో ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. 8వ వార్డ్ కౌన్సిలర్ వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ మాట్లాడుతూ, పట్టణంలో కుక్కల బెడద, కోతులు బెడద చాలా ఎక్కువగా ఉందని వాటిని అరికట్టాలని మున్సిపల్ అధికారులను కోరారు. బుధవారం జరిగిన నర్సీపట్నం మున్సిపల్ కౌన్సిల్‌సమావేశంలో నిధులు మంజూరుకు సంబంధించి కొద్దిసేపు వాగ్వివాదం చోటుచేసుకుంది. మున్సిపాలిటీలో 9 నెలల కాలంలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడురూ.21కోట్ల నిధులు మంజూరు చేయించారన్న విషయంపై మున్సిపల్ వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ మాట్లాడుతూ, వీఎంఆర్డీఏ నుంచి కేవలం రూ.4.5 కోట్లు మాత్రమే తీసుకువచ్చారని, మిగతావి 15వ ఆర్థిక సంఘానికి సంబంధించిన నిధులన్నారు. ఈ నిధులు ప్రత్యేకంగా స్పీకర్ తీసుకొచ్చినవి కావని అలా తీసుకొస్తే వివరాలు చూపించాలని అధికారులను కోరారు. మున్సిపల్ అధికారులు సరైన జవాబు చెప్పలేక ఇబ్బంది పడ్డారు. దీనికి స్పందించిన కౌన్సిలర్ పద్మావతి సమాధానం ఇచ్చారు. నర్సీపట్నం మున్సిపాలిటీకి రూపాయలు 20 కోట్లు కాదు 9 నెలల కాలంలో రూ.21 కోట్లు అభివృద్ధి నిధులుగా తీసుకురావడంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు చొరవ చూపారన్నారు.. గత ప్రభుత్వం చేతకాని పని తీరు వల్ల 15వ ఆర్థిక సంఘం వెనక్కి వెళ్ళిన నిధులను స్పీకర్ తిరిగి తెచ్చారని తెలిపారు. పట్టణంలో జరుగుతున్న అభివృద్ధిని చూడలేక అనవసరంగా మాట్లాడుతున్నారని పద్మావతి అన్నారు.

## గ్రంధాలయ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆటల పోటీలు



**గరుగుబిల్లి, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని శాఖా గ్రంధాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరంలో భాగముగా విద్యార్థులకు ఆటల పోటీలు తోపాటు క్విజ్ పోటీలు, నిర్వహించారు. ఈ మేరకు వేసవి శిక్షణ శిబిరం కార్యక్రమమును రాష్ట్ర పౌర గ్రంథాలయ శాఖ సంచా లకులు ఎ కృష్ణమోహన్ ఉత్తర్వులు మేరకు, ఉమ్మడి విజయనగరం జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి బోనెల లక్ష్మీ ఆదేశాలు మేరకు మండల కేంద్రంలోని శాఖా గ్రంధాలయంలో నిర్వ హించడం జరుగుతోందని శాఖా గ్రంధాలయం నిర్వాహకులు నల్ల మధుసూదనరావు తెలిపారు.వేసవి శిక్షణ శిబిరంకు మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులతో పాటు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొంటున్నారని పేర్కొ న్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువు తున్న విద్యార్థులకు నుంచి జూన్ ఆరవ తేదీ వరకు వేసవి శిక్షణ శిబిరమును గ్రంథాలయంలో నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు.వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థులకు కథలు వినుట, పుస్తక పఠనం, పుస్తక సమీక్ష ,ఆటల పోటీలు తదితర కార్యక్రమాలను ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుం దని తెలిపారు.ఈమేరకు వేసవి శిక్షణ శిబిరమును విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని శాఖా గ్రంథాలయం నిర్వాహకులు మధు సూదనరావు కోరారు.ఈకార్యక్రమంలో కందుల అనంతరావుతో పాటు, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో
# డిగ్రీ విద్యార్థిని మృతి



**మక్కువ, ఏప్రిల్ 30,(మేజర్ న్యూస్) :** రోడ్డు ప్రమాదంలో డిగ్రీ విద్యార్థిని మృతి చెందిన ఘటన పార్వతీపురం మన్యం జిల్లా, మక్కువ మండలం , తూర్పు మామిడిలో జరిగింది. మక్కువ పోలీసుల అందించిన సమాచారం మేరకు.. తూరుమామిడి గ్రామానికి చెందిన కురసాన నూకమ్మ అలియా ఉమ (20) బొబ్బిలిలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నారు. తమ స్నేహితురాలు మెచ్యూర్ ఫంక్షన్ కు హాజరై , అనంతరం తిరిగి తను చదువుతున్న బొబ్బిలి కళాశాలకు వెళ్లేందుకు బుధవారం మధ్యాహ్నం తమ స్నేహితుడు పత్తికాయల శివ తో కలిసి స్కూటీపై తమ స్వగ్రామమైన తూరుమామిడి నుండి మక్కువ వైపు స్కూటీపై వెళ్తుండగా... మక్కువ నుండి శాంతేశ్వరం మీదుగా తూరుమామిడి వైపు అతివేగంతో వెళుతున్న ట్రాక్టర్ తప్పించబోయి రోడ్డుపై పడ్డారు. ఈ ప్రమాదంలో స్కూటీ వెనుక కూర్చున్న డిగ్రీ విద్యార్థిని కురకాని నూకమ్మ పై నుండి ట్రాక్టర్ చక్రం ఎక్కడంతో విద్యార్థిని అక్కడికక్కడే మృతి చెందినట్లు మక్కువ ఎఎస్ఐ సాలూరు శ్రీనివాసరావు తెలిపారు. ఈ ప్రమాదానికి సంబంధించి మృతులారి తండ్రి కురకాన జనార్ధన రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. ప్రమాదానికి కారణమైన వెంకటభైరపురం గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ గంజి సింహాచలం ను అదుపులోకి తీసుకున్నట్టు తెలిపారు. శవపంచినామా జరిపించి , మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సాలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని ఆయన తెలిపారు.

## చిన్నారిని అభినందించిన ఎమ్మెల్యే జయకృష్ణ



**పాలకొండ, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా కూచిపూడి నాట్య ప్రదర్శనలిస్తూ, ఎన్నో అవార్డులను సొంతం చేసుకున్న పాలకొండకు చెందిన చిన్నారి కొండదాడి ఐతిహ్యాను స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అభినందించారు. 2023వ సంవత్సరంలో హైదరాబాదులో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన నాట్య ప్రదర్శనలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన ఐతిహ్యాను గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ వారు సత్క రించారు. ప్రపంచ నృత్య దినోత్సవం సందర్భంగా మంగళ వారం ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ చిన్నారి ఐతిహ్యకు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ వారు ఇచ్చిన సర్టిఫికెట్ మరియు మెడల్ ను అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దేశవ్యా ప్తంగా మరిన్ని నాట్య ప్రదర్శనలు ఇచ్చి మంచి పేరు తీసుకురావాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్ర మంలో తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గర్భాన సత్తిబాబు, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు పిసిని చంద్రమోహన్, రాజాం ఏఎంసీ చైర్మన్ పొగిరి సురేష్ పాల్గొన్నారు.

## ఏకలవ్య పాఠశాలలో మిగులు సీట్లకు దరఖాస్తులు ఆహ్వానం

**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 30 మేజర్ న్యూస్:** 2025-26 విద్యా సంవత్సరానికి గాను 7, 9వ తరగతులలో మిగిలిన సీట్లకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపల్ వీర్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. తమ పాఠశాలలో 7వ తరగతి 3 బాలురు,9వ తరగతిలో 2 బాలురు చెప్పనా సీట్లో ఖాళీగా ఉన్నా యన్నారు.7వ తరగతికి: 11 నుండి 14 సంవత్సరాల లోపు,9వ తరగతికి: 13 నుండి 16 సంవత్స రాల లోపు వయస్సు ఉండాల న్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా ఎస్టీ కులానికి చెందినవారై ఉండాలని, తల్లిదండ్రుల కుటుంబ వార్షిక ఆదాయం రూ.1,00,000 లోపు ఉండాలన్నారు.గుర్తింపు పొందిన పాఠశాలలో సంబంధిత తరగతికి ముందు తరగతిని పూర్తి చేసి ఉండాలన్నారు. ఎంపిక విధానం: అర్హత కలిగిన అభ్యర్థులకు పరీక్ష నిర్వహించి మెరిట్ ఆధారంగా ఎంపిక చేయబడతారనీ, ఆసక్తిగల అభ్యర్థులు 10/05/2025 తేదీ లోపు సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో పాఠశాల కార్యాలయంలో నేరుగా దరఖాస్తు చేయాలన్నారు.యుగలరన్నారు. అయితే పరీక్ష మే నెల 11న నిర్వహిస్తామని అన్నారు.




# మాదక ద్రవ్యాల సమాచారం 1972 కు అందించండి
## జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి



**పార్వతీపురం ఏప్రిల్ 30, మేజర్ న్యూస్ :** జిల్లాలో మాదక ద్రవ్యాల సమాచారం ఉంటే 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు అందించాలని జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోబిక అన్నారు. జిల్లా స్థాయి మాదకద్రవ్యాల నియంత్రణ కమిటీ సమావేశం కలెక్టర్ కార్యాలయంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాల సమాచారం ఎవరి దగ్గర ఏ రూపంలో ఉన్న అందించా లని, మాదకద్రవ్యాల నియంత్రణకు సహకరించాలని ఆమె కోరారు. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఆమె పిలుపు నిచ్చారు. పోలీస్ సూపరింటెండెంట్ ఎస్ వి మాధవ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో గంజాయి భారీన పడకుండా పునరావాస కేంద్రం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో పోలీస్ స్టేషన్ లకు మాదక ద్రవ్యాల తనిఖీ కిట్లను అందజేశామని, శిక్షణ కార్యక్రమం కూడా ఏర్పాటు చేశామని తెలిపారు జిల్లాలో 394 ఈగల్ క్లబ్బులను పాఠశాలలో ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. డ్రోన్ల ద్వారా పర్యవేక్షణ పక్కాగా చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. వాహనాల తనిఖీ సమయంలో రవాణాశాఖ అధికారులు అన్ని కోణాల్లోనూ తనిఖీలు నిర్వహించాలని సూచించారు. సహాయ ఎక్సైజ్ సూపరింటెండెంట్ జీవన్ కిషోర్ మాట్లాడుతూ నవోదయ 2.0 క్రింద అవగాహన కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామన్నారు. అంతర్రాష్ట్ర తనిఖీల్లో భాగంగా రాయగడ, కోరాపుట్ జిల్లా అధికారులతో సమన్వయం చేసుకుంటూ సంయుక్తంగా దాడులు నిర్వహిస్తున్నామని చెప్పారు. జిల్లాలో 137 గ్రామాలను సారా ప్రభావిత గ్రామాలుగా గుర్తించామని అన్నారు.ఈ సమావేశంలో డి ఎస్పీ ఎం రాంబాబు, జిల్లా విద్యా శాఖ అధికారి ఎం ఇ రమా జ్యోతి, జిల్లా బిసి సంక్షేమ సాధికారిత అధికారి ఇ అప్పన్న, జిల్లా డ్రగ్స్ కంట్రోల్ అధికారి ఆషా, దివ్యాంగుల శాఖ సహాయ సంచాలకులు కవిత, రవాణా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కిశోర బాలికల సమగ్రాభివృద్ధికి పటిష్ట చర్యలు

**సీతానగరం ఏప్రిల్ 30 మేజర్ న్యూస్:** మహిళా శిశు సంక్షేమ శాఖ బలిజిపేట ప్రాజెక్టు పరిధిలో సీతనగరం మండలంలో పెదభోగిల డంపింగ్ యార్డ్ హాల్ నందు మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు మండల స్థాయిలో కిషోర వికాసం వర్క్ షాప్ ను నిర్వహించడం జరిగింది. మండల స్థాయి అంగన్వాడి సిబ్బంది శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిడిపిఓ ఎస్. సులేఖ పాల్గొనడం జరిగింది. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ మే 2వ తేదీ నుంచి జూన్ 10వ తేదీ వరకు కిశోర బాలికలకు వేసవి సెలవుల్లో అవగాహన కార్యక్రమాలపై వివరిస్తూ బాల్యవివాహాలు రుతుక్రమ, పరిశుభ్రత, బాలల హక్కులు, పోషణ, ఆరోగ్యం, లింగ సమానత్వం, విద్య ఆవశ్యకత, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు, తదితర అంశాలపై వివరించారు. మండలంలోని గ్రామ సచివాలయాల స్థాయిలో క్యాలెండర్ లో సూచించిన తేదీలలో అవగాహన సదస్సులు నిర్వహించి తీసుకురావాలని క్యాలెండర్ లో ఉన్న వివరాలను తెలియజేస్తూ మే 2న కార్యక్రమంలో పాల్గొవాలని .సెషన్- 1లో బాలికల సమిష్టి పరిచయం, ఒకరినొకరు తెలుసుకోవడం.. మే 6న సెషన్ 2లో రుతుక్రమ పరిశు భ్రత, నిర్వహణ మరియు లైంగిక విద్య.. మే 13న సెషన్ 4లో బాలల హక్కులు, మరియు బాలల రక్షణ పి ఓ సి ఎస్ ఓ... మే 16న సెషన్ 5లో కౌమార దశలో ఇనుము లోపం, రక్తహీనత.... మే 23న సెషన్ 7లో



విద్య కెరీర్ మార్గదర్శకత్వం, మరియు నైపుణ్యాల ప్రాముఖ్యత... మే 27 న సెషన్ 8లో సైబర్ భద్రత మరియు ఆన్ లైన్ భద్రత సమస్యలు... జూన్ 3న సెషన్ 10లో కౌమార బాలికల నాయకత్వం, మరియు సాధికారత... జూన్ 6 న సెషన్ 11లో శారీరక వ్యాయామం, క్రీడలు మరియు ఆటల ప్రాముఖ్యత.... పై కిషోర వికాసం వేసవి సెలవుల క్యాలెండర్ లో సూచించిన పలు తేదీలలో సెషన్ అంశాలను క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పి. శ్రీధర్, లీగల్ ప్రోబషన్ ఆఫీసర్, ఓ ఆర్ డబ్ల్యు హరికృష్ణ, శిశుగృహ సోషల్ వర్కర్ ఏ. రమ్య,, చిల్డ్రన్ హెూమ్ ఇంచార్జి - జి. అన్నపూరన్,అంగన్ వాడి సూపర్వైజర్ బి.పద్మావతి, మహిళా సంరక్షణ అధికారులు, వైద్య సిబ్బందులు అంగన్వాడీ కార్యకర్తలు హాజరయ్యారు.




## రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఆమదాలవలస రూరల్, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్

ఆమదాలవలస మండలం తోటాడ, దూసి, అక్కివరం, వంజంగి గ్రామాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పైడి యోగేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ గ్రామాల్లో చెట్ల కొమ్మలు తొలగించట, విద్యుత్ లైన్ల నిర్వహణ కొరకు శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలియజేశారు. ఈ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని తెలిపారు.

## భక్తులకు శ్రీలక్ష్మీనరసింహస్వామి నిజరూప దర్శనం



ఆమదాలవలస రూరల్, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్

ఆమదాలవలస మండలం సైలాడ పంచాయతీ దివంజిపేట గ్రామంలో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బుధవారం అక్షయ తృతీయ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి చందనం తొలగించి నిజస్వరూప దర్శనం భక్తులకు కల్పించారు. స్వామివారికి క్షీరాభిషేకం, పంచామృతాభిషేకం,నారి కళాభిషేకం, సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేక పూజలు చేసినట్లు ఆలయ అర్చకులు తెలిపారు. స్వామివారి నిజ రూప దర్శనాన్ని దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చారు. ఈ ఆలయాన్ని పూర్వీకులు కాలంలో స్వామివారి ఆలయం ముందు ఒక నుయ్యి ఏర్పాటు చేయడంతో అందులో స్వామివారి పాదాలు కనిపిస్తాయి. స్వామివారికి చందనం తయారుచేసి అలంకరించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చారని ఆలయ అర్చకులు మురపాక ప్రకాష్ శర్మ, రాహుల్ శర్మ, నవీన్ శర్మలు తెలిపారు. ఆలయ ధర్మకర్తలు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు.

### పహల్గామ్ విహారయాత్రికులపై

## దాడి హేయమైన చర్య..




నరసన్నపేట ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ : కాశ్మీర్లోని పహల్గామ్ ప్రాంతంలో విహారయాత్రకులపై పాకిస్తాన్ తీవ్రవాదులు హేయమైన చర్యలో భాగంగా 28 మందిని హతమార్చిన సంఘటనపై తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ, విహారయాత్రికుల ఆత్మకు శాంతి కలగాలని నరసన్నపేట పట్టణంలో వర్తక వాణిజ్య సంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. పాకిస్తాన్ ఉగ్రవాద చర్యలపై భారత ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, మత చాందస వివాదాలకు ప్రేరణ కల్పించే శక్తులను తుదముట్టించాలని, భారతదేశ సమగ్ర సమైక్యతకు భంగం కల్పించే విధ్వంసకర చర్యలను భారత తిప్పి కొట్టాలని ఈ సందర్భంగా వర్తక వాణిజ్య సంఘ ప్రతినిధులు టిడిపి రాష్ట్ర వాణిజ్య కమిటీ సెక్రటరీ జామి వెంకట్రావు , ఎంపీటీసీ సభ్యులు వైశ్యరాజు కేశవరాజు అన్నారు. ఈ ర్యాలీలో ఉన్న పెద్దబాబు, శ్రీను పూర్ణా నాగరాజు వర్తక వాణిజ్య సంఘ ప్రతినిధులు, వ్యాపారులు ప్రజలు పాల్గొన్నారు

## సరుబుజ్జిలి సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

సరుబుజ్జిలి, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్

సరుబుజ్జిలి మండల విద్యు త్ సబ్ స్టేషన్ పరిధిలో గల యరగాం ఫీడర పరిధిలో మం మ్మత్తులు, చెట్టుకొమ్మలు తొల గింపులు పనుల వలన శుక్ర వారం విద్యుత్ సరఫరాకు అంత రాయం కలుగుతుందని విద్యు త్‌శాఖ ఈఈ పైడి యోగేశ్వర రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యుత్ సరఫరా అంతరాయం వలన గోనెపాడు, బప్పడం, కూన జమ్మన్నపేట, కాగితాపల్లి, తెలికి పెంట, పాతపాడు, యంగాం, సుబ్బ పేట, పెద్ద సవలా పురం గ్రామా లకు శుక్రవా రం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుం దన్నారు. ఈ అంతరాయానికి వినియోగదారులు సహకరిం చాలని సూచించారు.

## అధికారులతో సమీక్షించిన పియుసి చైర్మన్ కూన రవికుమార్



ఆమదాలవలస,ఏప్రిల్ 30, మేజర్ న్యూస్

ఆమదాలవలస ఎమ్మెల్యే, శాసనసభ పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ వివిధ ప్రభుత్వ రంగ సంస్థలకు సంబంధించి అధికారులతో కలిసి రాజధాని అమరావతిలోని అసెంబ్లీ కమిటీ హాలు లో పియుసి మీటింగ్ బుధ వారం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ సెక్రెటరీ సుబ్బారెడ్డి అకౌం టెంట్ జనరల్, పే అండ్ అకౌంట్స్ ఆఫీసర్ పద్మజ ఆఫ్ ప్రిన్సిపల్ సెక్రటరీ, సంబంధిత అధికారులతో సమావేశాన్ని నిర్వహించి సంస్థలు పనితీరు పైన సమీక్షించారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల శాంతి ర్యాలీ...

**- ఉగ్రవాద ముసుగులో అశాంతి హేయమైన చర్య:**

**లైన్స్ క్లబ్ అధ్యక్షులు రమణసాహు..**




నరసన్నపేట ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ :

జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ ప్రాంతంలో విహార యాత్రికులపై జరిగిన హేయమైన ఉగ్రవాదదాడిని నరసన్నపేట లైన్స్ క్లబ్ మిలియన్ తీవ్రంగా ఖండిస్తుందని లైన్స్ క్లబ్ అధ్యక్షులు రమణ సాహూ అన్నారు. నరసన్నపేట పట్టణంలో పహల్గామ్ బాధిత కుటుంబాలకు శాంతి కలగాలని లైన్స్ క్లబ్ మిలీనియం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల శాంతి ర్యాలీ నిర్వహించారు. ఉగ్రవాద దాడుల ముసుగులో దాయాది దేశం చేస్తున్న చర్యలపై భారత్ ప్రజలందరూ ముక్తకంఠంతో వ్యతిరేకించాలని, హిందూ యాత్రికులపై విచక్షణారహిత దాడి హేయమైన చర్యగా అభివర్ణిస్తూ, ముష్కరుల ముసుగులో దాడులను ప్రపంచ దేశాలన్నీ తీవ్రంగా ఖండించాలని, దాడుల చేస్తున్న వారిని ఉపేక్షించకుండా కఠిన చర్యలు చేపట్టాలని లైన్స్ క్లబ్ తరపున అధ్యక్షులు రమణ సాహూ విజ్ఞప్తి చేశారు. బాధిత కుటుంబాలకు లైన్స్ క్లబ్ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తుందని, దేశంలో ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా హింసావాదులను తుది ముట్టించాలని లైన్స్ క్లబ్ ప్రతినిధులు నినాదాలు చేశారు. ఈ ర్యాలీలో నరసన్నపేట కళాశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ సాయిరాం ట్రెజరర్ బుజ్జి, ఆర్ సి రంగనాథ్, బాలగంగాధర్, ఫకీర్, రంగ ప్రసాద్, కె. రమేష్, పి. రమేష్, పాగోటి రామకృష్ణ, బోయిన సురేష్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## మూగుపురం" వాసుల చిరకాల కళ నెరవేరిన వేళ



సారవకోట ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ : నరసన్నపేట నియోజకవర్గం సారవకోట మండలం పెద్దలంబ పంచాయతీ తెంబూరు హిరమండలం ఆర్ అండ్ బి రహదారి నుంచి మూగుపురం గ్రామానికి 2018'వ సంవత్సరంలో ఆనాటి శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి 'ఏషియన్ డెవలప్మెంట్ బ్యాంకు" నుండి నిధుల మంజూరు చేసి ఫార్మేషన్ జీఎస్బీ అయిన తరువాత రోడ్డు మార్గం అర్థంతరంగా నిలిచిపోయింది. 2019సంవత్సరములో బగ్గు ఓటమి తరువాత వైయస్సార్ ప్రభుత్వం ఏర్పడి కీలకమైన డిప్యూటీ సీఎం హోదాలో కీలకమైన రెవిన్యూ శాఖ నిర్వహించిన ధర్మాన కృష్ణదాస్ అభివృద్ధిని విస్మరించటం జరిగింది. ఎలక్షన్ ముందు ఇదే రహదారి కీ శంకుస్థాపన శిలా ఫలకాన్ని ఆవిష్కరించిన కృష్ణదాస్ పనులను విస్మరించటం జరిగిందని సారవకోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కత్తిరి వెంకటరమణ విమర్శలు గుప్పించారు. నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఏర్పడిన తర్వాత రూ.70. 00 లక్షల ఉపాధి హామీ మెటీరియల్ కాంపోనెంట్ కింద మంజూరు నిధులు చేయడమే కాకుండా కేవలం రెండు నెలల లోపే పక్క బిటి రహదారిని పూర్తి చేసి గ్రామస్తులకు అంకితం చేయడం జరిగిందన్నారు. ఇదే పంచాయతీ తెంబూరు రూ.45.00లక్షలు నిధులు పూర్తి చేయటం మరియు తెంబూరు హిరమండలం రహదారి నుంచి పురుషోత్తకర్రకు రూ. 140.00 లక్షలు తో బిటి రహదారి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు

## టిడిపిని నమ్ముకుంటే సముచిత స్థానం

**-కష్టపడే వారికి పార్టీలో గుర్తింపు**

**-విలేకరుల సమావేశంలో డిసిసిబి చైర్మన్ శివ్వాల**



ఆమదాలవలస, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్

టిడిపిని నమ్ముకుని నిస్వార్ధంగా పనిచేసే వారికి తప్పకుండా న్యాయం జరుగుతుందని డిసిసిబి చైర్మన్ శివ్వాల సూర్యనారాయణ అన్నారు. ఆమదాలవలస పట్టణంలో గల టిడిపి కార్యాలయంలో టిడిపి నాయకులతో కలిసి విలేకరుల సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపిలో 1982వ సంవత్సరము నుండి నేటి వరకు పార్టీలో ఉంటూ అభివృద్ధి కోసం పని చేస్తున్నట్లు వెల్లడించారు. పార్టీ నమ్ముకున్న వారికి ఎప్పుడైనా మంచి స్థానం దొరుకుతుందని అనడానికి ఇది ఒక నిదర్శనం అన్నారు. ఎంతమంది రాజకీయ నాయకులు పార్టీలు మారినప్పటికీ టిడిపి పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేశానని వివరించారు. నా యొక్క పనితనాన్ని గుర్తించి నియోజకవర్గం ఎమ్మెల్యే కూన రవికుమార్ సిఫారసుతో కేంద్ర, రాష్ట్ర మంత్రులు అచ్చం నాయుడు, రామ్మోహన్ నాయుడు కృషి ఫలితంతో నేడు డిసిసిబి చైర్మన్ పదవి దక్కిందన్నారు. రాజకీయాల కక్షలతో తన తండ్రిని కోల్పోవలసి వచ్చిందని వివరించారు. సరుబుజ్జిలి మండలం శలాంత్రి గ్రామ సర్పంచ్ నుంచి ఎంపీటీసీగా, జడ్పిటిసిగా ఎన్నో పదవులు చేపట్టడం జరిగిందని వివరించారు. పార్టీ కోసం నిరంతరం పనిచేసిన తనకు అధిష్టానం గుర్తించి నాకు ఈ పదవి కట్టబెట్టారని తెలిపారు. నాకు ఈ పదవి ఇచ్చి గౌరవించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, మంత్రి లోకేష్ కు ధన్యవాదములు తెలిపారు. అలాగే జిల్లాలో కూటమి నాయకులందరి సహకారము తోనే తనకు డిసిసిబి చైర్మన్ పదవి దక్కిందన్నారు. జిల్లాలో సహకార బ్యాంకులను ప్రతిష్టపరిచి రైతులకు సకాలంలో రుణాలు అందేలా చర్యలు చేపడతామన్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తానని సూర్యం తెలిపారు. ఈ సమావేశంలో మార్కెట్ ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ ఆనెపు రామకృష్ణ, మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వ ప్రసాద్, టిడిపి పట్టణ అధ్యక్షులు సంపదరావు మురలీధర్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు నందివాడ గోవిందరావు, టిడిపి నాయకులు అంబళ్ళ రాంబాబు, పల్లి సురేష్, మీసాల రామారావు, తదితరులు పాల్గొన్నారు

## సింహాచలం దుర్ఘటన కూటమి ప్రభుత్వ వైఫల్యమే

### అడ్డాల వెంకట వర్మరాజు



**విశాఖపట్నం, ఏప్రిల్ 20, మేజర్ న్యూస్:** చందనోత్సవం సందర్బంగా రాష్ట్రం నలుమూలల నుండి అప్పన్న దర్శనానికి లక్షలాదిగా భక్తులు తరలి వస్తారని ఎలాంటి దుర్ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం గోడ కూలి 7 గురు భక్తులు ప్రాణాలు కోల్పోయి, పలువురు తీవ్రంగా గాయపడితే ఘటన జరిగాక తమ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామంటూ, ప్రభుత్వం తరుపున ఆ కుటుంబానికి అండగా ఉంటాం అనే స్టేట్మెంట్ తో ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి సంబంధిత మంత్రులు సరిపెడితే సరిపోతుందా అని కాంగ్రెస్ పార్టీ విశాఖ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అడ్డాల వెంకట వర్మ రాజు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తిరుపతిలో ఘటన జరిగి కొద్ది నెలలు కూడ కాలేదు, అప్పుడే సింహాచలంలో ఈ ఘోర ఘటన జరగడం పై రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని వర్మ రాజు విమర్శించారు. కూటమి ప్రభుత్వం వైఫల్యం చేతకాని తనం వల్ల చాలా మంది అమాయక భక్తులు ప్రాణాలు కోల్పోతున్నారని ఈ ప్రభుత్వానికి కావల్సింది భద్రత కాదని ప్రజల హుండీ సొమ్ము అంటూ ఆయన అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని మరణించిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తగు న్యాయం చేయాలని ఆయన కోరారు.

## శ్రీ సంతోషిమాత ఆలయ ప్రారంభోత్సవం



**ఆరిలోవ, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్ :** జీవీఎంసీ,12వ వార్డు లీలాసుందరయ్యానగర్ లో కీ. శే లు అట్టాడభగవాన్ దాసు , కుమారులు,అట్టాడ సూర్య భగవాన్, ఉష దంపతులు నిర్మించిన శ్రీ సంతోషిమాత ఆలయం ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విశాఖ తూర్పు శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు తనయుడు వెలగపూడి ప్రతాప్ రుద్ర పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన ప్రసాదాన్ని వడ్డించారు . ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు గాడి సత్యం, ఉపాధ్యక్షులు, కొత్తలి గోపాల్, పందిరి నర్సింగ్,గడిపాము రవికుమార్, రాపర్తి గణపతి, తిమోతి, గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

## పింఛన్‌లు పంపిణీకి ఏర్పాట్లు పూర్తి : ఎంపీడీవో



**గరుగుబిల్లి, ఏప్రిల్ 30,మేజర్ న్యూస్ :** ఎన్ టి ఆర్ భరోసా పెన్షన్లు మే నెలకు సంబంధించి గురువారం పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని మండల పరిషత్ అభివృద్ధి అధికారిని జి పైడితల్లి తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో బుధవారం స్థానిక విలేకర్లతో మాట్లాడారు. మండలానికి సంబంధించి జీవిత భాగస్వామి కొత్త పెన్షన్లు 77 మంజూరయ్యాయని ఎంపీడీవో పైడితల్లి తెలిపారు. ఫించన్ లు పంపిణీకి సంబంధించి మండల పరిధిలోని ఆయా గ్రామాల గ్రామపంచాయతీ కార్యదర్శులకు తగు సూచనలు సలహాలు అందజేయడం జరిగిందన్నారు.గురువారం సాయంత్రంలోగా పింఛన్లు పంపిణీ పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాల్సి ఉందని పేర్కొ న్నారు. పంపిణీ చేయగా ఇంకా ఎవరైనా పింఛన్లు తీసుకోని యెడల ఆవివరాలను మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంకు తెలియ జేయాల్సి ఉందని తెలిపారు.

# ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో రైతులు పంటలు పండించాలి: షణ్ముఖరాజు



**గరుగుబిల్లి, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్:** మండలంలోని నంది వానివలస, తోటపల్లి గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులతో విత్తనబంతులు తయారు చేయించడంతో పాటు పలు రకాల పంటలు పరిశీలించారు. ఈసందర్భంగా పార్వతిపురం మన్యం జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రబంధకులు పి షణ్ముఖరాజు రైతులతో మాట్లాడు తూ మనం తినే ఆహారం ఏవిధమైన రసాయనిక ఎరువులు- పురుగు మందులు ఉపయోగించకుండా సహజ వనరులను ఉపయోగించు కుని పండించే పంటల ఉత్పాదకాలు వినియోగించడంవలన ఆరోగ్య కరంగా ఉంటామని, విష పదార్థాలు పంటలపై ఉపయోగించిన ఆహార పదార్థాలు తినడంవలన అనారోగ్యం గురికావాల్సి వస్తుందన్నారు. ఆరోగ్యంగా ఉండాలన్న - అనారోగ్యంగా ఉండాలన్న అది మన చేతులలో ఉందని ఈమేరకు ప్రతి ఒక్కరు కూడా ప్రకృతి వ్యవసాయ విధానాలు ఆచరించి ఆరోగ్యాలను కాపాడు కోవడమే కాకుండా భావితరాలకు మంచి వాతావరణాన్ని,సారవంత మైన భూమిని,ప్రకృతిని కాపాడు కునేటట్లు చేయాలన్నారు.

పలు రకాల విత్తనాలను బీజామృతంతో విత్తన శుద్ధి చేసి, ఒంద్రు మట్టి మరియు ఘనజీవామృతం పొడి, కట్టెల బూడిదను పొరలు పొరలుగా పట్టించడం వలన విత్తనం గుండ్రని బంతివలే ఏర్పడుతుందన్నారు. పొలంలో నేరుగా జల్లుకోవడం వలన, పక్షులు మరియు సూక్ష్మ క్రిములు నుంచి నష్టం కలగకుండా ఉంటుందని, వర్షాలు పడిన తక్షణ మే మొలక శాతం ఎక్కువగా వస్తా యన్నారు. ఏవిధమైన ఖర్చు లేకుం డా పంటలు బాగా పండి దిగుబడు లు పెరుగుతాయని, జిల్లాలోని 15 మండలాల్లో ఈవిత్తన బంతులు తయారు చేసే కార్యక్రమంలో కార్య కర్తలు, రైతులకు అందు బాటులో ఉండి తయారు చేయించడం జరుగుతుందన్నారు.

పలు పంటలు వేసుకో వడం వలన కుటుంబ ఆహార భద్రత సాధించడం జరుగుతుందన్నారు. మొక్కలలో జీవ వైవిధ్యం పెంపొం దించడంతో పాటు అనేక రకాల పంటలు దిగుబడులు రావడం జరుగుతుందని జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రబంధకులు షణ్ముఖరాజు తెలిపారు. పురుగులు, తెగుళ్ళు తట్టుకునే సామర్థ్యం కలిగి ఉంటాయని ,భూమి సారవంతం చెందు తుందని అందుకు ప్రతి రైతు ఏకపంట విధానం నుంచి బహుళ పంటల విధానం వేసుకోవడం వల్ల తక్కువ విస్తీర్ణంలో,ఎక్కువ దిగు బడులు సాధించి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి అవకాశం కలుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఎన్ ఎఫ్ ఏ గొల్లు అన్నపూర్ణ, సిబ్బంది డి వెంకట నాయుడు,జి లత, రైతులు అంబటి రమేష్,గంగు నాయుడు, ఉమ,తదితరులు పాల్గొన్నారు.

## మూడు రకాలుగా నష్ట పోయిన జీడీ రైతులు

**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 30 (మేజర్ న్యూస్):** ఈ ఏడాది జీడీ రైతులు మూడు రకాలుగా నష్ట పోయారని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ అన్నారు. ఈ మేరకు బుధవారం గుమ్మ లక్ష్మి పురంలో ఒక ప్రకటన విడుదల చేసారు. ఈ ఏడాది జీడీ రైతు ఆశించిన స్థాయిలో పంట దిగుబడి రాక, పండిన పంట సకాలంలో అధికారులు కొనుగోలు చేయక, రాష్ట్ర ప్రభుత్వం జీడీ రైతుకు మేలు చేసే ఆలోచన, నిర్ణయాలు చేయక ఇలా మూడురకాలుగా జీడీ రైతులు, ప్రాధానంగా గిరిజనులు నష్ట పోయారని రంజిత్ కుమార్ వివరించారు. ఇప్పటికైనా జీడీ రైతుకు, జీడీ సాగు చేసిన గిరిజన రైతులకు ఆదుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, ఐ టీ డి ఏ, పి ఓ లు చర్యలు తీసుకోవాలని రంజిత్ కుమార్ డిమాండ్ చేసారు.

## 10వ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులు కాని వారికి ప్రత్యేక శిక్షణ తరగతులు ప్రారంభం



ఇటీవల విడుదలైన 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణులు కాని137 మంది విద్యార్థులకు ప్రాజెక్ట్ అధికారి యశ్వంత్ కుమార్ రెడ్డి ఐఏఎస్ వారి ఆదేశానుసారం బాలికలకు ఆశ్రమ పాఠశాల సీతంపేట లోను బాలురకు బాలురఆశ్రమ పాఠశాల సీతంపేట లోను శిక్షణ తరగతులను ఏపీఓ శ్రీ చిన్న బాబు డిడి శ్రీ అన్నదొరగారు ఉప విద్యాశాఖ అధికారి కేఆర్పి కుమార్ పీఎంఆర్సి సిబ్బంది ప్రారంభించారు .ఈ సందర్భంగా ఏపీవో గారు మాట్లాడుతూ విద్యార్థులకు ఇది మంచి అవకాశం అని విషయ నిపుణుల ద్వారా తమ సందేహాలను నివృత్తి చేసుకుంటూ మే 19 నుండి జరగబోయే సప్లిమెంటరీ పరీక్షల్లో చక్కగా వ్రాసి ఉత్తీర్ణత సాధించాల్సిందిగా కోరారు . ఈ శిక్షణ తరగతుల్లో ఏ ఎం ఓ కోటి బాబు సి ఎం ఓ చిరంజీవిలు రాములమ్మ జిసిడిఓ జిసిడిఓ రాములమ్మ ప్రధానోపాధ్యాయులు చంద్ర రావు వసంతలక్ష్మి విషయ నిపుణులు వేణుగోపాల్ కామేశ్వరరావు ఊర్మిళ తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగం, కళారంగానికి విజయ్‌కుమార్ విశేష సేవలు: ఎమ్మెల్సీలు




**నెల్లిమర్ల, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్:** ఎంఇఓ ఈపు విజయ్ కుమార్ విశేష సేవలందించారని ఎమ్మెల్సీలు డాక్టర్ పివివి సూర్యనారాయణ రాజు(సురేష్ బాబు), గాదె శ్రీనివాసుల నాయుడు అన్నారు. విజయ్ కుమార్ ఉద్యోగ విరమణ సందర్భంగా నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధి జరజాపుపేటలో మండలానికి చెందిన ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో సత్కార కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో ఉపాధ్యాయుల సూర్యనారాయణ మూర్తి అధ్యక్షతన జరిగిన ఊ సభలో ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఎమ్మెల్సీలతో పాటు వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు విజయ్ కుమార్ దంపతులను ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్సీలు మాట్లాడుతూ కేవలం విద్యారంగానికే గాకుండా కళారంగానికి విజయ్ కుమార్ ఎనలేని సేవలందించారని కొనియాడారు. గత ఐదు దశాబ్దాలుగా ఎంతో మంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దారన్నారు. అలాగే నాటక రంగంలో నంది సహా ఎన్నో అవార్డులను అందుకున్నారని చెప్పారు. కార్యక్రమంలోనగర పంచాయతీ చైర్ పర్సన్ బంగారు సరోజిని, వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, టీడీపీ రాష్ట్ర పరిశీలకులు సువ్వాడ రవిశేఖర్, డీఈఓ మాణిక్యం నాయుడు, డిప్యూటీ డీఈఓలు వెంకటరమణ, మోహనరావు, యూటీఎఫ్, ఏపీటీఎఫ్, పీ ఆర్ టీ యూ సంఘాల ప్రతినిధులు సత్యం, రాము, శ్రీనివాసరావు, ఈశ్వరరావు, త్రినాధ్, ఎమ్మార్సీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల అలసత్వంపై ఆగ్రహ జ్వాలలు!



- **సంబంధం లేనట్లు వ్యవహరిస్తున్న డ్వామా అధికారులు.!**
- **తమకూ వర్క్ ఫ్రమ్ హెూమ్ పనులు కావాలని వేతన దారుల డిమాండ్!**
- **డిజిటల్ సిగ్నేచర్ కీ పైా ఎన్నో అనుమానాలు.!**

మెరకముడిదాం ఏప్రిల్ 30 మేజర్ న్యూస్. ఏపీఓ విధులు నిర్వహణలో అలసత్వం పై డ్వామా అధికారులు నీదీ తెనాలే.నాదీ తెనాలే అన్న చందంగా వ్యవహరించడంతో తీవ్ర విమర్శలు వస్తున్నాయి. **ఏప్రిల్ 23 వ తేదీన" మేజర్ న్యూస్"** లో ప్రచురితం కాబడిన **"రెండేళ్లగా ఏపీఓ కుర్చీ ఖాళీ కారణాలేంటి " ఏప్రిల్ 28 న ఉపాధి హామీ లో వర్క్ ఫ్రం హెూమ్ " పేరిట వరుస వార్తా కథనాలు వెలువడిన విషయం పాఠకులకు తెలిసిందే.** అయితే ఈ కథనాల లో ఆధారాలు కళ్ళకు కట్టినట్టు కనబడినా, మండల ఉపాధి అధికారులు గానీ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ అధికారి గానీ ఇంతవరకూ స్పందించక పోవడం పై ఉపాధి వేతన దారుల నుంచి ఆగ్రహవేశాలు వ్యక్తం అవుతున్నాయి. ఆధారాలు కళ్ల ముందు ఉన్నప్పుడు" జిల్లా నీటి యాజమాన్య సంస్థ" ఎందుకు మీన మేషాలు లెక్కిస్తుందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజల్లో దీనిపై చెడుగా సంకేతాలు వెళ్ళక ముందే చర్యలుకు ఉపక్రమించాలని కోరుతున్నారు. ఇదిలా ఉండగా మండలంలో వేతన దారులు మాత్రం ఈ వర్క్ ఫ్రమ్ హెూమ్ వార్త పై పెద్ద ఎత్తున స్పందిస్తున్నట్లు సమాచారం. తమకు కూడా వర్క్ ఫ్రం హెూం పనులు కావాలని కోరితే ఎలా ఉంటుందో నని ఆలోచనలో పడ్డట్లు సమాచారం. ఒక్క క్షణం పనుల పర్యవేక్షణకు వచ్చి వెళ్ళే అధికారులకే వర్క్ ఫ్రమ్ హెూమ్ డ్యూటీ కావాల్సి వచ్చినప్పుడు నెలలు తరబడి ఎండనకా, వాననకా పనుల చేస్తున్న కూలీలకు సేద తీర్చుకోడానికి ఉద్యోగులు మాదిరిగా తమకు కూడా ఉపాధి పనిలో కొన్ని పని దినాలకు వెసులు బాటు కల్పించాలని కొంత మంది ఉపాధి కూలీలు వ్యంగ్యాస్త్రాలు విసురుతూ, అధికార్ల తీరుపై ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ వర్క్ ఫ్రం హెూమ్ ఉద్యోగి పై మండల ప్రోగ్రామింగ్ అధికారిగానీ, లేదా ఇంజనీరింగ్ కన్సల్టెన్సీ గానీ ఇంత వరకూ జిల్లా అధికారులకు నివేదికలు ఇచ్చారా! లేదా! అన్న దాని పైనా కూడా సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా మండల ఉపాధి హామీ ప్రోగ్రామింగ్ అధికారి మండల ఉపాధి కార్యాలయంలో జరుగుతున్న వాస్తవ పరిస్థుతులు పై జిల్లా నీటి యాజమాన్యం సంస్థకు" నివేదికలు పంపించాలని కోరుతున్నారు. ఉపాధి హామీ పథకం అమలులో జరిగే "ఫైనాన్సియల్ కమిట్మెంట్ "కు అనగా ఏపిఓ " డియస్కే " ఇతరులు వినియోగం పైన, వస్తున్న ఆరోపనులుకు వాటికి సంబంధించిన లావా దేవీలకు ఎవరు బాధ్యులు. ఇవన్నీ భేతాళ ప్రశ్నలు.ఈ సమస్య మరింత జటిలమై, అధికారులు మెడకు చుట్టుకునే అవకాశం కూడా లేక పోలేదనే గుస, గుసలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. ఎపిఓ "డిజిటల్ సిగ్నేచర్ కీ "ఎవరు ఎలా వాడుతున్నారు. అనే విషయాలపై పరిశోధనాత్మక కథనం తరువాయి వార్తలో చూడగలరు.ఇప్పటికైనా జిల్లా నీటి యాజమాన్య సంస్థ స్పందించి మెరకముడిదాం కు రెగ్యులర్ ఏపీఓ ను నియమించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## కాశ్మీర్ దాడి నేపథ్యంలో
# వాహనాల తనిఖీ



**రామభద్రపురం, ఏప్రిల్ 29 మేజర్ న్యూస్ :** కాశ్మీర్లోని పహల్గామ్లో జరిగిన దాడికి సంబంధించి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల కేంద్రంలో మంగళవారం ఎస్ఐ వెలనుల ప్రసాదరావు ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహనాల తనికీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పేలుడు పదార్థాలు వంటివి అక్రమ రవాణా జరుగుతున్నాయన్న ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ తనిఖీలు చేపడుతున్నామని తెలిపారు. అలాగే మద్యంతాగి వాహనాలు నడిపిన వారిపై జరిమానాలు విధించారు. ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరిం చాలని సూచించారు. ఇటీవల కాలంలో హెల్మెట్లేకుండా ప్రమాదం జరిగినప్పుడు ఎంతో మంది మృతిచెందిన సంఘటనలు జరుగుతున్న దృష్ట్యా ప్రతీ ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటిం చాలని కోరారు. ఈ తనిఖీల్లో ఏ ఎస్ ఐ అప్పారావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మే 20న జరిగే సమ్మెతో బీజేపీకి బుద్ధి చెప్పాలి



**బొబ్బిలి, ఏప్రిల్ 30: మేజర్ న్యూస్:** బొబ్బిలి పట్టణ అంగనవాడి కార్మికుల సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు పి. శంకరరావు మాట్లాడుతూ ఎందరో కార్మికులు ప్రాణ త్యాగాలతో సాధించుకున్న చట్టాలను కేంద్రంలో మోడీ ప్రభుత్వం రద్దుచేసి పరమ దుర్మార్గమైన కొత్త లేబర్ చట్టాలనుఅమలు చేయాలని చూస్తున్న కేంద్రంలో మతోన్మాద బీజేపీ ప్రభుత్వానికి గట్టిగా మే 20 సమ్మె ద్వారా బుద్ధి చెప్పాలని కోరేరు.కార్పొరేట్లకు దేశ సంపదను దోచిపెట్టిందే కాక కార్మికుల శ్రమను దోపిడీ చేయడానికి కనీస వేతనాలు చట్టం రద్దు, సమ్మె హక్కు రద్దు, 8 గంటల నుండి 12 గంటలు పని, సమ్మెలు చేస్తే జైలుకు పంపిస్తాం అని కొత్త చట్టాల్లో పొందుపరిచారు. ఇంకా అనేకమైన కార్మిక వర్గానికి నష్టం చేసిన చట్టాలు ఉన్నాయి. ఇంతకంటే దుర్మార్గం ఏమైనా ఉందా అన్నారు. యావత్ కార్మిక వర్గం మోడీ ప్రభుత్వంగ్గ్ చేస్తున్న ఈ చట్టాలకు వ్యతిరేకంగా మే 20 జరిగే సమ్మె అందరం జయప్రదం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్మిక వర్గం చావో, రేవో తేల్చుకోవడానికి సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి ప్రాజెక్ట్ అంగనవాడి యూనియన్ నాయకులు జె. కామేశ్వరి, ఉమా అంగన్వాడీలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులపై సమీక్ష



**బాడంగి, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్:** ఉపాధి హామీ పథకం కింద నిర్వహిస్తున్న పనులపై ఎంపీడీవో ఎస్ రామకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం సమగ్ర సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమీక్షలో పలు కీలక సూచనలు, ఆదేశాలు ఆయన జారీ చేశారు పనికిచ్చే సగటు వేతనం రూ.300 నుండి రూ.307 మధ్య ఉండేలా చర్యలు తీసుకోవాలని క్షేత్ర సహాయకులు మరియు సాంకేతిక సహాయకులకు ఎంపీడీవో సూచించారు, ప్రతి పంచాయతీలో కనీసం నాలుగు ఫాం పాండ్స్ గుర్తించి వెంటనే పనులు ప్రారంభించాలన్నారు. ఏప్రిల్, మే నెలల్లో కలిపి కనీసం 3.5 లక్షల పర్సన్‌డేస్ సాధించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న క్యాటిల్ షెడ్లను తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. వేజ్ సీకర్లంతా ఉదయం 6 గంటలకే పని ప్రదేశానికి చేరేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పని ప్రదేశాల్లో పల్చని మజ్జిగ లేదా శుద్ధి చేసిన మంచినీరు అందుబాటులో ఉండాలి పని ప్రదేశాల్లో ఎండ తీవ్రత దృష్ట్యా టెంట్లు ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ నెలాఖరునాటికి వ్యక్తిగత ఇంకుడు గుంతల పనులు పూర్తయ్యేలా చూడాలని చెప్పారుమస్టర్ ఎక్కడైనా దిద్దుబాటు లేకుండా ఖచ్చితంగా ఉండాలని, అలాగే పని ప్రదేశాల్లో మస్టర్ రోల్ తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశంలో ఏ పీ ఓ, టి ఏలు తదితర అధికారులు పాల్గొన్నారు.

## డిజిటల్ అసిస్టెంట్లతో ఎంపీడీవో సమీక్షా సమావేశం



**బాడంగి, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్:** డిజిటల్ అసిస్టెంట్లు తో బుధవారం ఎంపీడీవో ఎస్ రామకృష్ణ సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన ఈ-సర్వీస్ లావాదేవీలలో వచ్చిన మొత్తం నిబంధనల ప్రకారం తప్పనిసరిగా ప్రభుత్వ ఖాతాలోనే జమ చేయాలని ఆదేశించారు. ప్రతి సచివాలయం నుండి బయోమెట్రిక్ హాజరు రిపోర్ట్‌ను ప్రతీ రోజు ఉదయం 10:40 గంటలకు సంబంధిత అధికారులకు పంపించాలి. హాజరు సమాచారం సమయానికి అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు మూవ్మెంట్ రిజిస్టర్‌ను క్రమంగా నిర్వహించడం తప్పనిసరి అని, ఇది పరిపాలనా పారదర్శకతకు మరియు హాజరు నిబంధనల అమలుకు చాలా అవసరమని గుర్తు చేశారు.ఈ ఆదేశాలను ప్రతి డిజిటల్ అసిస్టెంట్ అమలు చేయాలని అధికారుల సూచనల మేరకు కార్యాచరణ చేపట్టి, ప్రభుత్వ విధానాల అమలులో భాగస్వామ్యం కావలసిన అవసరం ఉందని ఆయన అన్నారు.

## మే డే రోజు పనికి రెట్టింపు వేతనం అందిస్తాం

**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 30 మేజర్ న్యూస్:** ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని ప్రతీ సంవత్సరం మే 1న జరుపుకోవడం అనవాయితీగా వస్తోందని జిల్లా ఉప కార్మిక కమిషనర్ ఎస్ డి వి ప్రసాద రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు కార్మికులకు ప్రభుత్వం సెలవు ప్రకటించడం జరిగిందన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవ రోజున ఎవరైనా యజమాని కార్మికునితో పని చేయించుకుంటే, అందుకు బదులుగా ఏదో ఒక పని రోజున ఆ కార్మికునికి సెలవు ఇవ్వాలని సూచించారు. కార్మిక దినోత్సవం రోజు పని చేయించుకున్నందుకు ఆరోజుకు రెట్టింపు వేతనాన్ని ఆ కార్మికునికి చెల్లించాల్సి ఉంటుందని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

## పరిశ్రమలు గ్రామాలను దత్తత తీసుకోవాలి



**పూసపాటిరేగ, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్ :** పరిశ్రమలు గ్రామాలను దత్తత తీసుకొని మౌలిక సదుపాయాలను కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అన్నారు. మండలంలోని లంకలపల్లి పాలెం గ్రామంలో అరబిందో పరిశ్రమ కు చెందిన సి ఎస్ ఆర్ నిధులతో ఏర్పాటుచేసిన సామాజిక భవనాన్ని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి స్థానిక సర్పంచ్ రౌతు వెంకటరత్నంతో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే లోకం నాగ మాధవి మాట్లాడుతూ తాను పరిశ్రమలకు ఎప్పుడు వ్యతిరేకం కాదని, పరిశ్రమలు గ్రామాల్లో భూగర్భ జలాలు పాడవకుండా ట్రీట్మెంట్ ప్లాంట్ లు వంటివి ఏర్పాటు చేసుకొనే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే స్థానికులకు ఉపాధి కల్పించడమే కాకుండా గ్రామాలు మరింత అభివృద్ధి చెందేలా, గ్రామాలకు మౌలిక సదుపాయాలను కల్పించేందుకు సి ఎస్ ఆర్ నిధులను వినియోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల కన్వీనర్ జలపారి శివ, బాల అప్పలరాజు, ఉపేంద్ర, వైకాపా నాయకుడు సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా వేసవి శిక్షణ తరగతులు



**తెర్లాం ఏప్రిల్ 30 మేజర్ న్యూస్:** స్థానిక గ్రంథాలయం లో ఉత్సాహంగా ఏర్పాటు చేసిన వేసవి శిక్షణా తరగతులను మండల విద్యాశాఖ అధికారి జే త్రినాధరావు పరిశీలించారు. బుధవారం స్థానిక గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణ తరగతులను ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా గ్రంథాల అధికారి విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించారు. ఆ పరీక్షలను పరిశీలించిన విద్యాశాఖ అధికారి జె .త్రినాధరావు పిల్లల్లో గల నైపుణ్యతను గ్రహించి సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా తెర్లాం అంగన్వాడి కేంద్రం-5 కార్యకర్త వై శ్రీదేవి పిల్లల శ్రద్ధను చూసి రోజు గ్రంథాలయానికి వచ్చి పుస్తక పఠనం చేయడం విజ్ఞానం పెంపొందించుకోవడం పట్ల ఆమె తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి సిహెచ్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో పిల్లలకు పలు రకాల కార్యక్రమాలు నిర్వహించారు.

## ప్రైవేటు పాఠశాలలో పేద విద్యార్థులు



**లక్కవరపుకోట, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్:** మండలములోని పేద కుటంబాలకు చెందిన ఎస్ సి ఎస్టి బిసి మైనారిటీ పిల్లలు ప్రైవేటు పాఠశాలలో ఉచిత విద్యను పొందేందుకు గాను విద్యాహక్కు చట్టం 2009 సెక్షన్ 12(1)సి) ప్రకారం 25% సీట్లు కేటాయించ బడ్డాయని వీటికి అర్హత గల వారు దరఖాస్తు చేసుకోవాలని ఎం ఈ ఓ సి ఎచ్ కూర్మారావు తెలిపారు ఎవరైతే బి పీ ఎల్ కుటుంబాలకు చెంది సంవత్సర ఆదాయం గ్రామీణ ప్రాంతాలలో 120000 పట్టన ప్రాంతాలలో 144000 ధాట కుండా ఉంటుందో వారు అలాగే అనాథ పిల్లలు ఎచ్ ఐ వి బాధితులు దివ్యంగా పిల్లలు ఒకటవ తరగతి లో కార్పొరేట్ సి బి ఎస్ ఈ ప్రవేట్ పాఠశాలలో చేరేందుకు తల్లి దండ్రులు ఏప్రిల్ 28 నుంచి మే 15 లోపు సచివాలయాలు మీ సేవ కేద్రాలలో దరకాస్తు చేసుకోవాలని ఎం ఈ ఓ సూచించారు ఈ 25% సీట్లు విభజించి ఎస్ సి ఎస్ టి బి సి మైనారిటీ లకు కేటాయిస్తారని ఇలా అర్హత పొందిన విద్యార్థులకు 1 వ తరగతి నుంచి 10 వ తరగతి వరకు ప్రభుత్వమే పూర్తి ఫీజును ఆయా స్కూల్స్ యజమాన్యాలకు నేరుగా చెల్లిస్తుంది అన్నారు .

## బాడంగి గ్రంథాలయంలో స్పోకెన్ ఇంగ్లీషు తరగతులు



**బాడంగి, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్:** విజయనగరం జిల్లా గ్రంథాలయ సంస్థ శ్రీ కార్యదర్శి వారి ఆదేశాల మేరకు బాడంగి గ్రంథాలయంలో 2025 ఏప్రిల్ 28 నుండి జూన్ 6 వరకు 40 రోజుల పాటు వేసవి స్పోకెన్ ఇంగ్లీషు తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ తరగతుల మూడవ రోజు బుధవారం పింద్రంగి వలస ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై. రవి బాబు విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీషుతో పాటు తెలుగు పద్యాలు బోధించారు. పిల్లలు ఎలా ఉండాలి, ఎలా నడుచుకోవాలి అనే విషయాలను వివిధ సంఘటనల ద్వారా సులభంగా అర్థమయ్యేలా వివరించారు. అదే విధంగా, బాడంగి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు షేక్ రహీమ్ చిన్నారులకు నీతి కథలు చదివించి ఆటలు, పాటలతో వినోదాత్మకంగా నేర్పించారు. ఉపాధ్యాయురాలు లక్ష్మీ పార్వతీ విద్యార్థులకు గణితంపై ట్రిక్స్ నేర్పారు. గ్రంథాలయాధికారి ఆర్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఈ వేసవి విజ్ఞాన తరగతులను విద్యార్థులు పూర్తిగా వినియోగించుకోవాలని కోరారు

## రామభద్రపురంలో వర్షం... రైతుల హర్షం



**రామభద్రపురం, ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ :** మండల కేంద్రం లో మంగళవారం రాత్రి, బుధ వారం కురిసిన వర్షాలకు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ వర్షం కారణంగా వంట పొలాలు సిద్ధం చేస్తున్నారు. ఈ అకాల వర్షాల్లో నవధాన్యాలు సాగుచేసుకున్నట్లైతే నేల సారవంతం అవ్వడమే కాకుండా కార్మన్ శాతం కూడా పెరుగుతుందని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. దీనివలన రానున్న ఖరీఫ్ సీజన్లో రసాయనిక ఎరువుల వినియోగం తగ్గుతుందని, సేంద్రీయ ఎరువులకు ఈ నవధాన్యాలు ఎంతో ఉపకరిస్తామని తెలిపారు. అలాగే న ఎవ్వులు, పెసలు సాగుచేయడానికి ఈ వర్గాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.




## మట్టి నమూనాల సేకరణకు రైతులు సహకరించాలి



**రామభద్రపురం, ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ :** మట్టి నమూనాల సేకరణకు రైతులు సహకరించాలని మండల వ్యవసాయాధికారి వి. వెంకటయ్య కోరారు. మండల వ్యవసాయ కార్యాలయంలో బుధవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ మండలంలో 110 మట్టి నమూనాలు సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఆ దిశగా వివిధ గ్రామాల్లో ఈ మట్టి నమూనాలు సేకరిసున్నామని తెలిపారు. ఖరీఫ్ సీజన్ కు ముందే ఈ మట్టి నమూనాలను ల్యాట్కు పంపించి భూసార పరీక్షలు చేపట్టి కార్డులను రైతులకు పంపిణీ చేస్తామని తెలిపారు. దీనివలన మట్టిలో సూక్ష్మ పోషకాలు, నైట్రోజన్, పొటాషియం, ఫాస్టరస్, కార్బన్ శాతం ఏ శాతంలో ఉన్నాయో తెలుసుకోవచ్చునని, దాని ఆధారంగా ఎరువుల వినియోగం, పంటల యాజమాన్యంతో సాగుచేయడం వలన అధిక లాభాలు పొందవచ్చని సూచించారు. ఇప్పటివరకు రైతు సేవా కేంద్రాల వారీగా ఈ మట్టి నమూనాలను విరివిగా సేకరిస్తున్నామని తెలిపారు. రావివలస, రామభద్రపురం, ఆరికతోట తదితర గ్రామాల్లో మట్టి నమూనాల సేకరణ చేపట్టామని తెలిపారు. ఈ సమావేశంలో తారాపురం ఏఈవో పి. వెంకటరమణ, రామభద్రపురం ఏఈవో సునీత, ఏఏవో కాం దలరావు పాల్గొన్నారు.

## మారనున్న బాడంగి రూపు రేఖలు

**బాడంగి, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్:** రానున్న ఆరు నెలల్లో బాడంగి మండలం అభివృద్ధి పరంపరలో కీలక మలుపు తిప్పబోతోంది. అనుభవజ్ఞుడైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం విజయనగరం జిల్లాలోని బాడంగి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే దిశగా గట్టి కృషి చేస్తున్నట్లు సంకేతాలు స్పష్టంగా వినిపిస్తున్నాయి. బొబ్బిలి నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యే బేబీ నాయన అసెంబ్లీలో తమ నియోజకవర్గ సమస్యలను బలంగా ప్రతిపాదించారు. అలాగే సీనియర్ రాజకీయ నాయకుడు, బొబ్బిలి బుడా చైర్మన్, మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మ నాయుడు ప్రతిసారి ముఖ్యమంత్రిని కలిసినప్పుడు బాడంగి అభివృద్ధి అంశాన్ని ప్రస్తావిస్తున్నారు. ఇకపోతే, ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్, మాజీ మంత్రి సుజయ్ కృష్ణ రంగారావు కూడా మండల అభివృద్ధిపై దృష్టి సారించారు దీనితో ఇటీవల చిలకపాలెం నుంచి బాడంగి మీదుగా పార్వతీపురం వయా రాయగడ వరకు సుమారుగా 137 కిలోమీటర్లు నాలుగు లైన్ల ఆర్ అండ్ బి హైవే నిర్మాణానికి సన్నాహాలు జరుగుతున్నాయి. సుమారు పది రోజుల క్రితం రహదారి విస్తరణ కొలతల సర్వే పనులు పూర్తి కాగా, త్వరలోనే నిర్మాణం ప్రారంభం కానుందని సమాచారం ఈ హైవే నిర్మాణంతో బాడంగి మండలం మరింత విశాలమైన రహదారులతో కళకళలాడనుంది. అంతేకాకుండా, బాడంగిలో ఉన్న పాత విమానాశ్రయ రన్వేను సుమారు 1800 ఎకరాల విస్తీర్ణంలో నేవీకి చెందిన ఆయుధ నిల్వ కేంద్రం, శిక్షణా కేంద్రంగా అభివృద్ధి చేయడానికి చర్యలు చేపడుతున్నారు. ఈ కార్యక్రమాలు వేగంగా అమలు జరుపుతూ, మండల కేంద్రం రూపు రేఖలను పూర్తిగా మార్చే దిశగా అధికారులు కృషి చేస్తున్నారు. ఈ అభివృద్ధి కార్యాచరణలతో బొబ్బిలి గ్రోత్ సెంటర్ మరింత అభివృద్ధి చెందనుండగా, బాడంగి సహా మొత్తం నియోజకవర్గానికి మంచి రోజులు రానున్నాయని స్థానిక ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.





## విద్యుదాఘాతంతో
# మూడు ఆవులు మృతి



**పాచిపెంట, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్ :** మండలంలో గత రెండు రోజుల నుంచి ఈదురు గాలులతో భారీ వర్షాలు పడుతున్నాయి. ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు కారణంగా విద్యుత్ స్తంభాలు ఎక్కడికక్కడ పడిపోవడంతో విద్యుత్ వైర్లు నేలకు వరగడంతో మేతకు వెళ్ళిన మూడు ఆవులు విద్యుత్ ఘాతుకానికి బలి అయ్యాయి. రైతు మట్టపర్తి సురేష్ కు చెందిన మూడు ఆవులు కనీసం రెండు లక్షల రూపాయలు ఖరీదు చేస్తావని విద్యుత్ ఘాతుకానికి మృతి చెందడంతో రెండు లక్షల రూపాయలు వరకు నష్టం వాటిల్లినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటన మండలంలోని గోగాడ వలస సమీపం లో చోటు చేసుకుంది. గత మూడు రోజుల క్రితం వీసిన గాలులకు విద్యుత్ వైర్లు పడి ఉన్నాయి. ఈ విషయాన్ని సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు దృష్టికి తీసుకువెళ్లి నా పట్టించుకోలేదని రైతు మట్టపర్తి సురేష్ బోరున విలపిస్తున్నారు. ఈ సంఘటనపై సంబంధిత శాఖ అధికారులు దర్యాప్తు చేసి మృతి చెందిన మూడు ఆవులకు నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని రైతు కోరారు.

# పారిశుధ్యంపై అలసత్వం వహిస్తే చర్యలు
## జిల్లా పంచాయతీ అధికారి కొండలరావు



**పాచిపెంట, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్:** మండలంలో గల 29 గ్రామ పంచాయతీల పరిధిలో గల సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఆయా గ్రామాల్లో పారిశుధ్యం పై దృష్టి సారించి గ్రామాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవాలని అలా లేని యెడల పారిశుధ్యం పై అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని గ్రామ పంచాయతీ కార్యదర్శులకు జిల్లా పంచాయతీ అధికారి టి కొండలరావు హెచ్చరించారు. మండల కేంద్రమైన పాచిపెంట లో బుధవారము చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రం వద్ద కార్యదర్శితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమిషనర్ పంచాయతీ రాజ్ వారి ఆదేశములు మేరకు 15 మండలాల్లో అత్యధిక జనాభా ఉన్న గ్రామ పంచాయతీలు యొక్క ఎస్ డబ్ల్యూ పి సి షెడ్స్ పరిశీలించారు. కార్యదర్శిలు అందరు కూడా తగు సూచనలు అమలు చేయాలని సూచించారు. 1. పి ఆర్ వన్ యాప్ లో ప్రతిరోజు చెత్త సేకరణ వివరములు అప్లోడ్ చేయడము 2. పాచిపెంట మండలం నుండి ఐ వి ఆర్ యస్ కాల్స్కి ఎంపిక కాబడిన 14 గ్రామపంచాయతీలో కార్యదర్శులు గ్రామపంచాయతీలలో ప్రజలకు చెత్త సేకరణ మరియు పొడి చెత్త తడి చెత్త ప్రజల నుంచి సేకరించుటకు ప్రజలకు అవగాహన కల్పించడం 3. స్వర్ణ పంచాయతీలో ఇండ్ల వివరములు ప్యూరిఫికేషన్ చేయడం 4. గ్రామపంచాయతీ నుండి చెల్లించవలసిన గ్రంథాలయం ,స్పోర్ట్స్, మరియు ఫైర్ సెస్సులు ను చెల్లించే విధంగా తగ చర్యలు తీసుకొనడం. 5. క్లాత్ మిత్రాలకు చెల్లించవలసిన జీతములు మరియు కరెంటు చార్జీలు చెల్లించుటకు చర్యలు తీసుకోవాలని కోరారు. డిపిఓ వెంట ఈ ఓ పి ఆర్ డి మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

# 0 నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ఈ కేవైసీ చేయించాలి: ఎంపీడీవో త్రివిక్రమారావు



**సీతానగరం, ఏప్రిల్ 30 మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ వారి ఆదేశాల ప్రకారం 0 నుండి 6 సంవత్సరాల గల చిన్నారులకు తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించాలని ..... ఎంపీడీవో త్రివిక్రమారావు సూచించారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి సూపర్వైజర్లు, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లతో సమావేశాన్ని నిర్వహించారు ఈ మేరకు ఎంపీడీవో మాట్లాడుతూ. ఇప్పటివరకు మండలంలో ఈ కేవైసీ చేయని పిల్లలు మండలం లో 58మంది ఉన్నారనీ,వీరందరికీ లేట్ జనన ధృవ పత్రములు మంజూరు కొరకు సచివాలయంలో దరఖాస్తులు పెట్టించాలని . మన మండలంలో ఉన్న 58మంది పిల్లలకు పైన తెలిపిన సిబ్బంది అందరు కూడా రేపు మే రెండువ తారీఖు లోగా లేటు భర్త సర్టిఫికెట్లను సచివాలయంలో అప్లికేషన్స్ పెట్టించి, మే 18 వ తేదీ నాటికి 58 మంది పిల్లలందరికీ లేట్ జనన ధృవ పత్రములు జారీచేసి, మే 31 వ తేదీ నాటికి ఈ కేవైసీ ని పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలు సచివాలయ. రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# మహాకవి శ్రీశ్రీకి ఘనమైన నివాళులు



**బొబ్బిలి ఏప్రిల్ 30: మేజర్ న్యూస్:** ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి బుధవారం శ్రీరంగం శ్రీనివాసరావు జయంతి సభ వాసు జూనియర్ కాలేజి లో జరిపారు. ఈ సందర్భంగా విజయ గౌరి , రమణమూర్తి లు శ్రీ శ్రీ గురించి మానవుడే నా సంగీతం, మనుష్యుడే నా సందేశం అనడం ద్వారా అతనికి మనిషి మాత్రమే ముఖ్యం,ఏ దేశం వాడైనా అంటారు ఆయన అలజడి మా ఊపిరి ,ఆందోళన మా జీవితం, తిరుగుబాటు మా వేదాంతం అంటు పేదల పక్షాన నిలబడిన గొప్ప వ్యక్తి,మహాకవి తెలుగు సాహిత్యం తో అందరినీ ప్రభావితం చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ దాసు,ఆనెం శ్రీనివాస్,శంబంగి శ్రీనివాస్, మల్లేశ్వరరావు,బ్రహ్మాజీ ,ప్రవీణ, జయలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు

# మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం



**మెంటాడ ఏప్రిల్ 30: మేజర్ న్యూస్:** మెంటాడ స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో నిర్వహించే క్రీడలు, చిత్రలేఖనం, చేతివ్రాత, యోగ ,మెడిటేషన్ వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెలవులలో విద్యార్థులు ఖాళీ సమయాన్ని వృధా చేయకుండా ఇటువంటి శిక్షణ శిబిరాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. సెలవు దినాలలో కూడా శిక్షణా శిబిరం నిర్వహిస్తూ విద్యార్థుల మానసిక శారీరక అభివృద్ధికి కృషి చేస్తునదుకు వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు, చిత్రలేఖన ఉపాధ్యాయుడు వెంకటరమణను ఆయన అభినందించారు.

# అకాల వర్షాలతో నువ్వు పంటకు నష్టం



**గరుగుబిల్లి, ఏప్రిల్ 30,మేజర్ న్యూస్:**అకాల వర్షాలకు వేసవి నువ్వుల పంట పాడవుతుండడంతో కర్షకులు కలవర పడుతున్నారు. నువ్వు పంట చేతికందుతుందన్న దశలో పాడవుతోందని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పంట చేతి కందుతుందన్న సమయంలో అకాలవర్షాలు కారణంగా ఇటీవల కోతలు చేపట్టిన నువ్వు పంటను ఎండబెట్టే సమయంలో వర్షాలు కారణంగా కుళ్ళి పోతుందేమోనని అన్నదాతలు అంటున్నారు.రైతులు పండించిన పలు రకాల పంటల లోనువ్వు పంటకు పెట్టుబడి తక్కువ ఆదాయం ఎక్కువ వస్తుంది. ఈఏడాది కొంతమేర నువ్వు పంటలు పండాయని రైతులు ఆనందిస్తున్న సమయంలో అకాల వర్షాలకు నువ్వు పంటలు కుళ్ళిపోతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అకాల వర్షాలు కారణంగా ప్రస్తుతం కోసిన నువ్వుల పంటలపై టార్పాలిన్ లను కప్పారు.బుధవారం నువ్వు పంట నుంచి నువ్వులను వేరు చేసేందుకు రైతులు అరబెట్టారు.అయితే వర్షం కురవడంతో మరల కుప్పలుగా వేసి టార్పాలిన్లు కప్పారు.ఇలాగే వర్షాలు పడితే నువ్వుచేను ఎందుకు పనికి రాకుండా పోతుందని గరుగుబిల్లి, ఉద్దవోలు,పెద్దూరు,తదితర గ్రామాల రైతులు అంటున్నారు.ఏది ఏమై నప్పటికీ ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి రైతులు పండిస్తున్న పలు రకాలపంటలు చేతి కందుతున్న సమయంలో అకాల వర్షాలు కారణం గా నష్టాలను చవి చూడక తప్పడం లేదని పలువురు అంటున్నారు.

# 0 నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ఈ కేవైసీ చేయించాలి



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 30 మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ వారి ఆదేశాల ప్రకారం 0 నుండి 6 సంవత్సరాల గల చిన్నారులకు తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించాలని తాసిల్దార్ శేఖరం, ఎంపీడీవో సాల్మన్ రాజులు సూచించారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి సూపర్వైజర్లు, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లతో సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. ఇప్పటివరకు మండలంలో ఈ కేవైసీ చేయని పిల్లలు మండలం లో 277 మంది ఉన్నారనీ,వీరందరికీ లేట్ జనన ధృవ పత్రములు మంజూరు కొరకు సచివాలయంలో దరఖాస్తులు పెట్టించాలని అన్నారు. మన మండలంలో ఉన్న 277మంది పిల్లలకు పైన తెలిపిన సిబ్బంది అందరు కూడా రేపు మే రెండువ తారీఖు లోగా లేటు భర్త సర్టిఫికెట్లను సచివాలయంలో అప్లికేషన్స్ పెట్టించి, మే 18 వ తేదీ నాటికి 277 మంది పిల్లలందరికీ లేట్ జనన ధృవ పత్రములు జారీచేసి, మే 31 వ తేదీ నాటికి ఈ కేవైసీ ని పూర్తి చేయాలని ఆదేశించారు.

# రోడ్డు ప్రమాదంలో రికి గాయాలు



**రామభద్రపురం, ఏప్రిల్ 30 మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి కోవెల ఎదురుగా ఆగి ఉన్న లారీని బైక్ పై వెళ్తున్న సబ్బార్పు తాతబాబు 33 సంవత్సరాలు ఢీకొని తీవ్రగాయాలు అయినట్లు ఎస్సై వెలమల ప్రసాదరావు తెలిపారు వెంటనే స్పందించి ఎస్ఐ తన వాహనంలో బాడింగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు గాయాలు అయినా సబ్బార్పు తాతబాబుకుభార్య ఇద్దరు పిల్లలు కలరు

## తల తొలగించిన చేతి పంపు..



నరసన్నపేట మే 1 మేజర్ న్యూస్ : నరసన్నపేట పట్టణంలోని మారుతి నగర్ జంక్షన్ వద్ద చేతి పంపు హెడ్ భాగాన్ని తొలగించి ఎటువంటి మరమ్మతులు చేపట్టకుండా గత కొద్ది రోజులుగా విడిచిపెట్టడంతో చేతిపంపు లోపలి భాగాలు పూర్తిగా పాడైపోతున్నాయి. స్థానికులు త్రాగునీటి కష్టాలు ఎదుర్కొంటున్నారు. అత్యధిక రద్దీ గల ఈ ప్రాంతంలో అందరూ అవసరాలు తీర్చే చేతి పంపును తొలగించేందుకు స్థానిక వ్యాపారులు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. గ్రామపంచాయతీ ప్రజా అవసరాలను గుర్తించి తక్షణమే మరమ్మతులు నిర్వహించాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. పెరుగుతున్న వ్యాసము దృష్ట్యా ఇప్పటికైనా పంచాయతీ అధికారుల స్పందించి కనుమరుగు కాబోతున్న చేతిపంపును వినియోగంలోకి తీసుకురావాలని మారుతి నగర్ వాసులు కోరుకుంటున్నారు.

## డయాలసిస్ పెన్షన్ అందజేత..



నరసన్నపేట మే 1 మేజర్ న్యూస్: నరసన్నపేట పట్టణంలోని హట్కో కాలనీ ప్రాంతానికి చెందిన తాళాసు సత్యం కు నూతనంగా మంజూరైన డయాలసిస్ పెన్షన్ 10000/ రూపాయలను గురువారం ఉదయం అందజేసిన టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బలగ ప్రహర్ష, సదాశివుని రాంబాబు, వార్డు సభ్యులు బతకల సంతోషి, మాజీ ఎంపిటిసి కింజరాపు చిన్నవాడు. హట్కో కాలనీకి చెందిన సత్యం గత కొన్నాళ్లుగా రెండు కిడ్నీలు పాడైపోవడంతో డయాలసిస్ పై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ప్రభుత్వం డయాలసిస్ పెన్షన్ మంజూరు చేయడం పట్ల సత్యం ఆనందాన్ని వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి కు కృతజ్ఞతలు తెలియజేసారు.

## తాపీ మేస్త్రిల సంఘం ఆధ్వర్యంలో మేడే



దేవరాపల్లి, మే 1, (మేజర్ న్యూస్) : మండలంలోని రైవాడ గ్రామంలో శ్రీ ఎరకాలమ్మ తల్లి తాపీ మేస్త్రిల సంఘం ఆధ్వర్యంలో మేడే పురస్కరించుకొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం సమావేశం ఏర్పాటు చేశారు.శ్రీ ఎరకాలమ్మ తల్లి తాపీ మేస్త్రిల సంఘం ప్రెసిడెంట్ గా గ్రామానికి చెందిన దాలిబోయిన నాగరాజు,వైస్ ప్రెసిడెంట్ గా చల్లా పెద్ద ఎరుకనాయుడు,సెక్రెటరీ గా కిష్టం అచ్చంనాయుడు ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘం బలోపేతానికి కృషి చేస్తూ, కార్మికుల సమస్యలు పరిష్కారాన్ని కృషి చేస్తామన్నారు. ప్రతినెలా ఒకటో తేదీన పనులకు సెలవు ప్రకటించుకుని, ఎరకాలమ్మ ఆలయం వద్ద సమావేశం జరుపుకుంటామని వారు తెలిపారు.

## పది పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు.

పలాస,మే 01,మేజర్ న్యూస్.

మే డే...ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా పలాస కాశీబుగ్గ జీడీ కార్మికులకు సంబంధించిన క్యాషూ లేబర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లేబర్ కోలని పరిధిలో గల ఆర్టీసీ డిపో వద్ద మేడే దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా క్యాషూ లేబర్ అసోసియేషన్ అధ్యక్షుడు మరియు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శిష్టు.గోపీ,కౌన్సిలర్ అంబటి.మాధురి,లీగల్ అడ్వైజర్ కొమర దేవరాజు మరియు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ పలాస నియోజకవర్గం ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు అంబటి ఆనంద్ చేతుల మీదిగా కార్మిక ఐక్యత జెండాను ఆవిష్కరించి కార్మిక సోదరులకు మేడే శుభాకాంక్షలు తెలియజేశారు.ఈసందర్భంగా శిష్టు.గోపీ మాట్లాడుతు ప్రస్తుత కూటమి ప్రభుత్వం కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతూ కార్మికుల సంక్షేమం పట్టించుకోకుండా కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుంది అని అన్నారు. గత ప్రభుత్వంలో అమలైన సంక్షేమ పథకాలను ఈ ప్రభుత్వం పూర్తిగా రద్దు చేసి, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును కూడా పునరుద్ధరించకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అసంఘిటిత కార్మికుల హుక్కులను కాలరాస్తున్న ఈ ప్రభుత్వం తక్షణమే కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.కార్మిక సోదరులు ఐక్యమత్యంతో పోరాటం చేసి న్యాయంగా కార్మికులకు చెందవలసిన హక్కులను సాధించుకోవాలని



పిలుపునిచ్చారు.అలాగే ఇటీవల విడుదలైన 10వ తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన కార్మికుల పిల్లలు 1.బుడత.హారిక 552/600, 2.పల్లేటి.చరణ్ 546/600, 3.బగాది.మహి 532/600 మరియు ఇంటర్ లో 1.యాదం.రోజా 984/1000, 2.బిసాయి.అమృత 428/440 మార్కులు సాదించినందుకుగాను క్యాషూ లేబర్ అసోసియేషన్ నాయకులు వారికి దుశ్శాలువాలతో సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో లండ.రమణ,బగాది.సింహాచలం, బమ్మిడి.సుధ,మార్పు.కృష్ణ, రాపాక.మహేష్,కొవిరి.జగన్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ దారులకు కూటమి ప్రభుత్వం అండ



### -కొరపాం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో ఎమ్మెల్యే రవికుమార్

ఆమదాలవలస రూరల్, మే 1, మేజర్ న్యూస్

లబ్ధిదారులు ఇంటికే వెళ్లి పెన్షన్ అందించి వారి కళ్ళల్లో ఆనందాన్ని కూటమి ప్రభుత్వం నింపుతుందని ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస మండలం కొరపాం గ్రామంలో గురువారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవారికి అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని అన్నారు. కుటుంబంలో భర్తకు పెన్షన్ వచ్చి ఆ భర్త మరణిస్తే వెంటనే భార్యకు పెన్షన్ బదిలీ చేసే విధానాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. దీనివలన అర్హులైన ప్రతి లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ల అందేలా కృషి చేస్తుందని అన్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల లబ్ధిదారులందరికీ ఇంటి వద్దనే పెన్షన్ పంపిణీ చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి క్రమం తప్పకుండా పెన్షన్ పంపిణీ చేయడం కూటమి ప్రభుత్వానికే సాధ్యమని, సామాజిక పింఛన్ల పంపిణీలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తూ,అర్హులయిన వారికి నెల మొదటి తేదీనే నేరుగా పింఛను అందించడంతో ఈ ప్రభుత్వం తమ వెంట ఉందన్న భరోసా, ధైర్యం, నమ్మకం వారికి కలుగుతున్నాయని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పింఛన్ పెంపుదల చేసి గడప వద్దకే అందించడం జరుగుతుందన్నారు. సూపర్ సిక్స్ హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తామని భరోసా కల్పించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పరిపాలనలో పేదలందరికీ సంక్షేమం అందుతుందన్నారు. అర్హత ప్రామాణికంగా తీసుకుని లబ్ధిదారులకు పథకాలు అందజేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వ పాలనలో ఫించన్లు ఎప్పుడూ వస్తుందో తెలియక వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు అనేక ఇబ్బందులు పడేవారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాటలకు కట్టుబడి హామీలు అమలు చేసిన గొప్ప ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు చరిత్రలో నిలిచిపోతారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత అభివృద్ధి, సంక్షేమం సమాంతరంగా సాగుతోందన్నారు. అవినీతిరహిత పాలన అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. జనరంజక పాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు పెద్ద ఎత్తున ఆదరిస్తున్నారని చెప్పారు. అన్ని రంగాల ప్రజలకు సకాలంలో సంక్షేమంతో పాటు కనీస మౌళిక సదుపాయాల కల్పనకు అభివృద్ధి పనులు చేపడుతున్నామని వివరించారు. ప్రతి నెల అందించే పింఛన్ అనివార్య కారణాల వలన లబ్ధిదారులు తీసుకోకుంటే మూడు నెలల పింఛన్ ఒకేసారి తీసుకునే వెసులబాటును ప్రభుత్వం కల్పించిందని గుర్తు చేశారు. ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఎన్డీఏ ప్రభుత్వం పరిపాలన సాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, టిడిపి మండల అధ్యక్షులు నూక రాజు, సర్పంచ్ చేపన సత్తిరాజు, మాజీ సర్పంచ్ కోరుకొండ వెంకటరమణ, వండాన ఉదయ్ కుమార్, ఎంపీడీవో ఎస్.వాసుదేవరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## ఐతమ్ లో అంతర్జాతీయ సదస్సు గోడపత్రిక ఆవిష్కరణ

టెక్కలి మేజర్ న్యూస్:01ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాలలో 'ఎమర్జింగ్ మెటీరియల్స్ ఫర్ టెక్నాలజికల్ అప్లికేషన్స్' అనే అంశంపై 2025 డిసెంబరు 10, 12 తేదీల్లో జరగబోవు అంతర్జాతీయ సదస్సు వెబ్సైటు, గోడ పత్రికను కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి. వి. నాగేశ్వరరావు గురువారం ఆవిష్కరించారు. ఈ సదస్సులో పైన పేర్కొన్న అంశంలో పరిశోధనలు చేస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు , కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారన్నారు. ఈ గోడపత్రిక ఆవిష్కరణలో సదస్సు చైర్ వ్యవహరిస్తున్న ఐతమ్ డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావు, కో–చైర్ ఎ.సంతోష్కుమార్, కన్వీనర్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, డీన్ డాక్టర్ బి.వి.రమణ, ఆరెన్డీ డీన్ డాక్టర్ డి.శ్రీరాములు, కో–కన్వీనర్లు డాక్టర్ ఎం.వి.రత్నమణి, డాక్టర్ ఎం.రమణయ్య, డాక్టర్ ఎం.జయంతిరావు, డాక్టర్ టి. నరేష్ అసోసియేట్



డీన్ డాక్టర్ కె.వేణుగోపాల్, డీన్ డాక్టర్ డి.విష్ణుమూర్తి, హెచ్బిడిలు డాక్టర్ డి. విజయ్కుమార్, డాక్టర్ వి.అశోక్కుమార్, డాక్టర్ వై.రమేష్, డాక్టర్ ఎం.వి.వి.చంద్రశేఖర్, డాక్టర్ పి.శ్రీహరి, డాక్టర్ పి.దినకర్, డాక్

## ట్రాన్స్ జెండర్ లను అన్ని వృత్తి రంగాలలో ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత.

టిడిపి యువ నాయకులు గంటా రవితేజ.
5 వ వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత.



మధురవాడ: మేజర్ న్యూస్ మే,1 మరిక వలస'నీ తోడు సొసైటీ' ఆధ్వర్యంలోట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీ కోసంస్థిరమైన జీవనోపాధి కేంద్రం ను గురువారం భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు కుమారుడు టిడిపి యువ నాయకులు గంటా రవితేజ మరియు 5వ వార్డు కార్పొరేటర్ మొల్లి హేమలత ప్రారంభించారు. ఈ సందర్భంగా రవితేజ మాట్లాడుతూ మధురవాడ పరిసర ప్రాంతాలలో గల ట్రాన్స్ జెండర్ కు కుట్టు మిషన్లు తో శిక్షణ ఉండి కుట్టు పని ద్వారా తమ కాళ్ళపై తాము నిలబడడానికి తద్వారా జీవన భృతి పొందడానికి నీ తోడు సొసైటీ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. అనంతరం వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత మాట్లాడుతూ.. ట్రాన్స్ జెండర్ల అభ్యున్నతికై నీ తోడు సొసైటీ చేస్తున్న సేవలు అమోఘమని, తమ కాలపై తాము నిలబడి జీవనం సాగించే విధంగా తోడ్పాటు అందిస్తున్న నీ తోడు సొసైటీ సభ్యులను ఆమె అభినందించారు.

## కలిగొట్ల సిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్ర ం



భీమునిపట్నం, మే 01, మేజర్ న్యూస్ : కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ వారి సేవా కార్యక్రమంలో భాగంగా , వేసవిఉపసమనం పొందెందుకు చలివేంద్రం (మజ్జిగ )గురువారం, స్థానిక చిన్నబజార్,డచ్ రోడ్ నందు, భీమిలి ఎస్.ఐ. హరీష్ చేతుల మీదుగా ప్రారంభించ బడినదని, ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ తెలియ జేశారు. ఈ కార్య క్రమం వేసవి అంతా ఉంటుందని శ్రీరామ్ తెలిపారు. ఫౌండేషన్ సభ్యులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పోరాటలతో హక్కుల పరిరక్షణ



కొత్తూరు మే 01(మేజర్ న్యూస్ ) కార్మికుల హక్కులు పోరాటలతోనే పరిరక్షణ కు సాధ్యమౌతుందని మే డే సందర్బంగా పలువురు కార్మిక నేతలు స్పష్టం చేశాం. సిఐటియు ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవం నిర్వహించారు. స్థానిక ఆర్టీసీ కంప్లెక్స్ సమీపంలోసిటు జెండా ఎగుర వేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాదరావు మాట్లాడుతూ కా.ర్మిక,కర్షక,ఉద్యోగ, ఉపాధ్యాయు లు పోరాటలతో సాధించుకొన్న హక్కులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హరించి వేస్తున్నాయని అన్నారు. మేడే స్ఫూర్తి తో సమస్యల సాధన కోసం ఐక్య పోరాటలకు సిద్ధం కావాలని ఈ సందర్బంగా సిర్ల పిలుపు నిచ్చారు.స్కీం వర్కర్లకు కనీస వేతనం ఇవ్వాలని,భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు పునరుద్దరించాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రతీ రంగంలో ఎనిమిది గంటల పని దినాలు సరిగ్గా అమలు జరగడం లేదని యు టి యఫ్ రాష్ట్ర కౌన్సిలర్ దండు ప్రకాశరావు అన్నారు.

## ఈసారైనా అమరావతి రాజధాని నిర్మాణం జరిగేనా ? లేక మట్టేనా ?

### నగర కాంగ్రెస్ అధ్యక్షులు ఏ వీ వర్మ రాజు




విశాఖపట్నం:అమరావతి రాజధాని నిర్మాణం పై కూటమి నాయకుల ఆహ్వానం మేరకు ఆంధ్రప్రదేశ్ అమరావతి కి రేపు విచ్చేస్తునప్రధాని నరేంద్ర మోడీ పై ప్రశ్నల వర్షం కురిపించారు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఏ వీ వర్మరాఈసారైనా అమరావతి కట్టేనా ? లేక మళ్ళీ మట్టేనా ? అంటూ ఆయన ఎద్దేవ చేశారు అయ్యా మీరు 10 ఏళ్ల క్రితం మట్టి తెచ్చి మా ఆంధ్రుల నోట్లో కొట్టి వెళ్ళారు. మా ఆంధ్రుల ఆశల మీద నీళ్ళు చల్లి వెళ్ళారు– ఇప్పుడు రాజధాని పునఃశంకుస్థాపనకు వస్తున్న మోడీ గారికి ఏ పి కాంగ్రెస్ అధ్యక్షురాలు వై ఎస్ షర్మిల ఆదేశానుసారం ఆమె తరుపున ఇదే అమరావతి మట్టిని బహుమతిగా పంపిస్తున్నాం. ఈ మట్టిని చూసిన ప్రతిసారి 2015లో తొలి శంకుస్థాపనలో ఇచ్చిన హామీలు గుర్తు రావాలి.– 10 ఏళ్లుగా చేసిన మోసంపై ఆత్మ విమర్శ చేసుకోవాలి.మోడీ గారు ఈ మట్టి సాక్షిగా ప్రమాణం చేసి అమరావతిలో అడుగు పెట్టాలి. – మరోసారి ఇలాంటి మోసం చేయనని మీరు వేదిక సాక్షిగా ప్రమాణం చేయాలి.– విభజన హామీల్లో రాజధాని నిర్మాణం పూర్తిగా కేంద్రం బాధ్యత వహించాలి ఆ బాధ్యతకు కట్టుబడి ఉన్నానని, ఢిల్లీని మించిన రాజధాని కట్టిస్తా అని రాసి సంతకం పెట్టాలి. – మాకు అప్పులు వద్దు. మా భావితరాల మీద ఆ భారం వద్దు. – రాజధాని నిర్మాణం కోసం బేషరతుగా రూ.1.50 లక్షల కోట్లను 3 ఏళ్లలో కేంద్రం ఇవ్వాలి. ఈ ప్రకటన మోడీ గారు చేయాలి.అమరావతి రాజధానికి చట్టబద్ధత కల్పించాలి. అలాగే 10 ఏళ్లుగా అమలుకు నోచుకోని విభజన హామీలపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారుఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ, నగర కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం అని విశాఖ నగర కాంగ్రెస్ అధ్యక్షులు ఏ వీ వర్మ రాజు తెలిపా

## కార్మికుల హక్కులు కాలరాస్తున్న కార్పొరేట్లు !



### వారికి వత్తాసు పలుకుతున్న కేంద్ర పాలకులు !!
### సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె వి సత్యనారాయణమూర్తి

మన దేశంలో కార్పొరేట్లకు అధిపతులుగా ఉన్నవారందరూ ఈదేశ ఆర్థికాభివృద్ధిలో చాలా కృషి చేస్తున్నారని ప్రచార మధ్యమాలు ప్రచారం చేస్తున్నాయని విశాఖపట్నం హార్బర్ పోర్టు వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ గౌరవాధ్యక్షుడు, సిపిఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ జె వి సత్యనారాయణమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. 139 వ ప్రపంచ కార్మికుల దినోత్సవమైన మేడే సందర్బంగా అల్లిపురం సిపిఐ జిల్లా కార్యాలయంలో అయన ఎర్రజెండా ఎగురవేసి మాట్లాడుతూ ఇంపొసిస్ అధినేత నారాయణమూర్తి కార్మికులు 8 గంటలు పనిచేస్తే చాలదు రోజుకి కనీసం 12 గంటలు పనిచెయ్యాలనడం, ఎల్%ఉ%టి అధినేత కార్మికులు వారానికి ఒక రోజు సెలవు తీసుకొని ఉదయం నుండి సాయంత్రం వరకు భార్య కేసి చూసుకొని ఉంటారా అని అనడం దుర్మార్గపు వాఖ్యలుగా ఉన్నాయని మండి పడ్డారు. 8 గంటలు పనిదినం అనేది ఎవరో ఊరకనే ఇచ్చినది కాదని వేలాదిమంది కార్మికులు ప్రాణాలు వడ్డి సాధించుకున్న హక్కులు అని తెలిపారు. కార్మికులు రోజుకి 12 గంటలు పని చెయ్యాలని బీజేపీ రాష్టాలైన ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, గుజరాత్ లు వత్తిడి తెస్తే ఏఐటీయూసీ ఐ ఎల్ ఒ కి పిర్యాదు చేసిందని వారు భారత్ అంటే మాకు చాలా గౌరవముందని ఐనా ఇలా ఎలా చేస్తారని ప్రశ్నించిన్దని ఎలాగోలాగా అవి అమలుకు పూనుకొంటున్నదని దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల మెడపైన కత్తిపెట్టి ఎలాగైనా అమలుకు ఉపక్రమించడం అన్యాయం అని ఆవేదన చెందారు. కార్మికుల పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్లుగా మార్చి హక్కులు కాలరాయాలని చూస్తున్నారని ఈ నేపథ్యంలో మే 20 వ తేదీన దేశంలో ఉన్న అన్ని కార్మిక సంఘాలు ఐక్యంగా వీటిపై పోరాటానికి చిద్దమౌతున్నాయని వీటిలో సంఘటిత, అసంగటిత కార్మికులందరూ పాల్గొని కేంద్ర ప్రభుత్వ కార్మికు వ్యతిరేక విధానాలపై నిరసన తెలపాలని కార్మికలోకానికి పిలుపునిచ్చారు. ఈ మేడే కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మరుపిళ్ల పైడిరాజు, రాష్ట్ర సమితి సభ్యుడు పార్టీ సీనియర్ నాయకుడు సీహెచ్ రాఘవేంద్రరావు, కార్యవర్గ సభ్యులు అత్తిలి విమల, పాత్రపిల్లి చంద్రశేఖర్, నాయకులు జి కాసులరెడ్డి, నెయ్యాల నాగభూషణం, అప్పికొండ దేముడమ్మ, బొత్స పుష్పలత, నెలివాడ అప్పన్న, పి నారాయణరావు, పి ఎ రాజు, ఎ రవి, కె తిరుపతిరావు, ఎం శ్రీనివాసరావు, జి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నా

## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో 139 మేడే ఉత్సవాలు


మేడే సందర్బంగా జీవీఎంసీ గాంధీ పార్క్ వద్ద బట్టలు వ్యాపారస్తుల ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర సమితి సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణమూర్తి పాల్గొని జెండాఎగరవేసి మాట్లాడుతూ 1886 ముందు చికాకు నగరంలో కార్మికుల వెట్టి చాకిరి విముక్తి కొరకు ఎనిమిది గంటలు పని దినం కావాలని ఆనాడు పెద్ద ఎత్తున రక్త తర్పణ చేసి ప్రాణాలు అర్పించి సాధించుకున్న 8 గంటల పని దినాన్ని నేడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం స్వాతంత్రం ముందు 44 కార్మిక చట్టాలను సాధించుకున్నవి నేడు నాలుగు లేబర్ కోట్స్ తీసుకొచ్చి బడా కార్పొరేటర్ సంస్థల యజమానులకు అనుకూలంగా కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోట్స్ రద్దు చేయాలని, విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు ఆనాడు పోరాటం చేసి 32 మంది బలిదానమై సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రభుత్వ రంగంలో కొనసాగించాలని, మే 20 అసంఘటిత సంఘటితరంగ కార్మికులు వారి హక్కుల సాధన కొరకు దేశ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మె జరుగుతున్నది, ఈ సమ్మెలో అన్ని రంగాల కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శిఎం.పైడిరాజు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్. రహిమాన్ ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్. కాసుబాబు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పాత్రపల్లి చంద్రశేఖర్, భీంపల్లి రాము, సుంకర. నగేష్, శ్రీను,ఎన్. నాగభూషణ్, కె. లక్ష్మణరావు, శివాజీ అప్పారావు, తదితరులు పాల్గొన్నారు



# ఐక్యతకు నిదర్శనమే మేడే

**- శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్,**

**- శ్రీకాకుళం, మే 01, మేజర్ న్యూస్**



ఐక్యతకు నిదర్శనమే మేడే అని, మే డే ఒక చారిత్రాత్మక చైతన్య దినమని గొండు శంకర్ అన్నారు. నగరంలోని పొట్టి శ్రీరాములు మార్కెట్‌లో టీఎన్‌టియుసీ ఆధ్వర్యంలో మేడే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ చికాగోలో ఉన్న కొంత మంది ప్రాణత్యాగం చేసి ప్రపంచంలోని కార్మిక వర్గాలకు కొత్త వెలుగును ప్రసాదించిన రోజు అని పేర్కొన్నారు. ప్రజల శ్రమను రోజుల తరబడి దోచుకున్న సమయం లో మేమూ మనుషులమే...మా శక్తికి కూడా పరిమితు లుంటాయి....ఈ చాకిరీ మేం చేయలేమని పనిముట్లు కింద పడేసి ఎనిమిది గంటల పని దినం కోసం పో రాడి చివరకు ప్రాణాలను సైతం తృణ ప్రాయంగా త్యజించడం కార్మిక వర్గ పోరాట పటిమకు నిదర్శనమని పేర్కొన్నారు. 24 గంటలలో ఎనిమిది గంటలు పని, ఎనిమిది గం టలు విశ్రాంతి, ఎనిమిది గంటలు రిక్రియేషన్ అన్న పద్ధతిని కార్మికులు పోరాటం ద్వారా సాధించుకున్నారని తెలిపారు. చికాగో పోరాటం కంటే ముందే భారత దేశంలో కలక త్తాలో కార్మికులు నిర్ణీత పని గంటల కోసం హౌరా రైల్వేస్టేషన్‌లో 1862లో సమ్మె చేశారవి వివరించారు. ఇప్పటికీ దేశంలో అక్కడక్కడ ఈ శ్రమ దోపిడీ కళ్లకు గట్టినట్లు కనిపిస్తుంటుందని, వివిధ రంగాల్లో విద్యావంతులైన యువత నేడు అధిక శ్రమదోపిడీకి గు రవుతూనే ఉన్నారని పేర్కొన్నారు. కార్మిక హక్కులకోసం పోరాడి విజయం సాధించిన రోజు మే 1న కార్మికులు పండగ రోజు అని పేర్కొన్నారు. కార్మికులు హక్కులను కాపాడే కార్యక్రమం కూటమి ప్రభుత్వం మన నవ్యంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపడుతున్నారన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కారం కూటమి ప్రభుత్వం లక్ష్యం అని ఎమ్మెల్యే గొండు శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణాధ్యక్షులు మాదారపు వెంకటేష్, మాజీ పట్టణాధ్యక్షులు పొట్నూరు వెంకటరమణ, మార్కెట్ కమిటీ అధ్యక్షులు కోరాడ హరగోపాల్, కార్మిక నాయకులు, కార్మిక సోదరులు, కూటమి నాయకులు పాల్గొన్నారు

## ప్రతి పేదవాని కళ్ళల్లో ఆనందం



గార, మే 01, మేజర్ న్యూస్ : ప్రతి పేదవానికి పింఛన్ సకాలంలో అందిస్తున్నామని అందుకునేటప్పుడు ఆ పేదవాడు ఆనందం హద్దులు లేవని శాసనసభ్యులు గొండు శంకర్ అన్నారు. గార మండలం కళింగపట్నం పంచాయతీ కె మత్స్యలేసం గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కచ్చితంగా కూటమి ఇచ్చిన హామీ మేరకు ఒకటో తేదీని వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు అన్ని వర్గాల వారికి ఆసరాగా పింఛన్ల పంపిణీ ఓ జాతర్ల సాగుతుందని తెలిపారు. ఆర్థిక స్వావలంబన అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన ఈ పింఛన్ల పథకం అందరికీ సంతోషం కలిగిస్తుందని వారి బ్రతుకుతెరువు కోసం ఎంతో ఉపయోగకరంగా మారిందని పింఛన్ అందగానే వారి ఆనందానికి హద్దులు లేవని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను గుర్తించి ఎవరికి అన్యాయం జరగకుండా అన్ని చర్యలు తీసుకొని సకాలంలో ఈ పంపిణీ కార్యక్రమాన్ని పండగ వాతావరణం నిర్వహిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నా

## ఎచ్చెర్ల పోలీసు స్టేషను ను అకస్మిక తనిఖీ చేపట్టిన..జిల్లా ఎస్పి కెవి మహేశ్వర రెడ్డి



శ్రీకాకుళం/,ఎచ్చెర్ల మే 01. ఎచ్చెర్ల పోలీసు స్టేషను ను ఎస్పీ కె.వి మహేశ్వర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, స్టేషన్లో నిర్వహిస్తున్న ముఖ్యమైన రికార్డులు, కేసు ఫైలు దర్యాప్తు పెండింగ్ ఉన్న ముఖ్యమైన కేసులు, నాన్ బెయిల్ బుల్ వారెంట్ ల వివరాలు పై ఆరా తీసి పెండింగ్ నకు గల కారణాలు పై వివరణ అడిగారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పోలీస్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలు సందర్శన చేసి, గ్రామాల్లో అల్లర్లు,ఘర్షణలు సృష్టించిన వారిపై ప్రత్యేక నిఘా వుంచాలన్నారు.గ్రామస్తులతో మమేకమై గ్రామాల్లో శాంతియుత వాతావరణ నెలకొనేల చర్యలు చేపట్టాలన్నారు.రాత్రి సమయంలో నిర్వహించి గస్తీ విధులు గురించి ఆరా తీసి పకడ్బందీగా బీట్ వ్యవస్థను పటిష్టంగా అమలు చేసి ప్రతి బీట్ పాయింట్ సందర్శించి నేరాలు నియంత్రణకు కృషి చేయాలని అన్నారు.రహదారి ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ప్రతిరోజు ఉదయం,సాయంత్రం విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా వాహనాలు తనిఖీలు చేపట్టి అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో అరికట్టాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, అసాంఘిక కార్యకలాపాలకు అవకాశాలు లేకుండా నిఘా పెంచాలని పేకాట శిబిరాలు పై నిరంతరం దాడులు చేపట్టాలన్నారు. సంకల్పం కార్యక్రమం లో భాగంగా ప్రతిరోజు గ్రామాలలో సందర్శించి మహిళలు చిన్నారుల సంబంధిత నేరాలు,మాదక ద్రవ్యాలు నియంత్రణ,సైబర్ నేరాలు,రోడ్డు ప్రమాదాలు,శక్తి యాప్ పై విస్తృత స్థాయిలో గ్రామీణ ప్రజానీకానికి అవగాహన కల్పించాలని పలు అంశాలపై జిల్లా ఎస్పీ దిశ నిర్దేశాలు చేశారు

## కార్మికులు ఐక్యతగా ఉంటే మనుగడ



ఆమదాలవలస, మే1, మేజర్ న్యూస్

కార్మికులంతా ఐక్యతతో ఉంటేనే చట్ట పరంగా కార్మికులకు అందవలసిన సంక్షేమ పథకాలు అందుతాయని జిల్లా కార్మిక సంఘాల అధ్యక్షుడు చాపర రమేష్ పిలుపునిచ్చారు. మే డే సందర్భంగా పాతినవానివీధిలో ఉన్న కామ్రేడ్ చాపర అప్పారావు భవనం వద్ద, కార్మిక జెండాను గురువారం ఎగురవేసి, మే డేను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా జరిగే కార్మిక దినోత్సవం రోజున కార్మికులంతా మరింత ఐక్యంగా పోరాటాలు ,ఉద్యమాలు, సాగించాలని ఆయన కోరారు. జిల్లాలో అనేకమంది కార్మికులు దుర్భర పరిస్థితులను అనుభవిస్తున్నారని, వీరిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. జిల్లాలో గల అనేక కర్మాగారాల్లో, పూర్తిగా కాంట్రాక్టర్, ఔట్సోర్సింగ్ కార్మికులతో, భారీ యంత్రాల వద్ద పనిచేస్తున్నారు తప్ప, ఆయా యాజమాన్యాలు రెగ్యులర్ కార్మికులను, నియామకాలు చేపట్టడం లేదని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక రంగంపై, దుర్మార్గపు చర్యలు చేపడుతుంది తప్ప, వీరి సంక్షేమ పథకాలు చట్టాలను పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ సరళీకృత ఆర్థిక విధానాలు, కార్మిక వర్గాన్ని మరింత దెబ్బతీస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రోజురోజుకీ కార్మిక వర్గాలపై, ధనిక వ్యాపార వర్గాల దోపిడీ పెరుగుతుందని ఆయన అన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి, కార్మిక చట్టాలను, సంక్షేమ పథకాలను, ప్రభుత్వం విధిగా అమలు చేయాలని, ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో, జిల్లా విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు, టీ. ధనుంజయరావు, మరియు ,జూట్ కార్మికులు, మంగం అప్పారావు. వెలమల విష్ణు. వాడాడ రమణమూర్తి .గ్యాస్ కార్మికులు సత్యనారాయణ పంతులు, పొట్నూరు రమణ, కోటి, శ్రీనివాస్, మేటికోటి ప్రసాదరావు, కార్మిక జెండాను ఎగరవేశారు. అనంతరం కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి, అంటూ, పలు నినాదాలు చేపట్టారు

## వెంకటేశ్వర స్వామి దేవాలయం కి ఎమ్మెల్యే భూమి పూజ



గార, మే 01, మేజర్ న్యూస్: సనాతన సాంప్రదాయంలో దేవాలయాలు ఎంతో అవసరమని ప్రతి గ్రామంలో దేవాలయం ఉండాలని శాసనసభ్యులు గొండు శంకర్ తెలిపారు. కళింగపట్నం పంచాయతీ కె మత్స్యలేసం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి భూమి పూజ నిర్వహించారు. వేద పండితులు వేదమంత్రాలు మంగళ వాయిద్య నడుమ అర్చక బృందం ఆధ్వర్యంలో ఈ భూమి పూజ కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కలియుగ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు రాష్ట్రంపై చల్లగా ఉండాలని ఆయన ఆశీస్సులతో కూటమి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు అందించనున్నామని, రాష్ట్రం సుభిక్షంగా సంతోషంగా ఉండాలని ఆ స్వామివారి కోరుకుంటున్నామని తెలిపారు. దేవాలయాలను పరిరక్షించుకునే బాధ్యత ప్రతి పౌరులపై ఉందని దేవాలయాలు ఉంటే ఆ గ్రామం అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందని సుభిక్షంగా ఉంటుందని సుఖసంతోషాలు అష్టైశ్వర్యాలతో ఉంటారని అందువల్ల దేవాలయాలు ఏర్పాటు చేసుకోవడానికి అందరూ కృషి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమానికి స్థానికులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు

## ప్రధాని శంఖుస్థాపన తరలిన కొత్తూరు నేతలు.

కొత్తూరు మే01(మేజర్ న్యూస్ ) అమరావతి రాజధానికి ప్రధాని శంఖు స్థాపన కార్యక్రమానికి కొత్తూరు మండలం నుండి గ్రామస్తులు తరలి వెళ్ళేరు. ఈ కార్యక్రమానికి తరలి వెళ్తున్న వాహనాలకు మండల పరిషత్ నేత యల్ తులసీ ప్రసాదరావు జండా ఊపి ప్రారంభించారు. మండల పరిషత్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో లోతుగెడ్డ మాట్లాడుతూ 49 వేల కోట్ల రూపాయలు వ్యయం తో చేపట్టనున్న రాజధాని పనులకు ప్రధాని శంఖు స్థాపన చేయనున్నట్లు వెల్లడించారు.హైకోర్టు , సచివాలయం, అసెంబ్లీ, న్యాయమూర్తులు నివాస భవనాలు,ఎమ్మెల్యే, మంత్రులు,అధికారుల గృహ సముదాయాలకు శంఖు స్థాపన చేయనున్నారని అన్నారు. కార్యక్రమం లో మాతల గాంధీ, యల్ లక్ష్మీనారాయణ నాయుడు,యంపిడిఓ నీరజ, కార్యాలయం పర్యవేక్షకులు బి వి యస్ ప్రసాదరావు, రేగేటి కన్నయ్య స్వామి, పడాల వెంకట కృష్ణ, వెలుగు ఎ పి యం లలిత, చింతాడ కోటేశ్వర రావు, ముగితి కృష్ణ, వెలుగు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 8న జిల్లా గొర్రెల పెంపకం దారుల
# సహకార యూనియన్ ఎన్నికలు

**ఎన్నికల అధికారి డాక్టర్ రామమోహన్ రావు**

శ్రీకాకుళం,మే,01, మేజర్ న్యూస్: ఈ నెల 8వ తేదీన గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ ఎన్నికలు జరుగుతాయని జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ లిమిటెడ్ శ్రీకాకుళం ఎన్నికల అధికారి డాక్టర్ పి. రామమోహన్ రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ లిమిటెడ్, శ్రీకాకుళం. (రిజిస్టర్ నెం. 01/%ూాసూ%/1995) యొక్క పాలకవర్గ సభ్యులను/ఆఫీస్ బేరర్లను ఎన్నుకోనున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికలు ఈ నెల 8వ తేదీన ఉదయం 10 గంటల నుండి పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో సంయుక్త సంచాలకులు, సమావేశ మందిరం, అంబేద్కర్ జంక్షన్ దరి, వెటర్నరీ పాలిక్లినిక్ ప్రాంగణం ఎన్నికలు రూలు 22( బి ) చేతులు పైకెత్తి చూపే పద్ధతిలో నిర్వహించబడునని ఆయన ఆ ప్రకటనలో వివరించారు. జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ వారు ప్రకటించిన ఎన్నికల ఉత్తర్వులను, ఎన్నికల అధికారి ప్రకటించిన ఎన్నికల నోటీసును మరియు ఓటర్ల జాబితాను, సంయుక్త సంచాలకులు, పశు సంవర్ధక శాఖ, శ్రీకాకుళం వారి కార్యాలయము వద్ద గల జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ లిమిటెడ్, వారి కార్యాలయం నోటీసు బోర్డులో ప్రకటించడమైనదని, ఓటింగ్ అర్హత గల శ్రీకాకుళం జిల్లాలోని ప్రాథమిక గొర్రెల, మేకల పెంపకం దారుల సహకార సంఘాల అధ్యక్షులు అందరికీ తెలియజేయడమైనది ఆ ప్రకటనలో తెలిపారు.

## భూ సమస్యలు పరిష్కారానికి అధిక ప్రాధాన్యం.



కొత్తూరు మే 01(మేజర్ న్యూస్) మండలంలో భూ సమస్యలు పరిష్కారానికి సిబ్బంది సహాయం తో,అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరిస్తామని తహసీల్దార్ కోప్పల బాలకృష్ణ అన్నారు. తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఏర్పాటు చేసిన మీడియా సమావేశం ఆయన ఈ విధంగా అన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ నమ్మకం తో తనకు కొత్తూరుకు బదిలీ చేశారని , అధికారుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా సమస్యలు పరిష్కారం చేస్తానన్నారు. మండలం లో ఏమైనా సమస్యలు మీడియా దృష్టికి వస్తే, ఆ సమస్యలు తన దృష్టికి తీసుకొని వస్తే తన పరిధి తగిన చర్యలు చేపడతామని అన్నారు. కర్లెమ్మ రెవిన్యూ పరిధి లో జరిగిన అక్రమాలు పరిష్కారం చేయడానికి కృషి చేస్తానన్నారు. గతంలో డెప్యూటీ తహసీల్దార్ గా పనిచేశానని, మండల భౌగోళిక పరిస్థితుల పై అవగాహన ఉందన్నారు

## వీధి దీపాలను పరిశీలించిన కార్పొరేటర్ కెల్లా



ఆరిలోవ, మే 1, మేజర్ న్యూస్
జీవీఎంసీ 13వ వార్డు పరిధిలో సిబిడి ఆఫీస్ దగ్గర గల హుదూద్ ఇళ్ల వీధి దీపాల సమస్యలపై స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ స్ట్రీట్ లైట్ ఏ ఈ తో మాట్లాడి కొత్త వీధి దీపాలు వేయించినట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు రమణమూర్తి, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి" సిలంబం" పోటీలలో 38 బంగారు పథకాలు..

**- శ్రీకృష్ణ మార్షల్ ఆర్ట్స్ సిలంబం కోచింగ్ సెంటర్ విద్యార్థుల ప్రతిభ..**

**- అభినందించిన కోచ్ ఆవాల చిన్న, తల్లిదండ్రులు..**

నరసన్నపేట మే 1 మేజర్ న్యూస్: నరసన్నపేటలోని శ్రీకృష్ణ మార్షల్ ఆర్ట్స్ సిలంబం కోచింగ్ సెంటర్ విద్యార్థులు రాష్ట్రస్థాయి సిలంబం ఛాంపియన్షిప్ 2025 పోటీలలో ఓవరాల్ ఛాంపియన్షిప్ లో రాష్ట్ర స్థాయి రెండవ స్థానాన్ని సాధించారని కోచ్ ఆవాల చిన్న తెలియజేశారు. ఏలూరు జిల్లా కలిదిండి గ్రామంలో ఎస్వీఆర్కే ఇండియా ట్రెడిషనల్ మార్షల్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సిలంబం ఛాంపియన్షిప్ 2025 పోటీలలో నరసన్నపేట పట్టణంలోని శ్రీకృష్ణ మార్షల్ ఆర్ట్స్ సిలంబం (కర్రసాం) కోచింగ్ సెంటర్ (బొడ్డవలస) విద్యార్థులు 38 మంది విద్యార్థులకు ప్రథమ స్థానంలో గోల్డ్ మెడల్స్, 16 మంది విద్యార్థులకు ద్వితీయ స్థానంలో రజిత పథకాలు, 22 మంది విద్యార్థులకు తృతీయ స్థానంలో కాంస్య పథకాలు సాధించారు. ఈ సందర్భంగా స్థానిక బొడ్డవలసలోని శ్రీకృష్ణ మార్షల్ ఆర్ట్స్ సిలంబం కోచింగ్ సెంటర్ వద్ద విద్యార్థులను అభినందించిన తంగుడు శ్రీధర్ మరియు సోదరులు, టేకి సుధీర్ మాస్టర్, సిలంబం కోచ్ ఆవాల చిన్న, విద్యార్థుల తల్లిదండ్రులు.



విద్యార్థుల తల్లిదండ్రులు స్థానికులు విద్యార్థులను అభినందిస్తూ ఆనందం వ్యక్తం చేశారు. కోచ్ ఆవాల చిన్న మాట్లాడుతూ నరసన్నపేట పట్టణంలో సిలంబం కోచింగ్ ను విద్యార్థులకు అందించడం జరుగుతుందని, పురాతనమైన క్రీడా విన్యాసాలను విద్యార్థులకు తర్ఫీద్ ఇవ్వడం జరుగుతుందని సమీప ప్రాంత విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

# ఘనంగా మేడే ఉత్సవాలు



ఆనందపురం మే1 మేజర్ న్యూస్
ఆనందపురం మండలంలోని పలుచోట్ల కార్మిక దినోత్సవ సందర్భంగా మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారుఇద్వా , మిడ్డి మిల్స్,మూఠా కార్మికులు పాల్గొని ఆనందపురం కూడలిలో జండా ఎగరవేశారు మే డే వర్ధిల్లాలి, ప్రపంచ కార్మికులారా ఏకం కండి, అంటూ కార్మికులు నినాదాలు చేసారు. ఈ సందర్భంగా ఐద్వా నాయకురాలు కె .నాగరాణి, వీరన్న మాట్లాడారు. రాబోయే కాలం లో కార్మిక కోడ్ లకు వ్యతిరేకంగా 8 గంటల పని హక్కు కోసం కార్మిక పోరాటాలకు సిద్ధం కావాలన్నారు.దోపిడీ రహిత సమాజం కోసం మే డే స్ఫూర్తితో కార్మికులు పోరాడాలన్నారు. వేములవలస పూల మార్కెట్లో ప్రముఖ వ్యాపారవేత్త పతివాడ గోపాల రావు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ని శంకర్, లక్ష్మి ,నాగరాణి ,కృష్ణ చారి పాల్గొన్నారుఅనందపురం బ్రిడ్జి కింద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కె .అప్పల రాము జెండా ఆవిష్కరించారు. బొడ్డపాలెం కామ్రేడ్ రమేష్ భవనం వద్ద ప్రముఖ ఆయుర్వేద నిపుణులు వీరన్న జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలోమూఠా కార్మికులు శివశంకర్, అప్పలరాము, శరథచంద్ర, అప్పలనాయుడు, అప్పారావు, కృష్ణ చారి,మిడ్డి మిల్స్ కార్మికురాలు ఓ. ప్రమీల, బొడ్డపాలెం గ్రామం లో కె.కృష్ణ, శంకర్, రమణ, అమ్మాజీ, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నేడువిద్యుత్ అంతరాయం

ఆనందపురం మే1 మేజర్ న్యూస్



ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జోన్ 3 పోలాకి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు అనంతపురం 11 కేవీ మండల కేంద్రంలో హెడ్ క్వార్టర్ మెయింటినెన్స్ కొరకు శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు మండలంలో వేములవలస అనంతపురం ఎస్సీ బీసీ కాలనీ బీచ్ కల్లాల్ రోడ్ సత్య కల్యాణి అపార్ట్మెంట్ తదితర ప్రాంతాలకు గృహ వినియోగదారులకు పారిశ్రామిక వినియోగదారులకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ ఏఈ మండల. అప్పలనాయుడు తెలిపారు.

## ప్రకృతి విపత్తు వలన జరిగిన
# ప్రమాదంపై రాజకీయమా

**టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు**



భీమునిపట్నం, మే 01, మేజర్ న్యూస్: ఉత్తరాంధ్ర జిల్లాల్లో మంగళవారం కురిసిన భారీ వర్షాలకు, ఈదురు గాలులకు గోడకూలి పలువురు మరణించిన ఘటనలో పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డి నీచ రాజకీయాలు చేస్తున్నారని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గంటా నూకరాజు మీడియాతో మాట్లాడారు. అనుకోకుండా జరిగిన పకృతి విపత్తు వలన 7గురు వ్యక్తులు అక్కడికక్కడే మరణిస్తే మానవతా దృక్పదంతో స్పందించి ఆదుకోవలసింది పోయి రాజకీయ లబ్ధికోసం అధికార పార్టీపై విమర్శలు చేయడం మానుకోవాలని అన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే సంఘటనా స్థలానికి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అధికారులతో కలసి వెళ్లి ప్రమాదంలో మరణించిన, గాయపడిన కుటుంబాలకు అండగా ఉండి సహాయక చర్యలు చేపట్టారని అన్నారు. మెరుగైన వైద్యం చేయించే విధంగా తక్షణమే అధికారులకు ఆదేశాలు జారీ చేశారని అన్నారు. మరణించిన కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి 25 లక్షలు తక్షణ సాయం అందించారని అన్నారు. ఇలాంటి సమయంలో మానవతా దృక్పదంతో భాధిత కుటుంబాలను ఆదుకోవలసింది పోయి నీచ, నికృష్ట రాజకీయాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఎన్నికల్లో ఓడిన తర్వాత బెంగళూరుకే పరిమితమయ్యారని అన్నారు. గత ఐదేళ్ల పాలనలో ఎన్నో దుర్ఘటనలు జరిగినా ఏనాడు తాడేపల్లి ప్యాలస్ ను విడిచిపెట్టి బయటకు రాలేదని, కానీ నేడు ఆ లెగ్ బయటపెడితే చాలు రాష్ట్రంలో ఏదో ఒక అలజడి సృష్టిస్తున్నారని అన్నారు. జగన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా కచ్చులూరు బోటు ప్రమాదంలో 47 మంది, రుయా ఆసుపత్రిలో ఆక్సిజన్ అందక 11 మంది, విశాఖలో ఎల్ జి పాలిమర్స్ ఘటనలో 12 మంది, జంగారెడ్డి గూడెంలో నాటుసారా తాగి 46 మంది, ప్రకాశం జిల్లా పామూరులో శానిటైజర్ తాగి 13 మంది, అన్నమయ్య డ్యామ్ ఘటనలో 37 మంది, విశాఖలో క్రెన్ కుప్పకూలి 11 మంది చనిపోతే ఎన్నిసార్లు పరామర్శకు వచ్చి భాధితులకు అండగా ఉన్నారో సమాధానం చెప్పాలని గంటా నూకరాజు డిమాండ్ చేసారు. అప్పుడు జరిగిన సంఘటనలకు ఎందుకు బాధ్యత వహించలేదని ప్రశ్నించారు. తుపానులు, వరదలు వచ్చినా కనీసం స్పందించలేదని అన్నారు. 2022 లో వచ్చిన తుపానులు, వరదలు కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారికి ఒక్కొక్కరికి కోటి రూపాయలు పరిహారం ఇస్తామని హామీ ఇచ్చారు. అవి ఎక్కడ ఇచ్చారో మీకు తెలుసా..? అని అడిగారు. వచ్చే ఎన్నికల్లో గెలిస్తే 70 లక్షల పరిహారం అందిస్తామని కాకమ్మ కబుర్లు చెబితే నమ్మే స్థితిలో ప్రజలు లేరని అన్నారు. సింహాద్రి అప్పన్న చందనోత్సవం సమయంలో అనుకోకుండా జరిగిన సంఘటనపై వికృత చేష్టలకు పోవొద్దని అన్నారు. మానవత్వం ఉంటే బాధితులకు అండగా ఉండండి లేదంటే సహాయక చర్యల్లో పాల్గొని సేవలు అందిస్తున్న వారిని అభినందించండి అని గంటా నూకరాజు అన్నారు.

# మేడే స్ఫూర్తితో కార్మిక హక్కుల రక్షణకై ఉద్యమిద్దాం

**మే 20 అఖిల భారత సమ్మెను విజయవంతం చేయండి**
**మేడే సభలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగరావు పిలుపు**

మేడే స్ఫూర్తితో కార్మిక హక్కుల రక్షణకోసం ఉద్యమానికి కార్మికవర్గం సిద్ధం కావాలని, అందుకు మే20న అఖిల భారత సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నురసింగరావు పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా గురువారం దొండపర్తి రైల్వే డి.ఆర్.ఎం ఆఫీస్ వద్ద నుండి ఆశీలమెట్ట వరకు సిఐటియు విశాఖ జిల్లా కమిటీ భారీ ప్రదర్శన చేపట్టింది. ఈ ప్రదర్శనలో నర్సింగరావు పాల్గొని మాట్లాడుతూ గత 140 ఏళ్ళ క్రితం 8 గంటల పనిదినం కోసం చికాగోనగరంలో కార్మికవర్గం చేసిన వీరోచితపోరాటంలో తమ ప్రాణాలను సైతం త్యాగం చేసి 8 గంటల పనిదినాన్ని సాధించి పెట్టినట్లు తెలిపారు. మేడే చరిత్రను కార్మికులకు వివరించారు. పోరాడిసాధించిన కార్మిక హక్కులను, చట్టాలను కేంద్ర బిజెపి ప్రభుత్వం పెద్దఎత్తున దాడికి దిగిందన్నారు. పారిశ్రామిక వివాదాల చట్టం నుండి కార్మికునికి యూనియన్ పెట్టే హక్కు వరకు సుమారు 29 కార్మికచట్టాలను 4 లేబర్‌కోడ్లుగా మార్చి యజమానులకు ఊడిగం చేస్తోందని విమర్శించారు. ఎల్ అండ్ టి సంస్థ యజమాని 16 గంటలు పనిచేయాలని చెప్పడం దీనికి నిదర్శనమన్నారు. దేశంలో ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టడంతో పాటు పర్మినెంట్, కాంట్రాక్ట్ కార్మికుల ఉపాధికి పెద్దఎత్తున గండిగొడుతున్నారన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మికులను అన్యాయంగా తొలగించడానికి పూనుకుందని గుర్తుచేసారు. కార్మిక చట్టాలున్నా బిల్డింగ్, ఆటో, ముఠా, తోపుడుబండ్లు వంటి అనేక మంది అసంఘటితరంగ కార్మికులకు నేడు ఈ చట్టాలు వర్తించడం లేదన్నారు. నేడు కార్మికచట్టాలు రద్దుచేసి లేబర్ కోడ్స్ అమలు అయితే ఉన్న హక్కులను కూడా హరించుకుపోతాయన్నారు. ఈ నేపధ్యంలో మే డే స్ఫూర్తితో మే20న లేబర్ కోడ్స్ రద్దుచేసే విధంగా సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి.కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం మోడీ విధానాలనే అమలు చేస్తుందన్నారు. అందులో




బాగానే స్కీం వర్కర్స్ అయినా ఆశ అంగన్వాడి మధ్యాహ్నం భోజనం పథకం వివో ఆర్పి లకు యాపల ద్వారా పని భారాన్ని విపరీతంగా పెంచుతూ వేతనాలు మాత్రం పెంచకుండా వీరితో వెట్టి చాకిరీ వీరందని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ రాష్ట్రంలో గత 15 సంవత్సరాల నుండి కనీస వేతనాల జీవోలను సవరించటం లేదు అని దీనివల్ల కార్మికులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయారని ఎప్పటికైనా కనీస వేతనాలజీవోని సవరించి కనీస వేతనం నెలకు 26000 తక్కువ లేకుండా చెల్లించే విధంగా జీవోలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వివిధ ప్రభుత్వ శాఖలలో పని చేస్తున్నటువంటి ఆప్కాస్ కార్మికుల అందరికీ ఆప్కాస్ రద్దు చేస్తామని తిరిగి పాత కాంట్రాక్ట్ పద్ధతిని ప్రవేశపడతామని చెప్పడం దుర్మార్గమన్నారు ఆప్కాస్ రద్దు చేస్తే వారందరినీ డిపార్ట్మెంట్లో పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో %ఎఱబ% జిల్లా కార్యదర్శి పి.మణి, జిల్లా ఆఫీస్ బేరర్స్ పి.వెంకటరెడ్డి, ఎం.సుబ్బారావు, పి.వెంకటరావు,%జ%.కృష్ణారావు, జి.అప్పలరాజు, కె.కుమారి, టి.నూకరాజు, టి.నాయుడు, ఆర్.నాయుడు, వై.రాజు, అప్పలనాయుడు, కె.శేఖర్, ఎ.సీతాలక్ష్మి, ఎం.సిహెచ్ అప్పుడు, కె.జె.అప్పారావు,శ్రీనివాస్, ఘాన్సీ ,మల్లీశ్వరి సీతారత్నం,%జ%.నరేంద్రకుమార్, తదితరులుతో పాటు పెద్ద సంఖ్యలో వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు

## దుర్గ మాంబ పండగలో జిల్లా వైసీపీ అధ్యక్షులు అమర్నాథ్



పరవాడ మే 1 మేజర్ న్యూస్
మండలంలో గల పెదముషిడివాడ శివారు గండివానిపాలెం లో దుర్గమాంబ పండుగ మహోత్సవ సందర్భంగా మాజీ మంత్రి అనకాపల్లి జిల్లా వై.సి.పి పార్టీ అధ్యక్షులు గుడివాడ అమర్నాధ్ , పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ , రాష్ట్ర సీఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వీరి వెంట వై.సి.పి నాయకులు గండి రవి కుమార్ , మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు, పెదముషిడివాడ సర్పంచ్ పల్లా అప్పారావు నాగమణి, గొర్లివాన్నిపాలెం ఎంపీటీసీ గొర్లి వరలక్ష్మి ఎరుకు నాయుడు, వై.సి.పి నాయకులు పైల అప్పలనాయుడు, బొడ్డపు చిన్నారవు, యలమర్తి బుజ్జి, వై.సి.పి అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమించిన గౌరమ్మ చెరువులో రెవెన్యూ అధికారులు హెచ్చరిక బోర్డు ఏర్పాటు




కశింకోట, మే 1, మేజర్ న్యూస్‌బీ
మండలంలోని తాళ్లపాలెం వద్ద గల రాంకో సిమెంట్ కంపెనీ వారు కిత్తయ్య చెరువు, గౌరమ్మ చెరువులను ఆక్రమించి రోడ్లు, వంతెనలు నిర్మించారని అనకాపల్లి జిల్లా కలెక్టర్కు గొబ్బూరు గ్రామస్తులు మార్లు ఫిర్యాదులు చేసిన సంగతి తెలిసిందే. ఇటీవల గొబ్బూరుకు చెందిన బుద్ద వెంకటరమణ అనే వ్యక్తి జిల్లా కలెక్టర్లకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో మండల రెవెన్యూ అధికారులు గౌరమ్మ చెరువులో ప్రభుత్వ హెచ్చరిక బోర్డును గురువారం ఏర్పాటు చేశారు.

## కార్మికుల హక్కుల సాధనకు నిరంతర పోరాటం

### : వేచలపు కాసుబాబు.




కె కోటపాడు మే 1 (మేజర్ న్యూస్) కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడాలని చెరుకు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేచలపు కాసు బాబు అన్నారు. గురువారం మే డే సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి గొర్లే దేవుడి బాబు ఆధ్వర్యంలో మర్రివలస పాతవలస దాలివలస రామచంద్రపురం గ్రామాల్లో సిపిఐ జెండాలను ఎగరవేశారు. ఈ సందర్భంగా కాసుబాబు మాట్లాడుతూ గత 11 ఏళ్లుగా దేశాన్ని పాలిస్తున్న మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తుందని అన్నారు. దశాబ్దాలపాటు భారత కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకు వచ్చి కార్మికులకు అన్యాయం చేసిందని విమర్శించారు. ప్రస్తుతం ప్రతి రంగంలో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, స్కీం వర్కర్స్ పేరుతో ఉద్యోగ భద్రతకు తిలోదకాలు ఇచ్చి కోట్లాదిమంది కార్మికులను వీధుల పాలు చేస్తున్నారని అన్నారు. సాంకేతికత పేరుతో ఉద్యోగ భద్రత నూతన ఉద్యోగ ఉపాధి అవకాశాలకు గండి కొడుతున్నారని అన్నారు. మే డే స్ఫూర్తి తో కార్మిక వర్గం ఏకమై పని గంటలు సహా కార్మిక హక్కులను చట్టాలను సాధించుకోవలసిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి గొర్లె దేవుడు బాబు రెడ్డి అప్పలనాయుడు పొంతపల్లి రామారావు సీమునిరి సూర్యనారాయణ వర్రి అప్పారావు దమ్ము ముత్యాల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ పవర్ ఉపయోగాలపై అవగాహన సదస్సు.



నర్సీపట్నం మే 1 మేజర్ న్యూస్: నర్సీపట్నం పురపాలక సంఘం సమావేశ మందిరంలో మున్సిపల్ కమిషనర్ సురేంద్ర అధ్యక్షతన సోలార్ పవర్ ఉపయోగముపై వార్డు సెక్రటరీలతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విద్యుత్ శాఖ డీఈఈ. కె.వి త్రినాధరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి సూర్య ఘర్ సోలార్ పవర్ ఉద్దేశాన్ని వార్డు సెక్రటరీలకు మెప్మా సిబ్బందికి తెలిపారు. సబ్సిడీతో కూడిన సోలార్ విద్యుత్తు ప్రభుత్వము మంజూరు చేస్తుందని. విద్యుత్తు బిల్లును తగ్గించుకోవడానికి...విద్యుత్ ఆదా చేయడానికి ప్రభుత్వం మంచి అవకాశం కల్పించిందని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి వార్డు నుంచి కనీసం 20 మంది సోలార్ పవర్ వేసుకోవడానికి కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ మనోజ్ కుమార్. మున్సిపల్ డి ఈ కామేశ్వరరావు. వార్డు సెక్రటరీలు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామదేవత ఆలయంలో వెండి, బంగారు నగలు చోరీ



దేవరాపల్లి, మే 1, ( మేజర్ న్యూస్) : అనకాపల్లి జిల్లాలో బుధవారం అర్ధరాత్రి భారీ చోరీ జరిగింది. దేవరాపల్లి మండలంలోని కొత్తపెంట గ్రామదేవత పైడిమాంబ ఆలయంలో రూ.3 లక్షలు విలువచేసే సుమారు మూడున్నర కేజీల వెండి ఆభరణాలు, ముప్పావుతులం బంగారు ఆభరణాలు చోరీకి గురైనట్లు సర్పంచ్ రొంగలి వెంకటరావు తెలిపారు. గ్రామదేవత ఆలయంలో జరిగిన దొంగతనంపై పోలీసులకుసమాచారం ఇచ్చినట్లు ఆయన తెలిపారు. గుడితలుపులు పగలగొట్టి గుర్తు తెలియని వ్యక్తులు ఈ చోరీచేశారన్నారు.

## మహా ప్రభు మా ఊరికి రోడ్లు వేయండి సార్



అచ్చుతాపురం మే ఒకటి మేజర్ న్యూస్..అచ్చుతాపురం మండలం నరేంద్రపురం గ్రామం గత ప్రభుత్వం వైఫల్యం ప్రజలు దృష్టిలో ఫెయిల్యూర్ అవ్వడం వలన ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం జరిగింది కానీ కూటమి ప్రభుత్వం ప్రజలకి రోడ్లు విషయంలో గాని అభివృద్ధి భవనాల విషయంలో కానీ అనేక భవనాలు కార్యక్రమాలు చేస్తామని చెప్పి అధికారంలోకి రావడం జరిగింది కానీ ఇప్పటికే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు అయింది ఈ రోడ్లు ఇప్పటివరకు చెయ్యకపోవడం వలన ప్రజలు అలాగే రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు ఎప్పుడు ప్రజల కోసమే రైతుల కోసమే పని చేస్తానని అధికారులకు వచ్చిన సుందర విజయకుమార్ స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావాలని ఉద్దేశంతో పత్రిక విలేకరుల ద్వారా తెలియజేయాలని ప్రెస్ నోట్ ఇవ్వడం అయినది దీనిపట్ల సుందర విజయకుమార్ ఎమ్మెల్యే తక్షణమే చర్యలు తీసుకొని మా గ్రామం అయిన నరేంద్రపురం గ్రామం తన యొక్క నియోజకవర్గం కాబట్టి మీరు చర్యలు తీసుకోవాల్సిందిగా గ్రామ ప్రజలు కోరుచున్నారు.

## లైసెన్స్ రెన్యువల్ చేయని వెంకటేశ్వర టాకీస్ ను సీజ్ చేసిన తహసిల్దార్



రావికమతం మే1 మేజర్ న్యూస్: మండల కేంద్రం వెంకటేశ్వర టాకీస్ ను తాసిల్దార్ బి. వెంకటరమణ సీజ్ చేశారు నర్సీపట్నం ఆర్డిఓ వివి రమణ ఆదేశాల మేరకు . గురువారం ఆయన సినిమా హాలు ను తనిఖీ చేసేరు. ఈ సందర్భంగా గత ఏడాది మే నెలలో థియేటర్లో ప్రదర్శనలకు బీ.ఫామ్ గడువు ముగిసినప్పటికీ నేటికీ కూడా ఈ లైసెన్సును లీజు దారుడు పునరుద్దించుకోలేదని గుర్తించారు. ఈ కారణంగా ప్రదర్శనలు నిలిపివేయాలని ఆదేశించారు. థియేటర్ పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడంపై కూడా ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.అలాగే టాయిలెట్స్ లో దుర్వాసన, ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఖాళీ మద్యం బాటిల్లు ఎందుకు ఉన్నాయని లీజు దారుడు ను ప్రశ్నించారు. ప్రేక్షకులు బయటకు వచ్చే మార్గనికి అడ్డంగా పనికిరాని కుర్చీలు ఉంచడంపై మండిపడ్డారు. ప్రమాదం చోటుచేసుకున్న పక్షంలో మార్గానికి అడ్డంగా ఉన్న కుర్చీలు వలన ప్రమాద తీవ్రత ఎక్కువ అయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు

## ఉద్యోగాలు ఇప్పిస్తామని అమాయకులు నుంచి లక్షలరూపాయలు కాజేసిన ఇద్దరు అరెస్ట్



రావికమతం మే 1 మేజర్ న్యూస్ : ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని లక్షలాది రూపాయలు వసూలు చేసిన ఇద్దరు మోసగాళ్లను అరెస్టు చేశామని కొత్తకోట ఎస్సై ఎం శ్రీనివాస్ గురువారం తెలిపారు. కాకినాడ జిల్లా కోటనందూరుకు చెందిన కసిరెడ్డి విద్యాసాగర్ తనను ఎండిఓగా పరిచయం చేసుకొని సెక్రటేరియట్ అధికారులతో పరిచయాలు ఎక్కువగా ఉన్నాయని అమాయకులను నమ్మించి ఎమ్మార్వో పోస్టుకు 25 లక్షల రూపాయలు, వీఆర్వో పోస్టుకు 6 లక్షల రూపాయలు, ఇతర ఉద్యోగాలకు 3 లక్షల రూపాయలు ఇచ్చిన యెడల ఉద్యోగాలు ఇప్పిస్తామని పలువురిని నమ్మబలికారున్నారు . ఈ విధంగా 32 లక్ష రూపాయలు పలువురు వద్ద వసూలు చేశారని ఎస్ఐ చెప్పారు. రోజులు గడుస్తున్నా ఉద్యోగం ఇప్పించకపోవడం , ఫోన్ చేస్తే సమాధానం ఇవ్వకపోవడం తో అనుమానంతో కొత్తకోట గ్రామానికి చెందిన 6 లక్షల రూపాయలు ఇచ్చి మోసపోయిన బాధితుడు యర్రా శీను తనకు ఫిర్యాదు చేసారని చెప్పారు. కేసు నమోదు చేసి కసిరెడ్డి విద్యాసాగర్ తో పాటు అతని బంధువు కోటనందూరు గ్రామానికి చెందిన మలిచట్ల శ్రీనును అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించమని ఎస్సై ఎం శ్రీనివాస్ తెలిపారు.

## తాపీ మేస్త్రిల సంఘం ఆధ్వర్యంలో మేడే



:దేవరాపల్లి, మే 1, (మేజర్ న్యూస్) : మండలంలోని రైవాడ గ్రామంలో శ్రీ ఎరకాలమ్మ తల్లి తాపీ మేస్త్రిల సంఘం ఆధ్వర్యంలో మేడే పురస్కరించుకొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం సమావేశం ఏర్పాటు చేశారు.శ్రీ ఎరకాలమ్మ తల్లి తాపీ మేస్త్రిల సంఘం ప్రెసిడెంట్ గా గ్రామానికి చెందిన దాలిబోయిన నాగరాజు,వైస్ ప్రెసిడెంట్ గా చల్లా పెద్ద ఎరుకనాయుడు,సెక్రెటరీ గా కిష్టం అచ్చంనాయుడు ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘం బలోపేతానికి కృషి చేస్తూ, కార్మికుల సమస్యలు పరిష్కారాన్ని కృషి చేస్తామన్నారు. ప్రతినెలా ఒకటో తేదీన పనులకు సెలవు ప్రకటించుకుని, ఎరకాలమ్మ ఆలయం వద్ద సమావేశం జరుపుకుంటామని వారు తెలిపారు.

# అభివృద్ధిలో దూసుకుపోతున్న నర్సీపట్నం నియోజకవర్గం గ్రామీణ రోడ్లకు మహర్దశ.



నర్సీపట్నం , మే 1 మేజర్ న్యూస్ : గత ఐదు సంవత్సరాల కాలంలో అభివృద్ధికి నోచుకోని నర్సీపట్నం నియోజకవర్గం ఇప్పుడు స్పీకర్ అయ్యన్నపాత్రుడు చొరవ ప్రత్యేక శ్రద్ధతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో దూసుకుపోయేటట్లు అభివృద్ధి చేస్తున్నారు. గ్రామాల్లో సరైన రోడ్లు లేక ప్రజలు పడుతున్న అవస్థలను దృష్టిలో పెట్టుకొని గ్రామీణ రోడ్లకు నిధు లు మంజూరు చేయించారు. నర్సీపట్నం నియోజకవర్గ అభివృద్ధికి స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు విశేష కృషి చేస్తున్నారు. తాజాగా నర్సీ పట్నం నియోజకవర్గంలో రూ.6.55 కోట్ల విలువైన 9 రోడ్ల పనులకు ప్రభుత్వం ద్వారా అనుమతి మంజూరు చేయించారు. ఇప్పటికే స్పీకర్ అయ్యన్నపాత్రుడు నియోజకవర్గ అభివృద్ధికి 97 కోట్ల రూపాయలు తీసువచ్చారు. గురువారం నర్సీపట్నం నియోజకవర్గానికి నాబార్డ్ కింద రూ.655.00 లక్షలు విలువైన 9 రోడ్డు పనులకు పరిపాలనా అనుమతి ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ పనులు మొత్తం 20.68 కిలోమీటర్ల మేర విస్తరించి, నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంత రహదారులను మెరుగుపరచనున్నాయి. ఎస్సీ, ఎస్టీ, జనరల్ కేటగిరీలకు అనుగుణంగా పనులు మంజూరు కావడం విశేషం. మంజూరైన రోడ్ల వివరాలు ఇలా ఉన్నాయి. గొలుగొండ మండలంలో నర్సీపట్నం కాకరపాడు ఆర్ అండ్ బి రోడ్డునుంచి అమ్మపేట వరకు 1.60 కి మీ, జోగుంపేట మీదుగా సాలికమల్లవరం వరకు 2. కిమీ, చోద్యం , విప్పలపాలెం మీదుగా గాదం పాలెం వరకు 2 కిమీ, కొత్తపాలెం మీదుగా దారపాలెం వరకు 3 కిమీ, మాకవరపాలెం మండలం తాళ్లపాలెం%-%జడ్.గంగవరం వరకు 1.60 కిమీ, నర్సీపట్నం మండలం వేములపూడి నుండి పెద్దఉప్పరగూడెం వరకు 1.60 కిమీ, కృష్ణాపురం నుండి వేములపూడి వయా బుచ్చన్నపాలెం 3.68 కిమీ రోడ్డు పునరుద్ధరణ, నాతవరం మండలం పీకేగూడెం నుండి లక్ష్మీపురం వరకు 1.60 కిమీ, తాండవ జంక్షన్ (డి.ఎర్రవరం) నుండి కురువాడ వరకు %-% వూటమల్ల, మాదవనగరం మీదుగా 3.00 కిమీ మొత్తం తొమ్మిది రోడ్లు మంజూరైన వాటిలో ఉన్నాయి. ఈ రోడ్డు నిర్మాణాలు పూర్తయితే, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు రవాణా సౌకర్యాలు మెరుగవుతాయి. ఈ అభివృద్ధి పనులకు ప్రోత్సాహం ఇచ్చిన స్పీకర్ అయ్యన్నపాత్రుడుకు నియోజకవర్గ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## లైబ్రరీలో వేసవి శిక్షణ విద్య శిబరాలు



అచ్చుతాపురం మే 1 మేజర్ న్యూస్.. అచ్యుతాపురం శాఖ గ్రంథాలయంలో విజ్ఞాన వేసవి శిబిరంలో భాగంగా నేటికీ నాలుగవ రోజు గురువారం హాజరైన విద్యార్థులు కు రిసోర్స్ పర్సన్ గా కె. లోవ కుమార్ బిఎస్సీ స్టూడెంట్స్ రామాయణము నుండికొన్ని ముఖ్య సంఘటనలు కథల్లో ఉన్న నీతి వాక్యాలను వివరించడం జరిగింది అంతేగాకుండా రామాయణం భారతంలో ఉన్న నీతి పదాలను పిల్లలకు వివరిస్తూ చెప్పడం జరిగింది ఈ కార్యక్రమం కి వచ్చిన విద్యార్థులకు స్థానిక లైబ్రరీ అధికారి డి కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతిరోజు కూడా మీ తోటి పిల్లల్ని తీసుకుని అచ్యుతాపురం శాఖ గ్రంథాలయంలో ఉచిత విద్యా శిక్షణ జరుగుతుంది అని చెప్పి తోటి పిల్లల్ని కూడా తీసుకురమ్మని ఆయన వివరించారు

## ఘనంగా ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలు



దేవరాపల్లి, మే 1, (మేజర్ న్యూస్) : ప్రపంచ కార్మిక దినోత్సవం (మేడే) వేడుకలను సిఐటియు అద్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాలుగు రోడ్లు కూడలిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జై భీమ్ భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షులు అద్యక్షులు పోటేల చంటి, ప్లంబింగ్, ఎలక్ట్రికల్ యూనియన్ మండల అద్యక్షులు ఎం. గంగాధర్ ఎర్ర జెండాను ఎగరవేశారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి. వెంకన్న కార్మికులను ఉద్దేశించి మట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రంలో పని చేస్తున్న స్కీమ్ వర్కర్లకు జీతాలు పెంచుతామని, కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేస్తామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని, అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. కానీ నేడు దానికి భిన్నంగా వ్యవహరిస్తూ కార్మిక వర్గం మీద మరిన్ని భారాలను మోపుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై సంఘటితంగా, ఐక్యంగా పోరాడడం ద్వారా కార్మిక హక్కులను కాపాడు కోవచ్చునని పిలుపునిచ్చారు. మేడే స్ఫూర్తితో మరిన్ని పోరాటాలకు కార్మిక వర్గం సిద్ధం కావాలని, లేబర్ కోడ్స్ రద్దు కోసం మే 20న జరుగుతున్న దేశ వ్యాప్త సమ్మెలో పాల్గొనాలని వెంకన్న కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కె.సూరిబాబు, జి. రాము, పి. ఈశ్వరావు, టి. ప్రసాద్,యు. శ్రీను, కె. నాగభూషణం, యస్. కొండలరావుతో పాటు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గోన్నారు.

## నేడు విద్యుత్తు కోత

మునగపాక మే 2 మేజర్ న్యూస్ 33 కెవి పరవాడ నుంచి వెంకటాపురం వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు వెంకటాపురం సబ్ స్టేషన్ పై ఉన్న గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని ఏపీ ఈపీడీసీఎల్ ఈ ఈ రామకృష్ణ, ఏ ఈ జగదీష్, లైన్ ఇన్స్పెక్టర్లు రవి, మణికంఠ తెలిపారు, ఈ సందర్భంగా విద్యుత్ వినియోగదారులు సహకరించాలని తెలిపారు,టి శిరస పెల్లి,తోటాడ,గవర్ల అనకాపల్లి,మూలపేట,వెంకటాపురం, రామారాయుడుపేట, నారాయు డుపాలెం, చిన్నోడు పాలెం, తానాం గ్రామాలలో విద్యుత్ సప్లైనిలిపివేయబడును సబ్ స్టేషన్ మెయింటినెన్స్ మరియు 11 కెవి త్రీ కటింగ్ చేయుచున్నాము కావున గ్రామ ప్రజలు దీనిని గమనించుకొని మంచినీరు పట్టుకుంటారని కోరుచున్నాము

## ఏషియన్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్షిప్ భారత జట్టుకు నర్సీపట్నం కు చెందిన చైత్ర దీపిక ఎంపిక



నర్సీపట్నం టౌన్, మే 1 మేజర్ న్యూస్ : దక్షిణ కొరియా లో జులై 20 నుంచి 30వ తేదీ వరకు జరిగే 20వ ఏషియన్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్షిప్ పోటీలకు నర్సీపట్నంకు చెందిన స్కేటింగ్ క్రీడాకారిణి పెదిరెడ్ల చైత్రదీపిక ఎంపికైనది. గత నెల 16 నుంచి 30 వరకు మొహాలీ, పంజాబ్ లో జరిగిన భారత ఆర్టిస్టిక్ రోలర్ స్కేటింగ్ జట్టు ఎంపిక పోటీలో చైత్రదీపిక యూత్ కేటగిరి పెయిర్ స్కేటింగ్ లో మెరుగైన ప్రతిభ చాటి భారత జట్టులో స్టానం సాధించింది. చైత్ర తన ప్రతిభను వరుసగా మూడవ సారి అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని పతకాలు సాదించడానికి అవకాశం వచ్చింది. భారతదేశం తరుపున స్కేటింగ్ లో అంతర్జాతీయస్థాయిలో రాణించి ఎక్కువ పతకాలు సాధించి దేశానికి, రాష్ట్రానికి, జిల్లాకు గొప్ప పేరు తేవాలని పలువురు అధికారులు, ప్రజాప్రతినిదులు, క్రీడా అభిమానులు, స్నేహితులు, ప్రవాస ఆంధ్రులు, మరియు కుటుంబసభ్యులు ఆకాంక్షించారు

## జనసేన పార్టీ క్రియాశీలక ఐడి కార్డులు పంపిణీ



మునగపాక మే 2 మేజర్ న్యూస్ స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ ఆదేశాల మేరకు మండలంలోనాగులపల్లి గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశు రాం,జనసేన పార్టీ నాయకుల యల్లపు భాస్కర్ రావు ఆధ్వర్యం లో ఇంటింటికి వెళ్లి జనసేన క్రియాశీలక సభ్యత్వ చేసుకున్న సభ్యులకు క్రియాశీలక సభ్యత్వ కార్డులు మరియు పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సందేశని అందజేయడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన సభ్యత్వం కలిగిన కార్యకర్తకు, ప్రమాద బీమా ఐదు లక్షల వరకు ఇన్సూరెన్స్ వర్తిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమం లో మండల ఉపాధ్యక్షులు మొల్లేటి ఆనంద్ వీర మహిళ కుర్రు సరోజిని మొల్లేటి పవనకుమార్ కొయిలాడ మోహన్ గంగాధర్ మళ్ల శివాజి తదితరుల పాల్గొన్నారు

# రాష్ట్ర మన్యం బంద్ ను విజయవంతం చేయండి

అరకులోయ,మే1,మేజర్ న్యూస్:రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లో ఈ నెల రెండో తేదీ శుక్రవారం నుంచి చేపడుతున్న నిరవధిక బంద్ ను విజయవంతం చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు.బాలదేవ్, గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా నాయకుడు వంతల. అరుణ్ కోరారు.స్థానిక గిరిజన సంఘం భవనంలో మన్యం బంద్ గోడ పత్రికలను వారు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నేతలు బాలదేవ్,అరుణ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న బంద్ కార్యక్రమంలో ప్రతి ఒక్క ఆదివాసి పౌరుడు విధిగా పాల్గొనాలన్నారు.డీఎస్సీ నోటిఫికేషన్ ను రద్దుచేసి, ఆదివాసులకు ప్రత్యేక డి ఎస్ సి ప్రకటించాలని,జీవో నెంబర్ 3 ను పునరుద్ధరించాలన్న డిమాండ్లతో బంద్ చేపడుతున్నట్టు వారు చెప్పారు.ఈ మేరకు వర్తకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి దుకాణాలను మూసివేసి వ్యాపార లావాదేవీలను విడనాడాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన




సంఘం నాయకులు కిల్లో.జగన్నాథం, హరి,సహదేవ్, డిఎల్ఓ జిల్లా నేత కొర్రా. ప్రసన్న,ఆదివాసీ పరిరక్షణ సమితి అధ్యక్షుడు చట్టు.మోహన్,పెసా కమిటీ నాయకులు మొర్డాన్.రమేష్, రాజ్ కుమార్, డీఎస్సీ అభ్యర్థులు గుజ్జెల.సురేష్ మోహన్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నేత ఫిర్యాదు ఆగిన పింఛన్

సంతబొమ్మాలి,మే 1,మేజర్ న్యూస్ :

మండలం కోటపాడు మాజీ సర్పంచ్, టిడిపి నేత చాట్ల అప్పలస్వామి ఫిర్యాదుతో అర్హురాలైన వృద్ధురాలు పింఛన్ ఆగిపోయింది. వివరాల్లోకెళ్తే కోటపాడు గ్రామానికి చెందిన క్యాన్సర్ పేషెంట్ అయినా లింగుడు ఏకాశి అనే వృద్ధురాలకు ఓ ఏపీ కోటాలో పింఛన్ అందుతున్నది. పింఛన్ దారురాలు భర్త రామోజీ మాజీ సైనిక ఉద్యోగి పేరట పింఛన్ అందుతుందని టిడిపి నేత ఫిర్యాదు చేశారు. దీంతో ఫిబ్రవరి నెల నుండి పింఛన్ ను నిలుపుదల చేశారు. 1987 సంవత్సరంలో తన భర్త స్వచ్ఛందంగా ఉద్యోగ విరమణ చేశారని , 10,000 లోపు పింఛన్ అందుతుందని అధికారులకు లిఖితపూర్వకంగా జవాబు గత నెల ఇవ్వడం జరిగిందని బాధితురాలు తెలిపారు. దీంతో ఎంపీడీవో జయంతి ప్రసాద్ ఫిబ్రవరి, మార్చి నెలలకు సంబంధించి పింఛను ఒకేసారి గత నెలలో ఇచ్చారు. రాజకీయ కక్షతో ఎటువంటి నోటీసు ఇవ్వకుండా ఈనెల పింఛన్ ఇవ్వకుండా ఆపేశారు. స్థానిక ఎంపీడీవో సెలవులో ఉండడం స్థానిక అధికారులు సరైన సమాధానం చెప్పలేకపోయారు. దీనిపై ఈవోపీఆర్డి పద్మజ ను అడుగగా పింఛన్దారులు ఇంట్లో ప్రభుత్వం నుండి పింఛన్ ఇస్తున్నారని ఫిర్యాదు రావడంతో నిలుపుదల చేసినట్లు ఆమె తెలిపారు.

## స్పౌజ్ పెన్షన్ అందజేత...



నరసన్నపేట మే 1 మేజర్ న్యూస్ : నరసన్నపేట పట్టణం బొడ్డవలస వీధికి చెందిన తూముల వెంకటరమణ ఇటీవల మరణించడంతో అతని భార్య తూముల రూపవతి కి స్పౌజ్ పెన్షన్ను ప్రభుత్వం మంజూరు చేసింది. మంజూరైన పెన్షన్ 4000 రూపాయలను గురువారం ఈవో ద్రాక్షాయిని, మాజీ సర్పంచ్ గొద్దు చిట్టిబాబు, వార్డు సభ్యులు బోయిన సతీష్, టిడిపి నాయకులు అందజేశారు. తనకు పెన్షన్ మంజూరు చేయడం పట్ల తూముల రూపవతి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.

## వెంకన్నను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే



మెలియాపుట్టి... మే 01. మేజర్ న్యూస్....మెలియాపుట్టి మండలం పెద్ద పద్మాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ వేంకటేశ్వర స్వామి కి వైసిపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి గురువారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆమెకు ఆలయ ధర్మకర్త దుస్సాలతో సత్కరించారు .ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేసి ఆమెకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆమెతోపాటు రిటైర్డ్ జడ్జి ఎన్ని ఢిల్లీశ్వరరావు, వైసీపీ నాయకులు ఉర్లాన బాలరాజు, లింగాల సంజీవరావు మాస్టారు, పోలాకి జయముని , తేజరావు తదితరులు ఉన్నారు

## ఘనంగా కార్మిక దినోత్సవ వేడుకలు




అరకులోయ,మే1,మేజర్ న్యూస్:

అరకులోయ మండల కేంద్రంలో ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక ప్రధాన రహదారి కూడలి వద్ద సిఐటియు నాయకులు కార్మికుల సంక్షేమ సంఘం ప్రతినిధులు కలిసి కార్మిక లోకం జెండాను ఎగురవేశారు. అంతేకాకుండా నాలుగు రోడ్ల జంక్షన్ లో కార్మికులు మానవహారంగా ఏర్పడి మేడే జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా సిఐటియు అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ ఈనెల 20వ తేదీన జరిగే జాతీయ సమ్మెలో కార్మికులందరూ పాల్గొనాలని కోరారు. కార్మిక సంఘాల నేతలు రూపొందించిన కార్యచరణ ప్రణాళికను పరిగణలోకి తీసుకొని కార్మికుల సమస్యలపై సంఘటితంగా పోరాటం చేసేందుకు కార్మికులు సిద్ధంగా ఉండాలని ఉమామహేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పొద్దు.బాలదేవ్, సిఐటియు మండల నాయకుడు జె.భగత్ రాం, ఐటీడీఏ,జిసిసి,పర్యాటకశాఖ, వెలుగు,ఐసిడిఎస్ కార్మికులు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంక్ లో విజిలెన్స్ తనిఖీలు..



నరసన్నపేట మే 1 మేజర్ న్యూస్ : నరసన్నపేట పట్టణంలోని కామేశ్వరి ఎంటర్ప్రైజెస్ వారి పెట్రోల్ బంక్ నందు గురువారం విజిలెన్స్ తనిఖీలు నిర్వహించబడ్డాయి. రికార్డులను పరిశీలించిన అధికారులు, లీగల్ మెట్రాలజీ అధికారులతో కలిసి తనిఖీలు నిర్వహించారు. కానీ ఎటువంటి వివరాలు బహిర్గతం చేయలేదు. 15 రోజుల క్రిందట శ్రీకాకుళం ఆర్డీవో ఈ పెట్రోల్ బంకును తనిఖీలు నిర్వహించి పెట్రోల్ బంక్ లో గల లోపాలను రిజిస్టర్లో నమోదు చేశారు. బంకు పరిసరాలను పరిశీలించి మరో మారు తనిఖీ చేస్తామని, అప్పటికల్లా వినియోగదారుల కల్పించవలసిన సదుపాయాలను కల్పించవలసిందిగా ఆదేశించారు. అయినప్పటికీ పెట్రోల్ బంక్ నిర్వహణలో ఎటువంటి మార్పులు రాలేదు. గురువారం నిర్వహించిన విజిలెన్స్ తనిఖీలలో కూడా లోపాలపై గాని, కొలతలు, తూనికలుపై ఎటువంటి విషయాలు అధికారులు బహిర్గతం చేయలేదు. పెట్రోల్ బంకుల్లో జరుగుతున్న మోసాల పట్ల అధికారులు బంక్ యజమానులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు.

## 22 హనుమాన్ జయంతి కి పల్లెలో శోభయాత్ర




మునగపాక మే 2 మేజర్ న్యూస్ఈనెల 22న జరిగే హనుమాన్ జయంతి ఉత్సవాలు ప్రతి గ్రామంలో ఘనంగా జరుపుకుంటూ ఆ గ్రామంలో భారీగా శోభాయాత్ర నిర్వహించాలని సమరసత సేవా ఫౌండేషన్ రాష్ట్ర ప్రముఖు కొండారెడ్డి అన్నారు. గురువారం నాడు నాగులపల్లి లో నిర్వహించిన సమరసత సేవ ఫౌండేషన్ అనకాపల్లి జిల్లా సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రముఖు కొండారెడ్డి మాట్లాడుతూ, ఎస్ ఎస్ ఎఫ్ ద్వారా ప్రతి గ్రామంలో దేవన కేంద్రంగా జరిగే భజన, పౌర్ణమి హారతులు, ఏకాదశి నగర సంకీర్తనలు జరుపతో వెరీ గుడ్ హిందువుల్లో చైతన్యం తీసుకురావాలని కోరారు. అలాగే నెల 22న జరుగు హనుమాన్ జయంతి ప్రతి పల్లెలో కాసాయి జెండాలతో శోభాయాత్రలు నిర్వహించి ఘనంగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విభాగ్ కన్వీనర్ గరిమెళ్ళ రాధాకృష్ణ, ఉత్తరాంధ్ర జోన్ ధర్మ ప్రచారక్ ఆడారి గంగాధర్,కన్వీనర్లు రాకలపాటి అరవిందు, నరేంద్ర చౌదరి, ముచ్చకర్ల నాగేశ్వరరావు, జగన్నాథం, సన్యాసిరావు, రమణ మాస్టారు, వల్లేపల్లి శ్రీను, కొణతాల వెంకట్రావు, కృష్ణవేణి, లక్ష్మి, జిల్లా ధర్మ ప్రచాక్ శ్రీను, ధర్మ ప్రచారకులు సన్యాశెట్టి, వరహాలు, వెంకటరమణ, వీర మహేష్, అమ్మోరియా, మండల కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సత్య సాయి ధ్యానమందిరం ప్రారంభోత్సవం



దేవరాపల్లి, మే 1, ( మేజర్ న్యూస్) : మండల కేంద్రమైన దేవరాపల్లి లో సత్యసాయి ధ్యాన మందిరం ప్రాంభోత్సవం ఘనంగా జరిగింది.గురువారం ఉదయం నుంచి భక్తి శ్రద్ధలతో బాబా వారి భక్తి గీతాలు, భజనలతో సాయి బాబా మందిర ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. బాబా వారిని మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, ఎంపీపీ చింతల బుల్లి లక్ష్మి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసుకున్నారు. సత్యసాయి సేవా సంఘం సభ్యులు బూడి ముత్యాల నాయుడును సాలువుతో సత్కరించి అభినందించారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు డాక్టర్ వరదపురెడ్డి సింహాచలం నాయుడు, లలితా నాయుడు, ఎం. అలమండ సర్పంచ్ దాడి జగన్, కొరుప్రోలు శ్రీను, సంతోష్, జోన్ ఇంచార్జ్ సిహెచ్ వి రవిశంకర్, ప్రభాకర్, శంకర్రావు, ప్రసాద్, గొర్రెపోటు రమాదేవి, లలితా ప్రసాద్, జోన్ పరిధిలోని సత్య భజన మండలి కన్వీనర్లు, సత్యసాయి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అదేవిధంగా సాయంత్రం 6 గంటల నుంచి విశాఖపట్నం నకు చెందిన బి సురేష్ ఆధ్యాత్మిక ప్రసంగం అందరిని ఆకట్టుకుంది.

## విష్ణు చక్రంలో పూడిక తీత పనులు



సంతబొమ్మాళి, మే 1,మేజర్ న్యూస్:

మండలంలో మూలపేట పంచాయితీ విష్ణు చక్రం గ్రామంలో గురువారం పంచాయతీ సెక్రెటరీ కోట అనిల్ ప్రభాస్ ఆధ్వర్యంలో పూడికి తీత పనులు నిర్వహించారు. సిసి డ్రైన్లు లో పూడికలు ట్రాక్టర్ ద్వారా డంపింగ్ యార్డ్ కి తరలించారు.అలాగే సీసీ డ్రైన్ లో బ్లీచింగ్ చల్లారు.పంచాయతీ సెక్రెటరీ ప్రజలతో మాట్లాడుతూ తమ చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని సూచించారు.

## కార్మికుల ప్రాణ త్యాగ ఫలమే ఈ మేడే




కోటబొమ్మాళి, మే 1, మేజర్ న్యూస్: కార్మికుల ప్రాణ త్యాగ ఫలమే ఈ మేడే అని సిఐటియు టెక్కలి డివిజన్ కార్యదర్శి హనుమంతు ఈశ్వరరావు అన్నారు. గురువారం 139 మేడే సందర్భంగా పెద్ద చెరువు అవరణలో సిఐటియు జెండాని ఆవిష్కరించి ఎగురవేశారు. ఈ సభలో సిఐటియు జిల్లా నాయకులు హనుమంతు ఈశ్వరరావు మాట్లాడుతూ దశాబ్దాలు కాలంగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలకు కేంద్ర ప్రభుత్వం తూట్లు వేస్తుందని, దేశంలో కేంద్రంలో పరిపాలిస్తున్న మోడీ ప్రభుత్వం ఈ రోజు కార్మిక చట్టాలను లేబర్ కోర్టుగా మార్చి కార్మికులకు అన్యాయం చేసిందని అన్నారు. ఈ విధానాన్ని తప్పగా కార్మిక వర్గం వ్యతిరేకిస్తున్నా మోడీ ప్రభుత్వానికి వత్తాసు పలుకుతున్న పార్టీలను శరణ గీతం పడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ జిల్లా కార్యదర్శి డి. సుధ, సిఐటియు నాయకులు సామ సంజీవరావు, కూన వలసయ్య, బోర శ్రీను సనపల ఆనందం సిహెచ్ వెంకట్రావు, గురువులు పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదు కార్డులు అందజేత



కోటబొమ్మాళి, మే 1, మేజర్ న్యూస్: కోటబొమ్మాళి మేజరు పంచాయతీ పరిధిలో గల నాయీబ్రాహ్మణుల వీధిలో జిల్లా నాయీబ్రాహ్మణుల సంఘ ఉపాధ్యక్షుడు నౌగాపు నాగరాజు గురువారం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. టిడిపి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమం తమ అభిమాన నాయకులు కేంద్ర, రాష్ట్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు,కింజరాపు అచ్చెన్నాయుడులు పిలుపు మేరకు నాగరాజు తమ వీధులో ఉన్న సుమారు 100 మందికి టిడిపి సభ్యత్వ నమోదు చేసింది వారికి ఈ కార్డులను అందజేశారు. దీంతో పలువురు టీడీపీ నాయకులు నాగరాజుకు అభినందించారు.

## కార్మిక హక్కులు కాపాడుకోవాలి



మెలియాపుట్టి.. మే 01... మేజర్ న్యూస్....

మేడే స్ఫూర్తితో కార్మిక హక్కులు కాపాడుకుందామని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కే. సూరయ్య, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి. ప్రసాద్ రావు కార్మికవర్గానికి పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను గురువారం చేపర సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించారు.సీఐటీయూ కార్యాలయంలో మేడే జెండ వారు ఆవిష్కరణ చేశారు. కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ రద్దుకు పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో దారపు దామోదర్, ఉమామహేశ్వరరావు , నిరంజన్,స్వర్ణలత, నారాయణమ్మ ,నారాయణరావు, వెంకట్ రమణ తదితరులు పాల్గొన్నారు

## వైయస్ జగన్ అభిమాని కి వాసుపల్లి 10,000 ఆర్థిక సాయం



వన్ టౌన్, మేజర్ న్యూస్:మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వీరాభిమాని, దక్షిణ బీసీ సెల్ అధ్యక్షుడు బొండదా వెంకటరావు భార్య అనారోగ్య నిమిత్తం అవసరమైన మందుల ఖర్చులకు మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ రూ. 10,000 ఆర్థిక సహాయం అందజేశారు. దక్షిణ వైసీపీ శ్రేణులతో కలిసి ఇంటికి వెళ్లి యూరాలజీ సమస్యతో బాధపడుతున్న వెంకట్రావు భార్య బొండదా సత్యవతి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడవద్దని అండగా ఉంటామని వాసుపల్లి గణేష్ కుమార్ భరోసా కల్పించారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ నిన్న చందనోత్సవంలో జరిగిన దుర్ఘటనలో మృతి చెందిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. జననేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విషయం తెలుసుకుని భయంతో ప్రభుత్వం పాతిక లక్షలు ప్రకటించిందన్నారు. కానీ ఇవన్నీ ప్రభుత్వ హత్యలుగానే పరిగణిస్తున్నామని, తక్షణమే బాధితులకు కోటి రూపాయలు పరిహారం ఇవ్వకపోతే వైఎస్ఆర్సిపి అధికారంలోకి వచ్చాక మిగిలిన రూ. 75 లక్షలు అందిస్తామని జగనన్న ప్రకటించడం గర్వకారణం అన్నారు. కూటమి ప్రభుత్వ తప్పిదాలవలనే నేడు ఏడు ప్రాణాలు బలిగొన్నాయన్నారు. ఇప్పటికైనా చంద్రబాబు బుద్ధి తెచ్చుకొని ప్రజల సంక్షేమ పాలనపై దృష్టి సారించాలని వాసుపల్లి హితవు పలికారు. ప్రజల పక్షాన ఎప్పుడు వైఎస్ఆర్సిపి అండగా ఉంటుందని వాసుపల్లి గణేష్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ ప్రెసిడెంట్ సనపల రవీంద్ర భరత్, 29వ వార్డ్ ప్రెసిడెంట్ పీతల వాసు, 30వ వార్డ్ ప్రెసిడెంట్ దశమంతుల మాణిక్యాలరావు, సౌత్ బూత్ కమిటీ %ఽ% 39 వ వార్డ్ ప్రెసిడెంట్ ముజీబ్ ఖాన్, సౌత్ సోషల్ మీడియా ప్రెసిడెంట్ బేవార మహేష్, సౌత్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ ఆకుల శ్యామ్, చింతూకాయల వాసు తదితరులు పాల్గొన్నారు

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు తో పేదలకు భరోసా



మెలియాపుట్టి.. మే 01. మేజర్ న్యూస్...

ఎన్టీఆర్ భరోసా పింఛన్ల తో పేదలకు భరోసా చేకూరుతుందని మాజీ ఎంపీపీ, టిడిపి నేత సలాన మోహనరావు అన్నారు. గురువారం మెలియాపుట్టి మండలం చాపర గ్రామంలో లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసాపించిన పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాలకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు భాస్కర్ గౌడ్, బసవ పరమేశ్వర రెడ్డి, నల్ల కాంతం మనోజ్, వి.అడివయ్య, ఆర్ సారధి, పంచాయతీ కార్యదర్శి సిహెచ్ అప్పారావు, వీఆర్వో సోమేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## తహసీల్దార్ ను కలసిన దేశం నేత కమలాకర్.




కొత్తూరు మే 01(మేజర్ న్యూస్) కొత్తూరు తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన కోప్పల బాలకృష్ణ ను మండల దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గెద్దవలస కమలాకరరావు మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రజా సమస్యలు సానుకూలం గా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రధానం భూసమస్యలు పై దృష్టి సారించాలని కోరారు.

## ఆ 8 మంది వృద్ధులకు పింఛన్లు ఎక్కడ?

**డిప్యూటీ ఎంపీడీవో ను నిలదీసిన వైకాపా నేతలు, బాధితులు**

**మూడు నెలలుగా పింఛన్లు అందకపోవడంతో బాధితులు ఆవేదన**



కోటబొమ్మాళి, మే 1, మేజర్ న్యూస్: మండలం కమలనాభపురం గ్రామానికి చెందిన 8 మంది దువ్వారపు అప్పన్న, కర్రి లక్ష్మణ, రోణంకి సింహాచలం, గురువెల్లి గోపాలరావు, కూన సుగ్రీవులు, మొజ్జాడ సూర్యనారాయణ, బొడ్డేపల్లి ధర్మారావు, నెయ్యిల లక్ష్మీనారాయణలకు వృద్ధాప్య పింఛన్లు ఎక్కడ అని మండల వైకాపా నేతలు, గ్రామ సర్పంచ్ సంపతిరావు ధనలక్ష్మి, మండల వైఎస్సార్సీపీ పార్టీ అధ్యక్షుడు సంపతిరావు హేమసుందర్రాజు, మేజరు పంచాయతీ సర్పంచ్ కాళ్ళ సంజీవరావు, బాధిత పింఛను దారులతో కలిసి డిప్యూటీ ఎంపీడీవో జే. ఆనందరావును నిలదీశారు. మూడు నెలలుగా వృద్ధులకు పింఛన్లు అధికారులు అందజేయకపోవడం, గురువారం ఎంపీడీవో కార్యాలయానికి వెళ్ళగా అక్కడ ఇన్చార్జ్ ఎంపీడీవో జయంత్ ప్రసాద్ లేకపోవడంతో గత నెలలో ఇన్చార్జీ ఎంపీడీవో జయంత్ ప్రసాద్కు అడిగితే అప్పటి ఎంపీడీవో ఫణీంద్రకుమార్ ఆదేశాలతో పంచాయతీ కార్యదర్శి రమేష్ గత నెలలో పింఛన్లు ఆపివేశారని, అయితే నిలిపివేసిన పింఛన్లపై దర్యాప్తు చేస్తామని ఇన్చార్జి ఎంపీడీవో జయంత్ ప్రసాద్ అన్నారని, కానీ మళ్ళీ ఈ నెలలో కూడా పించన్లు మాకు అందివ్వలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేద వర్గాలకు చెందిన వృద్ధుల పింఛన్లను మూడు నెలలుగా ఆపివేసి ఇప్పుడు కథలు చెబుతున్నారని సర్పంచ్ ధ్వజమెత్తారు. బాధిత పింఛన్ దారులకు పింఛన్ డబ్బులు ఇచ్చేవరకు న్యాయ పోరాటం చేస్తామని వైఎస్సార్సీపీ నాయకులు పేడాడ వెంకటరావు, శివారెడ్డి తదితరులు పేర్కొన్నారు.